తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

శుక్రవారం 09.02.2024 | సంపుటి : 10 సంచిక : 210 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ఉజ్వల తెలంగాణ దిశగా సాగుతున్నాం

- తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైంది
- ప్రజాభవన్ కంచె తొలగింపుతో ప్రజలకు స్వేచ్ఛ

- ఇచ్చిన హామీ మేరకు 2లక్షల ఉద్యోగాల భర్తీ
- మూసీ అభివృద్ధి, రంగారెడ్డి పాలమూరు పూర్తి చేస్తాం
- ఆరుగ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం
- ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్యం కోసం పోరాడారని.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాభవన్ ముందున్న ఇనుప కంచెను తొలగించడం ద్వారా ప్రజలకు స్వేచ్ఛ కలిగించామని గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ అన్నారు. ప్రజల కోసం ఏర్పడ్డ ప్రభుత్వం ఇదని అన్నారు.టీఎస్‌పీఎస్సీ ద్వారా 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వెల్లడించారు. పెద్దఎత్తున మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులు చేపడతామని.. ఆ నది మరోసారి హైదరాబాద్ జీవనాడిగా మారుతుందని చెప్పారు. చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే పనిలో ఉన్నామని అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ప్రముఖ కవి కాళోజీ నారాయణ కవితతో గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

మిగతా 2లో..

ఊపిరిపోసుకుంటున్న ప్రజాస్వామ్యం

జీవితాంతం రెక్కలుముక్కలు చేసుకుని పోగుచేసుకున్న భూములు తమకు దూరమ వుతుంటే సామాన్యులు తల్లడిల్లారు. కండ్లముందే బుల్డోజర్లతో వచ్చి వి'ధ్వం సం' సృష్టిస్తుం టే గుండెలు బాదుకున్నారు. అంగ బలం, అర్థ బలం ముందు నిశ్చేష్టుల య్యారు. నేతల అండదండలు, అధికారుల సహకారాల మెండుతో రెచ్చిపోయిన కబ్జాదారులు.. బాధితులను భయపెడుతుంటే కరీంనగర్‌లో అసలు ప్రజాస్వామ్యం బతికే ఉందా అన్న అనుమానాలు వెంటాడాయి. అర్ధరాత్రులు, పట్టపగలు అనే తేడాలేకుండా ప్రజాప్రతినిధులే పెట్రేగిపోతుంటే 'అధికారం' వికటాట్టహాసం చేసింది. అమాయకులకు దిక్కుమొ క్కు లేకుండాపోయింది. సీన్ కట్ చేస్తే.. మొన్నటి దాకా అరాచకాలకు పాల్పడ్డవారే స్వచ్ఛందంగా లొంగిపోతున్నారు. కబ్జాలు చేసినవారు కలుగుల్లో దాక్కున్న ఎలుకల్లాగా బయటకొస్తున్నారు. ఈ తరుణంలో పోలీసులు ఉక్కుపాదం మోపడంతో ఏండ్ల తరబడి కొనసాగు తున్న వివాదాలకు పరిష్కారాలు దొరుకుతున్నాయి.

హ్యాట్సాఫ్.. అభిషేక్ జీ..!

కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి ఓ ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి భూ కబ్జాకోరులపై చర్యలకు ఉపక్రమించడం బాధితులకు భరోసాగా మారింది. దీంతో ఇటీవలకాలంలో ఒక్కొక్కరు రాణా మెట్లెక్కి తమకు జరిగిన అన్యాయాలను వివరిస్తున్నారు. ఇందులో రాజకీయ నేతలతో పాటు వారికి సహకరించిన అధికారులు, పోలీసుల పేర్లూ వినబడు తు న్నట్టు తెలుస్తోంది. పోలీసు అధికారుల పాత్ర ఏ మేరకు ఉన్నదో సీపీ ఆరా తీస్తున్నారు. గతంలో నేతల గుప్పిట్లో ఏకపక్షంగా పని చేసిన పోలీసులు.. ప్రస్తుతం సీపీ ఆదేశాల మేరకు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. బాధితుల ఫిర్యాదు స్వీకరిస్తూ కబ్జాదారుల గుండెల్లో దడపుట్టిస్తు న్నారు. అల్టిమేట్‌గా దిగజారిన చోటే సీపీ చొరవతో పోలీసు ప్రతిష్ఠ పెరుగుతోంది.

ప్రజాపాలనలో స్వేచ్ఛా వాయువులు

- కరీంనగర్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ల కబ్జారాజ్యం బద్ధలు
- మింగిన భూముల్ని కక్కిస్తున్న పోలీసులు
- శభాష్ సీపీ అభిషేక్ మహంతి.. సర్వత్రా ప్రశంసలు
- వందలాది మంది బాధితుల ఫిర్యాదులకు పరిష్కారాలు
- పట్టుబడ్డవారిలో ఒకరు కేసీఆర్ బంధువు.. మిగతా మాజీ మంత్రి అనుచరులు

భూకబ్జా కేసులో అరెస్టైన సీతారాంపూర్ కార్పొరేటర్ జంగిలి సాగర్‌ను విచారణ నిమిత్తం బాధితుల ఇంటికి తీసుకొచ్చిన పోలీసులు (వృత్తంలోని వ్యక్తి)

జనంసాక్షి స్పెషల్ కరస్పాండెంట్ (హైదరాబాద్):

కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి కబ్జాదారులకు సింహస్వప్నంలా మారాడు. 'అధికారం' అండతో అమాయకులను ఇబ్బందులు పెట్టినవారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నారు. అది రాజకీయ నాయకులైనా, ప్రభుత్వ అధికారులైనా కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఇప్పటికే పలువురిని కటకటాల్లోకి నెట్టిన ఆయన.. మరికొందరిని వేటాడే ప్రక్రియను వేగవంతం చేశారు. కరీంనగర్‌లో నెలరోజుల్లోనే పోలీస్ కమిషనర్ దర్బార్‌కు 600 మందికిపైగా బాధితులు సీపీకి ఫిర్యాదులు చేయడం సంచలనంగా మారింది. అందులో భూ కబ్జాలు, దౌర్జన్యాలు,

మిగతా 2లో..

సీపీ దెబ్బకు సీన్ రివర్స్..!

భూ కబ్జాల బాగోతాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన సీపీ దెబ్బకు ఓ ప్రజాప్రతినిధి తన తప్పును తెలుసుకున్నాడు. అరెస్ట్ భయంతోనో, వ్యక్తి పరివర్తనోగానీ గతంలో కబ్జాచేసిన స్థలాలను బాధితులను పిలిపించుకుని తిరిగి వారికి అప్పగించినట్టు సమాచారం. న్యాయం చేస్తానని చెప్పి ఓ స్థలంలో ప్రహరీగోడ నిర్మించిన సదరు నేత.. ఆ తర్వాత ఇంటినెంబర్లు వేసి, షెడ్ కూడా నిర్మించాడు. బాధితులు సీపీని ఆశ్రయించేందుకు యత్నిస్తున్న దరిమిలా బాధితులను పిలిపించుకుని వారి స్థలాలను వారికే అప్పగించినట్టు తెలిసింది. గత నెలరోజుల కాలంలో భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న తరుణంలో వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు అప్పగించి విచారణ చేపట్టాలని ఇప్పటికే సీపీ ఆదేశాలు జారీచేశారు. రాజకీయ నేతలున్న కేసుల్లో నేరుగా సీపీ జోక్యం చేసుకుంటున్నారు. వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ దర్యాప్తు చేపట్టే ప్రక్రియను అధికారులకు సూచనలు అందిస్తున్నారు. దీంతో కబ్జాదారులు కిమ్మనడం లేదని స్థానికంగా చర్చ మొదలైంది.

కాళేశ్వరం లోపాలపుట్ట

ఏడో బ్లాక్‌లో 16 నుంచి 21వ పియర్స్ వరకు పగుళ్లు

- మేడిగడ్డలో ఒప్పందానికి విరుద్ధంగా పనులు
- 6,7,8 బ్లాకులను ఎల్ అండ్ టీ కాకుండా సబ్ కాంట్రాక్టర్లు నిర్మించారు
- విజిలెన్స్ రిపోర్టులో కీలక విషయాలు

హైదరాబాద్(జనంసాక్షి): మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించి పలు లోపాలను విజిలెన్స్ కమిటీ ఎత్తిచూపింది. ఏడో బ్లాక్‌లో 16 నుంచి 21 వ పియర్స్ వరకు పగుళ్లు ఉన్నాయని నివేదికలో పేర్కొంది. మేడిగడ్డ వైఫల్యంపై పూర్తి నిర్ధరణ కోసం నిపుణుల కమిటీ వేయాలని సూచించింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనపై రాష్ట్రప్రభుత్వం నియమించిన విజిలెన్స్ కమిటీ దర్యాప్తులో దిమ్మ తిరిగే విషయాలు వెలుగులోకి వచ్చాయి. మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్?లో 16 నుంచి 21 వ పియర్స్ వరకు పగుళ్లు ఉన్నాయని విజిలెన్స్ కమిటీ పేర్కొంది. 6,7,8 బ్లాకులను ఎల్ అండ్ టీ కాకుండా సబ్ కాంట్రాక్టర్లు నిర్మించారని, మేడిగడ్డలో ఒప్పందానికి విరుద్ధంగా పనులు జరిగాయని నివేదికలో స్పష్టం చేసింది. ప్రాజెక్టు ప్రారంభించి ఐదు సీజన్లు పూర్తయినా కాఫర్ డ్యాం తొలగించలేదని, కటాఫ్ వాల్స్, రాఫ్ట్ మధ్య ప్రణాళిక ప్రకారం అనుసంధానం లేదని విజిలెన్స్ తెలిపింది. త్రీడీ నమూనా ప్రకారం అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్ భారం సరి చేయలేదని, ఆనకట్టకు ఎలాంటి మెయింటెనెన్స్ చేపట్టలేదని పేర్కొంది. మరమ్మత్తుల కోసం నాలుగుసార్లు నోటీసులు ఇచ్చారని, అయినప్పటికీ దెబ్బతిన్న భాగానికి నీటిపారుదలశాఖ, ఏజెన్సీ మరమ్మతులు చేపట్టలేదని

మిగతా 2లో..

కేసీఆర్, బీఆర్ఎస్‌ను జనం మర్చిపోయిండ్రు

అసెంబ్లీకి రాలేదంటేనే బాధ్యతారాహిత్యం • ఆయనో కాలం చెల్లిన మందు లాంటి వాడు

- కాళేశ్వరంపై సిట్టింగ్ జడ్జి విచారణకు హైకోర్టు నిరాకరించింది
- విశ్రాంత జడ్జీతో విచారణ చేయించుకొమ్మని సూచించింది
- ఈ విషయమై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం
- కేఆర్ఎంబికి ప్రాజెక్ట్‌లను అప్పగించింది కెసిఆరే
- సాగర్‌ను జగన్ ఆక్రమిస్తే మిన్నకున్నదీ ఆయనే
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం అసెంబ్లీ సమావేశాల అనంతరం చిట్‌చాట్‌లో రేవంత్ మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరంపై విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసిందని చెప్పారు. రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించుకోవాలని హైకోర్టు సూచించిందని గుర్తు చేశారు. హైకోర్టు అంశాలను కేబినెట్‌లో లేదా అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. కృష్ణా .జలాల విషయంలో కేసీఆర్ చిత్తశుద్ధిని ప్రజలు చూశారని చెప్పారు. కృష్ణా బేసిన్ ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించారన్నారు. కేసీఆర్, బిఆర్ఎస్ గురించి ప్రజలు మర్చిపోయారని తెలిపారు. గవర్నర్ ప్రసంగానికి రాలేదంటేనే కేసీఆర్ బాధ్యత ఏంటో అర్థమవుతోందన్నారు. కేసీఆర్ కాలం చెలిన ఔషధమని పేర్కొన్నారు.

మిగతా 2లో..

ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీ

- అక్రమ రవాణాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం
- విజిలెన్స్ ఏసీబీ విభాగాలతో తనిఖీలకు ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీని తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చటంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే విధివిధానాలుండే కొత్త పాలసీ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో అమల్లో ఉన్న ఇసుక పాలసీ అవినీతి దందాగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. అన్ని స్థాయిల్లో అక్రమాలు జరుగుతున్నాయని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి జరుగుతున్న ఇసుక క్వారీయింగ్, అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. 48 గంటల్లో అన్ని స్థాయిల్లో అధికారులు

మిగతా 2లో..

13 వరకు అసెంబ్లీ సమావేశాలు

- ఉభయసభలు నేటికి వాయిదా
- తొలిరోజు సభకు కేసీఆర్ డుమ్మా
- నేడు గవర్నర్ ప్రసంగంపై చర్చ
- 10న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- బీఏసీ సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 13 వరకు నిర్వహించాలని బీఏసీ సమావేశం నిర్ణయించింది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించగా.. శుక్రవారం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి హోదాలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

మిగతా 2లో..

సమయం సరిపోదు: హరీశ్

హైదరాబాద్(జనంసాక్షి): హామీల అమలుకోసం ఎదురు చూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశ మిగిల్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేదని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసం

మిగతా 2లో..

మోడీ బీసీకాదు.. ఓసి

అందుకే కులగణనను వ్యతిరేకిస్తున్నారు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణ

న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రధాని మోదీ ఓబిసికి చెందిన వ్యక్తి కాదని మోడీని ఉద్దేశించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయితే రాహుల్ చేసిన వ్యాఖ్యలను కేంద్రప్రభుత్వం తోసిపుచ్చింది. 'రాహుల్ ప్రకటనపై వాస్తవాలు' అంటూ మోదీ జన్మించిన కులం గురించి స్పష్టత ఇచ్చింది. ప్రధాని మోదీ ఘాంచీ కులానికి చెందిన కుటుంబంలో జన్మించారని, 2000 సంవత్సరంలో గుజరాత్‌లో అధికారంలో ఉన్న భాజపా ఆ కులాన్ని ఓబీసీ విభాగంలో చేర్చిందని వివరించారు. గుజరాత్‌లో ఒక సర్వే అనంతరం మండల్ కమిషన్ కింద ఓబీసీ జాబితాను తయారుచేసింది. అందులో ఘాంచీ కులం పేరు కూడా ఉంది. దీనిని ఓబీసీ జాబితాలో చేర్చేందుకు జులై 25, 1994లో నోటిఫికేషన్ ఇచ్చారు. అప్పుడు మోదీ స్వరాష్ట్రంలో కాంగ్రెస్

మిగతా 2లో..

శ్రీశైలం డ్యామ్‌ని సందర్శించిన ఎన్డీఎస్ఏ, కేఆర్ఎంబీ సభ్యులు

శ్రీశైలం(జనంసాక్షి): నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయం రెండు రోజుల పర్యటనలో భాగంగా ఎన్డిఎస్ఏ చైర్మన్ వివేక్ త్రిపాఠి, సాంకేతిక సభ్యుడు రాకేష్ కశ్యప్, కెఆర్ఎంబి సంబంధించిన 10 మంది బృంద సభ్యులు జలాశయాన్ని సందర్శించారు. ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన సభ్యుల బృందానికి డ్యామ్ ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి, పలువురు డ్యామ్ ఇంజనీర్లు స్వాగతం పలికారు. ముఖ్యంగా శ్రీశైలం జలాశయం కెఆర్ఎంబి పరిధిలోకి తీసుకురానున్న నేపథ్యంలో డ్యాం భద్రత, నీటి నిల్వలు వినియోగపై పూర్తిస్థాయిలో నిపుణుల బృందం అధ్యయనం చేస్తుంది. జలాశయం భద్రత, నీటి నిల్వలు, నీటి వినియోగంపై సమగ్రంగా పరిశీలించి జలాశయం వివరాలను డ్యామ్ అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. అలానే 2009 లో జలాశయం వరదలపై అధికారులతో తెలుసుకొని డాయగ్రామ్స్

మిగతా 2లో..

దేశఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

మయన్మార్‌తో రాకపోకలపై ఆంక్షలు

స్వేచ్ఛాయుత రాకపోకల నిషేధం

దేశ భద్రత దృష్ట్యా కేంద్రం కీలక నిర్ణయం

కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటన

శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసు..

రంగంలోకి దిగిన ఈడీ

వార్తలు 2లో

హైదరాబాద్‌లో ఎన్ఐఏ సోదాలు

వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ ఇంట్లో తనిఖీలు

ఫోన్ తదితర వస్తువుల స్వాధీనం

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం తెల్లవారుజాము నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు చేపట్టారు. హిమాయత్ నగర్ లోని వరవరరావు అల్లుడు, సీనియర్ జర్నలిస్ట్ 'వీక్షణం' పత్రిక ఎడిటర్‌గా ఉన్న ఎన్.వేణుగోపాల్ పాటు ఎల్బీనగర్ లోని రవిశర్మ, అనురాధ దంపతుల

మిగతా 10లో..

ఊపిరి పోసుకుంటున్న ప్రజాస్వామ్యం

వేధింపులకు సంబంధించిన కేసులే ఉండటం అక్కడ జరిగిన దారుణాలను ప్రతిబింబిస్తోంది. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రోద్బలంతో స్థానిక నేతలు, పలువురు అనుచరులు కరీంనగర్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కొన్ని భూములను కాజేసేందుకు యత్నించినట్టు గుర్తించిన సీపీ.. తీగలాగితే డొంక కదులుతోంది. బాధితుల ఫిర్యాదులతో ప్రత్యేక టీంను రంగంలోకి దింపగా.. ఆ బృందం ఒక్కో వ్యవహారాన్ని బట్టబయలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కొందరు అమాయకుల నుంచి ప్లాట్లు, వ్యవసాయ భూములు, ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకున్నవారు పరారీలో ఉన్నారు. ఎక్కువగా మాజీ మంత్రికి బినామీలే ఉన్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

పోలీసుల అదుపులో తీగలగుట్టపల్లి మాజీ ఎంపీటీసీ కొమ్ముభూమయ్య, గుంజ లక్ష్మణ్

కార్పొరేటర్లు.. మాజీ మంత్రి అనుచరులు!

సీతారంపూర్ కాలనీలో అర్ధరాత్రి సమయంలో బుల్డోజర్‌లతో వచ్చి నివాసితులను భయభ్రాంతులకు గురిచేసిన కేసులో ఉపాధ్యాయుడు లింగారెడ్డి ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ జంగిలి సాగర్‌పై కేసు నమోదైంది. అతనిపై రౌడీ షీట్ కూడా పెట్టారు. తన భూమిని లాక్కునేందుకు యత్నించడంతో పాటు సాగర్ నుంచి ప్రాణహాని ఉందని లింగారెడ్డి వాపోయాడు. ఇదేవిధంగా బాధితుల ఫిర్యాదుతో తోట రాములు కూడా అరెస్ట్ అయ్యారు. మరో ఘటనలో.. కరీంనగర్ శివారు వివేకానందపురి కాలనీకి చెందిన అనుమాండ్ల రవీందర్ 2014లో కార్తికేయనగర్‌లో 144 గజాల స్థలం కొనుగోలు చేశాడు. బేస్‌మెంట్‌తో పాటు బోర్ కూడా వేసుకున్నాడు. ఇటీవల ఇంటి నిర్మాణం చేపడుతుండగా గత నెల 10వ తేదీన అర్ధరాత్రి కొందరు అక్రమంగా చొరబడి నిర్మాణాన్ని కూల్చివేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్ కుమార్ విచారణ చేపట్టి, చైతన్యపురి కాలనీకి చెందిన తోట శ్రీపతిరావు, పొన్నాల కనకయ్య, పవన్, సిరిపురం వెంకటరాజుతో పాటు మరికొందరిపై కేసులు నమోదు చేశారు. పరారీలో ఉన్న శ్రీపతిరావును పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి అరెస్ట్ చేశారు. శ్రీపతిరావుకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. అయితే, అరెస్టయినవారు, ఆరోపణలు ఎదుర్కొంటున్నవారిలో ఒకరు మాజీ సీఎం కేసీఆర్‌కు దగ్గరు బంధువు కాగా.. ఇంకొందరు మంత్రి గంగులకు సన్నిహితులు, అనుచరులుగా ఉండటం గమనార్హం. పోలీసులు, రెవెన్యూ అధికారుల ప్రమేయంపైనా ఆరోపణలు వస్తుండటంతో వారి పాత్రపైనా సీపీ ఆరా తీస్తున్నట్టు తెలిసింది.

ఎస్సారెస్పీ భూములు తెరపైకి..

గతంలో రాష్ట్రంలో ఎక్కడా జరగనంత కబ్జాల పర్వం ఒక్క కరీంనగర్‌లోనే బహిర్గతమవుతుండటం సంచలనమవుతోంది. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో ప్రభుత్వ, ప్రైవేటు తేడాలేకుండా భూములను కనుమరుగు చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ సమావేశంలో ఓ మహిళా కార్పొరేటర్ ఎస్సారెస్పీ భూములపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేయడంతో ఈ అంశం మళ్లీ తెరపైకొచ్చింది. పోలీస్ దర్బార్‌కు కూడా దీనిపై అధికంగానే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కరీంనగర్ శివారులో ఎస్సారెస్పీ భూముల కబ్జా బాగోతాలు కొన్నేండ్లుగా సా...గుతూనే ఉండగా, ఈ విషయంలో బీఆర్ఎస్ కార్పొరేటర్‌ను పోలీసులు విచారించినట్టు తెలిసింది. ఎన్ఓసీల పేరిట కూడా వసూళ్లు చేసినట్టు తెలియడంతో సీపీ బృందం స్పెషల్ ఫోకస్ చేస్తున్నట్టు సమాచారం. అదేవిధంగా బొమ్మకల్‌లో ప్రభుత్వ స్థలాలు కబ్జాలు గురికావడం అందరికీ తెలిసిన విషయమే కావడంతో ఎవరెవరి ప్రమేయం ఉందో కూపీ లాగుతున్నారు.

ఉజ్వల తెలంగాణ దిశగా సాగుతున్నాం

సామాన్య ప్రజల కోసం ప్రజాభవన్‌ను తెరిచామని చెప్పారు. ఆరు గార్యంటీలల్లో రెండింటిని అమలు చేశామని.. త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేయనున్నట్లు తెలిపారు. అర్హులకు రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను ఇస్తామన్నారు. గత ప్రభత్వం రాష్ట్రాన్ని అప్పుల మయం చేసి.. మాకు అప్పగించారని..ధనిక రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని చెప్పారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామని.. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. కాలానుగుణంగా హామీలను అమలు చేస్తామని.. ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో 1.8 కోట్ల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాభవన్ కంచెను తొలగించారన్నారు. దీంతో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం వచ్చిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వం ఉందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేశారని ప్రశంసించారు. యువకుల బలిదానాలతోనే తెలంగాణ ఏర్పాటైందని గుర్తు చేశారు. ప్రజాకాంక్షలు నెరవేరేలా ఈ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ప్రజాభవన్‌లో ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రజలకు అనుమతి లభించిందని, తెలంగాణ ఏర్పాటులో కలిసి వచ్చిన పార్టీలు, వ్యక్తులకు తెలంగాణ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతోందని గవర్నర్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సకాలంలో అమలు చేస్తామని, ఇప్పటికే రెండు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ఉచిత ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 15 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. పాలమూరు రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, టిఎస్‌పిఎస్‌సి ద్వారా రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేవంత్ ప్రభుత్వం కొత్త ఎంఎస్ఎంఇ విధానం ప్రకటించిందని, దావోస్ సమావేశంలో రూ.40 వేల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని వెల్లడించారు. తెలంగాణ ఇచ్చిన అప్పటి మన్మోహన్ సింగ్ సర్కారుకు ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతోందని, ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ అగ్రనేత, యుపిఎ వైఎస్ చైర్మన్ సోనియాగాంధీ పోషించిన చారిత్రక పాత్రను ప్రభుత్వం స్మరించుకుంటోందన్నారు. ప్రజాపాలనలో 1.2 కోట్ల దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించామని తమిళి సై వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించామన్నారు. అర్హులైన వారికి రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందజేయనున్నట్లు తెలిపారు. కచ్చితంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరతామని స్పష్టం చేశారు. ధనిక రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థమైందని... దాన్ని చక్కదిద్దే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తిచేస్తామన్నారు. యువతకు 2 లక్షల ఉద్యోగుల కల్పనపై దృష్టిపెట్టామన్నారు. ప్రజావాణిలో 1.8కోట్ల దరఖాస్తులు వచ్చాయన్నారు. రైతులు, యువత, మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. మౌలిక వసతులరంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలపై పన్నుల భారం పడకుండా చూస్తామన్నారు. గత సమావేశాల్లో ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందిస్తామని గవర్నర్ తమిళిసై వెల్లడించారు. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా కొత్త పారిశ్రామిక విధానం, మౌలిక వసతుల రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే చిన్న పరిశ్రమల అభివృద్ధి కోసం కొత్త విధానాన్ని కూడా అమలులోకి తీసుకొస్తామన్నారు. ధరణి కమిటీ ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తాం. మా ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకతను పాటిస్తుంది. గత ప్రభుత్వం నిర్వాకాలను శ్వేతపత్రం ద్వారా ప్రజలకు తెలియజేశాం. రాష్ట్రంలో ప్రత్యేక నైపుణ్య వర్సిటీలు ఏర్పాటు చేస్తాం. విద్యతో పాటు ఉద్యోగమూ సాధించేలా యువతలో నైపుణ్యాలు పెంపునకు కృషి చేస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ, వికలాంగ పారిశ్రామిక వేత్తలకు తోడ్పాటు అందిస్తాం. 10 నుంచి 12 ఫార్మా విలేజ్ క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. సమగ్ర డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. హైదరాబాద్‌ను దేశంలోనే కృత్రిమ మేధ (ఏఐ) ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. 50 నుంచి 100 ఎకరాల్లో ఏఐ సిటీ ఏర్పాటు చేస్తాం. రూ.2 వేల కోట్లతో ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తాం. క్రీడారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా చేయడమే మా లక్ష్యం. కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. బ్జడెట్ కేవలం ఆర్థిక పత్రం కాదు.. భవిష్యత్‌కు నమూనా అని చెప్పారు.గవర్నర్ ప్రసంగం అనంతరం శాసన సభ, శాసన మండలి సమావేశాలు నేటికి వాయిదా పడ్డాయి. అంతకుముందు గవర్నర్ తమిళసై అసెంబ్లీకి రాగానే సిఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాదరావు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబులు వెళ్ళి స్వాగతం పలికి తోడ్కొని వచ్చారు.

మోడీ బీసీకాదు.. ఓసి

పార్టీ అధికారంలో ఉంది. ఆ తర్వాత ఏప్రిల్ 4, 2000లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా దానిని ఓబీసీ జాబితాలోకి చేర్చారు. ఈ రెండు ప్రకటనలు ఇచ్చిన సమయంలో మోదీ అధికారంలో లేరు' అని కేంద్రం వెల్లడించింది.ఎన్నికల సమయంలో మాత్రమే మోదీకి తాను ఓబీసీననే విషయం గుర్తుకువస్తుందని కొద్దిరోజుల క్రితం రాహుల్ విమర్శించిన సంగతి తెలిసిందే. లేకపోతే కులగణన కోరిన ప్రతిసారీ దేశంలో ఉన్నది ధనిక, పేద అనే రెండు కులాలు మాత్రమే అని చెప్తారన్నారు. రాహుల్ వ్యాఖ్యలను ఉద్దేశించి బుధవారం పార్లమెంట్‌లో మోదీ స్పందించారు. 'దళితులు, ఆదివాసీలు, వెనకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు అన్ని పదవుల్లో విశేష ప్రాధాన్యం ఇచ్చాం' అని వెల్లడించారు. అయితే మోదీ తన కులం విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒడిశాలోని ఝూర్సుగూడలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఆయన మాట్లాడుతూ.. మోదీ ఓబీసీ కులానికి చెందిన వ్యక్తి కాదని.. జనరల్ కేటగిరీకి చెందిన వారని ఆరోపించారు. ఆయన తన కులం గురించి అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. 'మోదీ ఓబీసీ కాదు. గుజరాత్‌లోని తెలీ కులంలో జన్మించారు. 2000 సంవత్సరంలో ఆయన కులాన్ని ఓబీసీల్లోకి మార్చారు. అగ్రవర్ణ కులాల్లో జన్మించినందుకే ఆయన కులగణనకు వెనకాడుతున్నారు' అని రాహుల్ అన్నారు. ఆయన చేపట్టిన న్యాయ్ యాత్ర గురువారం ఒడిశా నుంచి ఛత్తీస్‌గఢ్‌లోకి ప్రవేశించనుంది. కాంగ్రెస్ పార్టీ నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఛత్తీస్ గఢ్‌లో అధికారం కోల్పోయింది. ఆ తరువాత రాష్ట్రంలో రాహుల్ తొలిసారి పర్యటిస్తున్నారు. జనవరి 14న మణిపుర్ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర ఫిబ్రవరి 11న రాయ్‌గఢ్, శక్తి, కోర్బా జిల్లాల మీదుగా సాగనుంది. ఫిబ్రవరి 14న బలరాంపూర్ నుంచి జార్ఖండ్‌లో రాహుల్ అడుగుపెట్టనున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆయన ఈ యాత్ర చేపట్టారు.

మయన్మార్‌తో రాకపోకలపై ఆంక్షలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): పొరుగుదేశం మయన్మార్‌తో ఇక స్వేచ్ఛగా రాకపోకలు సాగబోవని కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. దేశ భద్రత, ఈశాన్య రాష్ట్రాల్లో జనాభా అంశం తదితర కారణాల దృష్ట్యా భారత్, మయన్మార్ మధ్య 'స్వేచ్ఛాయుత రాకపోకల విధానాన్ని' రద్దు చేయాలని హోంశాఖ నిర్ణయించింది. ఈ దిశగా చర్యలు మొదలుపెట్టాం. అందువల్ల తక్షణమే ఈ ఎఫ్ఎంఆర్‌ను నిలిపివేస్తున్నామని అమిత్ షా స్పష్టం చేశారు.మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొనడంతో అక్కడి నుంచి కొందరు సైనికులు సరిహద్దులను దాటి భారత్‌లోకి ప్రవేశించడం ఇటీవల కలకలం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన కేంద్రం సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం చేపట్టింది. ఈ క్రమంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరు దేశాల మధ్య యథేచ్ఛగా జరుగుతున్న రాకపోకలను నిలిపివేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాగురువారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా ప్రకటన చేశారు.

దేశఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(జనంసాక్షి): అధికార బీజేపీ, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తోంది. ఇప్పటికే లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రధాని మోడీ కాంగ్రెస్ తీరుపై సంచలన విమర్శలు చేశారు. తాజాగా గురువారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భారత ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం ప్రవేశపెట్టారు. యూపీఏ ప్రభుత్వం, ఎన్డీయే ప్రభుత్వ పనితీరును పోల్చారు. 2004లో ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థ వారసత్వంగా యూపీఏ ప్రభుత్వానికి వచ్చిందని, 2014లో తాము అధికారం చేపట్టిన తర్వాత ఎదురైన సంక్షోభాలను డాక్యుమెంట్‌లో ఆమె ప్రస్తావించారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ దుర్భలమైన స్థితిలో ఉందని, ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని, ఆర్థిక దుర్వినియోగం, ఆర్థిక క్రమశిక్షణారాహిత్యం ఉందని, ఇది సంక్షోభ పరిస్థితి అని శ్వేతపత్రంలో పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వేసిన బలమైన ఆర్థిక పునాదులను, సంస్కరణల వేగాన్ని వినియోగించుకోవడంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ విఫలమైందని, దశాబ్ద కాలాన్ని ఉపయోగించుకోలేదని ఆరోపించింది. యూపీఏ అధికారం చేపట్టినప్పుడు భారత్ వృద్ధి రేటు 8 శాతం ఉందని, 1991 ఆర్థిక సంస్కరణల క్రెడిట్ తీసుకోవడంలో విఫలమైన యూపీఏ నాయకత్వం, 2004లో వాటిని పూర్తిగా విడిచిపెట్టిందని శ్వేతపత్రంలో బీజేపీ ఆరోపించింది.

కేసీఆర్, బీఆర్ఎస్‌ను జనం మర్చిపోయిండ్రు

విపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కావాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. మిషన్ భగీరథపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఉద్యోగ నియామకాల విషయంలో తాము ఎంతో స్పష్టతంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు రాజ్యసభ ఎన్నికల్లో ఎవరు పోటీచేస్తారనేది.. అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పారు. కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేస్తామని తెలిపారు. అసెంబ్లీలో బీఆర్ఎస్‌కు చాంబర్ ఇవ్వాలని కోరారు. వారికి చాంబర్ ఎక్కడ ఇవ్వాలి, ఎక్కడ ఇవ్వవద్దు అనేది తమ పరిధిలోని అంశం కాదని.. ఇది స్పీకర్ పరిధిలోని అంశంగా ఆయన పేర్కొన్నారు. అధికారం కోల్పోవడాన్ని కేసీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని కామెంట్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి కూడా కేసీఆర్ హాజరు కాలేదు. దీంతో ప్రతిపక్ష నేత ఏంటో అందరికీ తెలిసిపోతుంది. బీఏసీకి కూడా రాలేదంటే ఆయన చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు. హరీశ్ రావును ఎలా అడ్డుకుంటాం. బీఆర్ఎస్.. కేసీఆర్, కడియం పేరు ఇచ్చారు. అనుమతి ఇవ్వాలో లేదో.. స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు. రేపు హిమాన్స్ కూడా వస్తా అంటాడు. ఎలా ఒప్పుకుంటారని ప్రశ్నించారు. బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ రావాలని కోరుకుంటున్నా. ప్రతిపక్ష నేతగా ఆయన బాధ్యత నిర్వర్తించాలి. టీఎస్ పీఎస్ సీ, కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాలపై ప్రొసీజర్ తో ప్రభుత్వం ముందుకెళ్తోంది. కసబ్ కు ఉరి కూడా.. ప్రొసీజర్ తోనే జరిగింది. భవిష్యత్తులో నిరుద్యోగులు ఇబ్బందులు పడకూడదు. బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయం మార్పు స్పీకర్ నిర్ణయం. అసెంబ్లీ సమావేశాల్లో కులగణన తీర్మానం ఉంటుంది. అవసరం అనుకుంటే సభా సమావేశాలను స్పీకర్ పొడిగించవచ్చు. ఐసపశి కి ప్రాజెక్ట్ లను గత ప్రభుత్వమే కేంద్రానికి అప్పగించింది. సాగర్ ను ఏపీ సీఎం జగన్ పోలీసులతో ఆక్రమించినా.. కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదని రేవంత్ ప్రశ్నించారు. ప్రతిరోజు 12 టీఎంసీల నీటిని ఏపీకి తీసుకెళ్లినా కేసీఆర్ అడ్డుకోలేదు. బేసిన్ లు లేవు భేషజాలు లేవని కేసీఆర్ ఆయన కమిట్ మెంట్ కృష్ణా బేసిన్ లో బీఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించారు. సీఎంగా నేను కేసీఆర్ ను కూడా కలుస్తా. విజయసాయి రెడ్డి.. ఒక నాన్ సీరియస్ పొలిటీషియన్. అలాంటి వాళ్ళను పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ గురించి ప్రజలు ఆలోచించడం మానేశారని ఎద్దేవా చేశారు. నియామకాల విషయంలో స్పష్టతతో ఉన్నామన్నారు. విధాన పరమైన లోపాలు లేకుండా పాలన సాగిస్తున్నామని సీఎం తెలిపారు. రాజ్యసభ ఎన్నికల్లో ఎంతమంది పోటీ చేసేది అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పారు.

కేఆర్ఎంబీకి ప్రాజెక్ట్‌లను అప్పగించింది కెసిఆరే

కేఆర్ఎంబీకి ప్రాజెక్ట్‌లను అప్పగించింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సాగర్‌ను జగన్ పోలీసులతో ఆక్రమించారని... అప్పుడు కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ప్రతిరోజు 12 టీఎంసీలను ఏపీ తీసుకుని వెళుతుంటే.. కేసీఆర్ ఎందుకు అడ్డుకోలేదన్నారు. ఇద్దరి మధ్యా ఏదో అవగాహన లేకుంటే ఇలా ఎందుకు జరుగుతుందని అన్నారు. అయితే ఇదే సందర్భంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను కలుస్తానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం తెలంగాణ రాజకీయాల్లో చర్చకు దారి తీసింది. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... సీఎంగా నేను కేసీఆర్‌ను కూడా కలుస్తా అని అన్నారు. బేసిన్‌లు లేవు భేషజాలు లేవని కేసీఆర్.. ఆయన కమిట్‌మెంట్ చేసుకున్నారని ఆరోపించారు. కృష్ణా బేసిన్‌లో బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని సీఎం అన్నారు. మరో మూడు నెలలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందంటూ రాజ్యసభలో ఏపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు సీఎం స్టాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. విజయ సాయి రెడ్డి .. నాన్ సీరియస్ పోలిటిషన్... అలాంటి వాళ్ళను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అంటూ ముఖ్యమంత్రి కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయం మార్పుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎల్‌వోపీ మార్పు స్పీకర్ నిర్ణయం అని తెలిపారు. సభలో కులగణన తీర్మానం ఉంటుందన్నారు. అంశాలు చర్చించాల్సిన అవసరం అనుకుంటే సభను పొడిగించవచ్చని స్పీకర్ గడ్డం ప్రసాద్ చెప్పారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీ

తమ పద్ధతి మార్చుకోవాలని డెడ్లైన్ విధించారు. రెండు రోజుల తర్వాత విజిలెన్స్, ఏసీబీ విభాగాలను రంగంలోకి దింపాలని అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల్లో వెంటనే తనిఖీలు చేపట్టాలని, బాధ్యులైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టవద్దని సీఎం హెచ్చరించారు.అన్ని రూట్లలో ఉన్న టోల్ గేట్ల వద్ద నమోదైన డేటా ఆధారంగా ఇసుక లారీల అక్రమ రవాణా మొత్తం బయటకు తీయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడున్న ఇసుక రీచ్లు, డంప్లన్నీ తనిఖీలు చేయాలని, తప్పులుంటే జరిమానాలు వేస్తే సరిపోదని, అంతకు మించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక రీచ్ లన్నింటా సీసీ కెమెరాలున్నాయని అధికారులు ఇచ్చిన సమాధానంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది మార్చి ఒకటిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పాదయాత్రకు వెళ్లినప్పుడు మానేరు వాగులో తనుగుల ఇసుక క్వారీకి వెళ్లిన సందర్భాన్ని గుర్తు చేసి.. అక్కడ సీసీ కెమెరాలు లేవని అన్నారు. ఈనెల 3వ తేదీన రవాణా విభాగంతో నిజామాబాద్, వరంగల్ రూట్లలో ఆకస్మిక తనిఖీలు చేయించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

కాళేశ్వరం లోపాలపుట్ట

స్పష్టం చేసింది.బ్యారేజీ ఆపరేషన్‌లోకి తీసుకొచ్చే ముందు తనిఖీ చేయలేదని, సీసీ బ్లాకులను ప్రాజెక్టు అథారిటీస్ కనీసం తనిఖీ కూడా చేయలేదని విజిలెన్స్ కమిటీ పేర్కొంది. 2019 నవంబర్‌లోనే ప్లింత్ స్లాబ్ జాయింట్ డ్యామేజ్ అయిందని, 2019 జూన్ 19న ఆనకట్ట ప్రారంభం నుంచి మెయింటెనెన్స్ లేదని నివేదికలో తెలిపింది. రాష్ట్ర, సీకెంట్ పైల్స్ నిర్దిష్ట పద్ధతి ప్రకారం నిర్మించలేదని, ఒప్పందంలోని 50వ షరతు ప్రకారం గుత్తేదారు పనులు పూర్తి చేయలేదని తెలిపింది. మేడిగడ్డ వైఫల్యంపై పూర్తి నిర్ధరణ కోసం నిపుణుల కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజిలెన్స్ కమిటీ సూచించింది.

శ్రీశైలం డ్యామ్‌ని సందర్శించిన ఎన్డీఎస్ఏ, కేఆర్ఎంబి సభ్యులు

పరిశీలించారు. అలానే జలాశయం డ్యామ్ గేట్లు, గ్యాలరీ, రోప్స్, డ్యామ్ ముందు ఏర్పడిన ప్లాంజ్ పుల్ (పెద్ద గొయ్యి) గురించి అలానే డ్యామ్ ముందుగల గేట్లను పరిశీలించి అధికారులతో చర్చించారు. డ్యామ్ భద్రత ఎలా పని చేస్తుందని అరా తీశారు పరిశీలన అనంతరం డ్యామ్ అధికారులతో రేపు ఉదయం సమావేశం నిర్వహించనున్నారు. పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రాజెక్టు సిఈ కబీర్ బాషా నేషనల్ జలశక్తి సూచనల మేరకు డ్యాం నేషనల్ సేఫ్టీ అథారిటీ డ్యామ్ పరిశీలనకు వచ్చారని వివేక్, విటల్ ఆధ్వర్యంలో డ్యామును పరిశీలించారని డ్యామ్ స్థితి గతి ఎలా ఉంది ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. ప్లాంజ్ పుల్ పరిస్థితి ఎలా ఉంది దానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై పరిశీలన చేశారని ప్లాంజ్ పుల్ మరీ లోతుగా గోయి పడకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారని చెప్పారు. అంతేకాదు మూడు గ్యాలరీలు పరిశీలించి వాటి సీపీసీ ఎలా వస్తుంది ఎలా అందజేస్తున్నారని డ్యామ్ గేట్లు ఎలా ఆపరేటింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.మళ్ళీ మధ్యాహ్నం నుండి వీటన్నిటికీ సంబంధించి చర్చ చేసి నిపుణులు బృందం సలహాలు సూచనలు చేశారు.

శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసు.. రంగంలోకి ఈడీ

హైదరాబాద్(జనంసాక్షి): హెచ్ఎండీఏ మాజీ సంచాలకుడు శివబాలకృష్ణ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. అతనిపై నమోదైన ఎఫ్ఐఆర్‌తో పాటు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల పత్రాలు ఇవ్వాలని ఈడీ అధికారులు ఏసీబీని కోరారు.వివరాలు వచ్చిన అనంతరం పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టనున్నారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం శివబాలకృష్ణ ఆదాయానికి మించిన ఆస్తుల విలువ సుమారు రూ.13 కోట్లు కాగా.. బహిరంగ మార్కెట్‌లో వాటి విలువ రూ.250 కోట్లకు పైనే ఉంటుందని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ప్రాథమిక అంచనా. ఏసీబీ 8 రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించగా.. అతడి దందాలు మరిన్ని బహిర్గతమయ్యాయి. తన అక్రమ ఆదాయాన్ని ఎక్కువగా స్థిరాస్తుల కొనుగోళ్లకే వెచ్చించినట్లు తేలింది. శివబాలకృష్ణతోపాటు కుటుంబసభ్యులు, బినామీల పేరిట మొత్తం 214 ఎకరాల వ్యవసాయ భూములు, 29 ప్లాట్లు, 8 ఇళ్లు ఉన్నట్

మాధవుని మాయ!

- కొన్నది గోరంత.. అమ్మింది కొండంత..
- బీఆర్ఎస్ పార్టీ కనుసన్నల్లో ఎన్నో అక్రమ రిజిస్ట్రేషన్లు

ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 8 (జనం సాక్షి) : ఖమ్మంలో ఓ మాధవుని మాయలో గత అధికార పార్టీకి మాయని మచ్చలా మారింది. తనను తాను కాపాడుకునేందుకు, చేసిన అక్రమాలు బయటికి రాకుండా వాటాలనూ ముట్టజెప్పాడీ నాయకుడు. తాజాగా అధికార మార్పిడితో ఒక్కొక్కరి భూబాగోతాలు బయటపడుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ అండతో తప్పు చేసిన వారంతా కుక్కిన పేనుల్లాగా వ్యవహరిస్తున్నారు. కదిలినా, మెదిలినా తమపై నేరాల గుదిబండ తో పాటు తిన్న సొమ్ము కక్కాల్సి వస్తుందని టెన్షన్ పడుతున్నారు. ఈ వ్యవహారంలో పరోక్షంగా కాకుండా అనేక మంది ప్రత్యేక్షంగా భూ కబ్జాల్లో భాగస్వాములుగా ఉన్నట్టు సమాచారం.

మందడపు మాధరావు.. ఈయనపై ఇప్పటికే అనేక రకాల భూ కబ్జాల ఆరోపణలున్నాయి. దొంగ రిజిస్ట్రేషన్లు చేసిన ఎన్నో ఉదహరణలున్నాయి. ఎంతో మంది ఇతని వల్ల ఇబ్బందులకు గురైయ్యారు. ఆర్థికంగా నష్టపోయారు. రఘునాధపాలెం గ్రామంలో సర్వే నంబర్ 338 లో 31-03-1998న రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసాడు. దాని డాక్యుమెంట్ నంబర్ 1530/ 1998 గా ఉంది. సుడా లేని సమయంలో డిటిసిపి వెంచర్‌లో అన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ఏ ఒక్క నిబంధన పాటించపోయిన అనుమతులు రద్దు చేసే అధికారం అధికారులకు ఉంది. ఎకరానికి విస్తీర్ణాన్ని పట్టి 12 నుంచి 20 ప్లాట్లు ఉంటాయి. అందులో 30 అడుగుల రోడ్లు వేయాల్సి ఉంటుంది. ఈ వెంచర్ లోని ప్లాట్లను 1-8-1998 నుంచి అమ్మడం మొదలు పెట్టాడు. ఎక్కువ శాతం ప్రభుత్వ ఉద్యోగులు, చిరు వ్యాపారస్తులు, స్వల్ప నగదు జమయ్యే వారంత ప్లాట్లను కొనుగోలు చేసారు. 3-12-1998 నాటికి ఈ వెంచర్లో 5500 గజాలు అమ్మాడు. ఒక్కొక్క ప్లాటును 200, 240, 400 ఇలా ఒక్కో విస్తీర్ణంతో ప్లాట్లను అమ్మాడు. 1999 లో సుమారు 3400 గజాలు అమ్మకం జరిపాడు. 2000 సంవత్సరంలో 600 గజాలు అమ్మాడు. 2004 లో 9 ప్లాట్లు సుమారు 2 వేల గజాలు అమ్మాడు. 2005 లో 13 ప్లాట్లు సుమారు 2800 గజాలు అమ్మాడు. 2006 ఒకే ప్లాట్ అమ్మాడు. 2007 ఒక ప్లాట్ అమ్మాడు. 2009 లో రెండు ప్లాట్లు కలిపి 800 గజాలు అమ్మాడు. 2012 లో 400 గజాలు అమ్మడంతోపాటుగా తనతో తిరిగే ఓ వ్యక్తికి 5గుంటల భూమిని అనిత ఫ్లైయాష్ బ్రిక్స్ పేరుతో లీజ్ అగ్రిమెంట్ చేసాడు.

ఎకరానికి 3000 గజాలను మించి విస్తీర్ణం వచ్చే అవకాశం లేదు. 1998 నుంచి మొదలుకొని యేడాదికి కొన్ని వేల గజాలు అమ్మకాలు చేస్తూనే ఉన్నాడు. అమాయక జనాలకు దొంగ మ్యాప్ చూపెట్టి తక్కువ ధరకు ప్లాట్ ఇస్తానని నమ్మబలికి విక్రయాలు చేస్తున్నాడు. తీరా ప్లాట్ ఎక్కడుందని ఆరా తీస్తే తమ ప్లాట్ తెలియక సామాన్య జనం నష్టపోతున్నారు. కొందరిని తనకున్న పరిచయాల ద్వారా , మరికొంత మందిని తనకున్న పలుకుబడి ద్వారా బెదిరిస్తున్నాడు. 'తప్పు జరిగింది ఇప్పుడు చేసేదేమి లేదు. ఇచ్చినంత తీసుకో' అంటూ ఉల్టా ప్లాట్ విక్రయదారులను బెదిరిస్తున్నాడు. చేసేది లేక సామాన్యజనం సచ్చినోడి పెళ్లికి వచ్చినంత కట్నం అంటూ కన్నీరు మున్నీరై ఇచ్చినంత తీసుకొని వెళుతున్నారు.

డబుల్ రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు తనకు ఏదైతే ప్లాట్ అమ్మాడో ఆ ప్లాట్ అక్కడ లేదని 2012 లో ఆలెం లక్ష్మి అనే మహిళ మాధవరావు పై కేసు పెట్టిన తర్వాత ఆ కేసు సెటిల్మెంట్ చేసుకోక తప్పలేదు. 2005 లో ప్లాట్ కొన్న ఫాతిమున్నిసా 2020 లో వచ్చి ప్లాట్ చూసుకుంటే తనకు అమ్మిన ప్లాట్ రోడ్డు అని తెలుసుకొని కేసు పెట్టడంతో కమ్యూనిష్టు పార్టీ మధ్యవర్తిత్వం వహించి సెటిల్ చేసుకున్నట్లు సమాచారం. సమద్ అనే వ్యక్తి 2006 లో రిజిస్ట్రేషన్ అయిన తర్వాత వచ్చి ఇప్పుడు చూసుకుంటే ప్లాట్ లేకపోవడంతో 2020 లో కేసు పెట్టాడు. 2004 లో తక్కెల్ల పాటి పిచ్చమ్మకు మూడు ప్లాట్లు అమ్మితే తర్వాత 2021 లో అవే ప్లాట్లను విప్పర్ల వినయ్ రాణి తనవే ప్లాట్లని ధృవీకరిస్తూ పోట్ల నర్సింహరావు కు అమ్మడం జరిగింది. మాధవరావు అమ్మిన ప్లాట్లును వినయ్ రాణి అమ్మడం వెనుక మర్మం తెలియడం లేదు. మరో డాక్యుమెంట్ సృష్టించడం కోసం వినయ్ రాణితో రిజిస్ట్రేషన్ చేయించారా అనేది తెలియాల్సి ఉంది.

2 ఎకరాలు కొనుగోలు చేసి వేల గజాలు డబుల్, త్రిబుల్ రిజిస్ట్రేషన్లు చేయడంతో పాటు రోడ్లు, గ్రీన్ బెల్ట్ లో ఉన్న స్థలాలను దర్జాగా అమ్ముకొని సొమ్ము చేసుకున్నాడు. బళ్లారిలో ఇతనిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదై ఉన్నాయి. ప్రతి నెల బళ్లారి నుంచి పోలిసులు వచ్చిన సమయంలో తప్పించుకు తిరుగుతున్నాడు. ఇప్పటికి బయటికి వచ్చిన బాధితులు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. మోసపోయామనే విషయం ఇందులో ప్లాట్లు కొన్న వారికి తెలిస్తే అనేక మంది బాదితులు బయటికొచ్చి గుండెలు బాదుకునే పరిస్థితి ఉంది. ఇతను కొనుగోలు చేసిన 2ఎకరాల పక్కన లక్ష్మి ప్రియ వెంచర్ ఉంది. ఈ రెండు ఎకరాల్లో ప్లాట్ ఉందని చెప్పి లక్ష్మి ప్రియ వెంచర్లో ఉన్న ప్లాట్ ను భౌతికంగా చూపిస్తున్నాడని సమాచారం. ఇతని బాధితులు బయటికి వచ్చి క్యూ కడితే ఖమ్మంలో ప్రత్యేక పోలిస్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొననుంది. మాధవరావు అమ్మకాలు జరిపిన వాటిపై జిల్లా సిపి ప్రత్యేక నిఘా పెట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ముమ్మరంగా కొనసాగుతున్న సర్వే

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : జిల్లాలో ముమ్మరంగా కొనసాగుతున్న ఎల్‌పిజి సర్వే ప్రజాపాలన సందర్భంగా ప్రజలు సమర్పించిన ధరఖాస్తులలో గ్యాస్ కనెక్షన్ కు సంబందించి అసంపూర్తిగా ఉన్న వివరాలను వెంటనే సేకరించి నిర్ధారిత యాప్‌లో పొందుపరచవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సర్వే బృందాలను ఆదేశించారు. గురువారం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ అభయహస్తం క్రింద ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటైన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం త్వరలో అమలు చేయాలని యోచిస్తున్న నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించగా సరైన వివరాలు పేర్కొనలేదని గమనించి తిరిగి ఆ వివరాలు సేకరించవలసినదిగా ఆదేశిచిందని అన్నారు. ప్రధానంగా దరఖాస్తులో గ్యాస్ ఏజెన్సీ పేరు, కన్స్యూమర్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను ప్రజలు సరిగా పొందుపర్చలేదని అన్నారు. అర్హులైన ఏ ఒక్కరు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచేసేందుకు ప్రత్యేక యాప్ ను రూపొందించిందని తెలిపారు. తప్పిదాలను సరిచేసేందుకు ఏర్పాటు చేసిన గ్రామ, మున్సిపల్ వార్డు స్థాయి బృందాలు తమకు కేటాయించిన ప్రాంతాలను విస్తృతంగా పర్యటించి వివరాలను సేకరించి ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యాప్ లో వివరాలు ఎలా నమోదు చేయాలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సర్వే బృందాలు ఈ నెల 10 లోగా తప్పిదాలు నమోదు చేసిన దరఖాస్తుదారులను సంప్రదించి సమగ్ర వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా పర్యవేక్షించవలసినదిగా ఎంపిడిఓలు ఎంపీఓలు, మునిసిపల్ కమీషనర్లు, తహసీల్దార్లకు కలెక్టర్ సూచించారు. ప్రజలు కూడా సర్వే బృందాలకు సహకరించవలసినదిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు సక్రమంగా ఉన్న వాటికి సంబంధించి వాటి ఆమోదం నిమిత్తం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని, సర్వే బృందాలు తమను సంప్రదించలేదని ఇతర దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దు

- డిపెండెంట్లకు అపాయింట్మెంట్ ఆర్డర్‌లిచ్చే విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం
- గుర్తింపు సంఘం (ఏఐటీయుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

గోదావరిఖని, ఫిబ్రవరి 8 (జనం సాక్షి): సింగరేణి లో నూతనంగా అపాయింట్మెంట్ అయ్యే డిపెండెంట్ లకు యాజమాన్యం రాజకీయ జోక్యంతో హైదరాబాద్ లో ఆర్డర్ లు ఇవ్వడాన్ని గుర్తింపు సంఘం ఏఐటీయుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో గురువారం జరిగిన ఏఐటియుసి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో మెడికల్ అన్ పిట్ గాని లేదా సర్వీస్ లో వివిధ కారణాల వల్ల మరణించిన కార్మికుల వారసులకు డిపెండెంట్ స్కీం కింద గత కొన్ని దశాబ్దాలుగా యాజమాన్యం అపాయింట్మెంట్ ఆర్డర్‌లు ఏరియా జిఎం కార్యాలయాల్లో ఇచ్చే వారని, దానిని గత గుర్తింపు సంఘం టిబిజికేఎస్ యూనియన్ కూడా రాజకీయ జోక్యాన్ని ప్రవేశపెట్టి ఆర్డర్ లు ఏరియాల వారిగా ఇవ్వడం మొదలైందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం సింగరేణిలో విపరీత రాజకీయ జోక్యం వల్లనే కంపెనీ ఆర్థిక దివాళా తీసిందని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని, సంస్థ కు నిర్వహణ విషయంలో స్వేచ్ఛ ఇవ్వాలని, ఆర్థికంగా నష్టం చేసే విధానాన్ని మానుకోవాలని ఆయన అన్నారు. యాజమాన్యం హైదరాబాద్లో డిపెండెంట్‌లకు అపాయింట్మెంట్ ఆర్డర్ లు ఇవ్వడానికి లక్షల రూపాయలు దుబారా చేసిందని, ఒక వైపు కార్మికులకు పని ముట్లు కావాలంటే డబ్బులు లేవని చెబుతున్నారని, కార్మికులు కష్టపడి బొగ్గు ఉత్పత్తి పెంచి సంస్థ ను లాభాల్లోకి తీసుకువస్తే వారికి సంబంధించిన సంక్షేమం గురించి నిధులు ఖర్చు చేయకుండా దుబారా చేస్తున్నారని, ఇదంతా ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయుసి వల్లనే జరిగిందని కార్మికలంటున్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్ లో డిపెండెంట్ లకు అపాయింట్మెంట్ ఆర్డర్ లు ప్రభుత్వం ద్వారా ఇప్పించే విధానం సరైంది కాదని ఆయన అన్నారు. ఇది ముమ్మాటికీ రాజకీయ జోక్యం వల్లనే జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా సింగరేణి లో పదవీ విరమణ చేసిన కార్మికులకు నెలలు గడిచినా యాజమాన్యం వారికి రావలసిన టెర్మినల్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా వారికి వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన యాజమాన్యం ను డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో సర్ఫేస్‌లో విధులు నిర్వహించేందుకు యాజమాన్యం జనరల్ మజ్దూర్ లకు, ఎలక్ట్రిషన్ లకు, పిట్టర్ లకు సెలెక్ట్ చేసి లిస్ట్ వేశారని, కాని జనరల్ మజ్దూర్ లకు కౌన్సెలింగ్ ద్వారా సర్ఫేస్ లో పోస్టింగ్ ఆర్డర్ లు ఇచ్చారని, కానీ ఎలక్ట్రీషియన్ లకు, ఫిట్టర్ లకు సర్ఫేస్ లో ఇవ్వలేదని, వారికి కూడా కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఆర్డర్ లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, సిర్ర మల్లికార్జున్,ఎం.ఎ.గౌస్, తాని రాజబాబు, బండారి శ్రీనివాస్, సదా మల్లేశ్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

పారదర్శకమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి

- ఈసిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలి
- ఎలక్ట్రోరల్ రోల్స్ ను జాగ్రత్తగా పరిశీలించాలి
- ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ దేవసేన

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 08 (జనం సాక్షి) : రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు పారదర్శకమైన, ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ దేవసేన తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈఆర్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఫోటో రోల్స్ 2024 పై గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పారదర్శకమైన, ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. చనిపోయిన ఓటర్ వివరాలను కచ్చితమైన ధ్రువపత్రాలు పరిశీలించిన తర్వాతనే జాబితా నుండి తొలగించాలని, అదేవిధంగా బదిలీ అయిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల పనులు జరగాలని, ఎక్కడ ఎలాంటి అలసత్వం వహించరాదని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఓల పనితీరును పరిశీలించాలని, ఒకే ఇంటి నెంబరు పరిధిలో ఉండే ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు చేపట్టాలని అదేవిధంగా ఒకే ఇంటి నెంబర్ పై ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే ఆయా ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండే బిఎల్ఓ , బిఎల్ఎలు ఆరోగ్యవంతమైన పారదర్శకమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి సమన్వయంతో పని చేయాలని, ఒకే చోట ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లయితే వాటికి ఎంట్రీ , ఎగ్జిట్ వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని బదిలీ అయినా లేదా చనిపోయిన ఓటర్ల వివరాలను సేకరించి ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారులకు అందజేయాలని తెలిపారు. ఓటరు స్లిప్పుల పంపిణీలో ఆలస్యం జరగకూడదని, ఏదైనా కారణం చేత ఓటర్ స్లిప్పులు ఓటరుకు చేరనట్లయితే ఆన్లైన్ ద్వారా వాటిని పొందాలని తెలిపారు. జాబితాలో ఇప్పటికీ కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి, ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులకు ఇంకా అవకాశము ఉందని వాటిని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్తి మాట్లాడుతూ... జిల్లాలో చనిపోయిన ఓటర్ వివరాలను మునిసిపల్ రికార్డుల ఆధారంగా తొలగించడం జరుగుతుందని ఫామ్ 7 ద్వారా ఎవరైనా బదిలీ అయినా చనిపోయిన ఓటర్ల వివరాలను సమర్పించవచ్చని వాటిని బిఎల్ఓల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించుకొన్న తరువాతే వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రెండు చోట్ల ఓటర్లుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, కె. లక్ష్మీ కిరణ్, అరుణశ్రీ, డిఆర్ఓ పవన్ కుమార్, డిపిఓ వీరబుచ్చయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఈఆర్వోలు,ఏఈఆర్ఓలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్ఐఏ దాడులు నిలిపివేయాలి

- ఉపా చట్టాన్ని రద్దు చేయాలి
- పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొ॥ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు
- వేణుగోపాల్, నార్ల రవిశర్మ ఇండ్లపై ఎన్ఐఏ దాడికి ఖండన

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ఎన్ఐఏ దాడులను వెంటనే నిలిపివేయాలని, రాష్ట్రంలోకి చొరబడి ప్రజాస్వామిక వాదులపై ఇండ్లపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొ॥ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు తెలిపారు. ప్రముఖ జర్నలిస్టు, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, నార్ల రవిశర్మల ఇండ్లపై గురువారం ఉదయం నుండి ఎన్ఐఐ దాడి చేయడాన్ని గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. ప్రజస్వాములపై దాడికి కేంద్ర బలంగా పని చేస్తున్న ఎన్ఐఏ ఉపా చట్టాన్ని సాకుగా వాడుకుంటున్నదని, ఈ దాడికి రాష్ట్ర ప్రభుత్వ పోలీసుల సహకారమూ ఉండి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. ఇదేనా కాంగ్రెస్ అంటున్న ప్రజాస్వామ్య పునరుద్ధరణ? అని ప్రశ్నించారు. గత సెప్టెంబర్ 15న సంజయ్ దీపక్‌రావు (59)ను కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారని, ఆయన మహారాష్ట్రకు చెందిన మావోయిస్టు పార్టీ బాధ్యుడని తెలిపారు. తెలుగు తెలియని దీపక్‌రావు ఒప్పుకోలు పత్రంలో వేణుగోపాల్, రవిశర్మ, పినాకపాణి, వరలక్ష్మి, పద్మకుమారి, నారాయణరావులు ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని సూచించినట్టు ఉందని, ఇదేలా సాధ్యమని ప్రశ్నించారు. ఈ ఐదు నెలల కాలంలో వీళ్లంతా ప్రభుత్వానికి ఎక్కడా వ్యతిరేకంగా కార్యకలాపాలు చేయలేదని, మరి ఎందుకు ఈ దాడులు చేస్తున్నారో ప్రభుత్వమే ఆలోచించాలని సూచించారు. అక్రమ నిర్బంధాలకు కారణమవుతున్న అన్ని తప్పుడు ఉపా కేసులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కాకముందు రేవంత్‌రెడ్డి తాడ్వాయి, ఉపా కేసు పట్ల బహిరంగ ప్రకటన చేశాడని, దాన్ని పరిగణనలోకి తీసుకుంటూ బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి నమోదు చేసిన ఉపా కేసులన్నీ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఐఏ దాడులను తక్షణమే నిలిపివేయాలని, ఉపా చట్టాన్ని రద్దు చేయాలని, తెలంగాణ పబ్లిక్ సెక్యూరిటీ చట్టాన్ని ఎత్తివేయాలని, డిమాండ్ చేశారు.

చేనేత కార్మికులు నూతన ఉత్పత్తులపై దృష్టి సారించాలి

- రాష్ట్ర టెస్కో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అలుగు వర్షిణి

వీణవంక ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా చేనేత ఉత్పత్తులు జరగాలని రాష్ట్ర టెస్కో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అలుగు వర్షిని అన్నారు. గురువారం వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో చేనేత మగ్గాలను రాష్ట్ర టెస్కో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అలుగు వర్షిణి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు చేనేత వస్త్రాల స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీణవంక మండలంలోని కోర్కల్, కిష్టంపేట్ గ్రామాల్లో చేనేత సహకార సంఘాల వస్త్రాల ఉత్పతును టెస్కో ద్వారా కొనుగొలు చేస్తామని మారుతున్న మార్కెటింగ్ పరిస్థితులకు అనుగుణంగా మగ్గాలను ఆధునీకరించి నూతన ఉత్పత్తులను తయారు చేయడానికి తగు సూచనలను సలహాలను చేనేత కార్మికులకు తెలియజేశారు.కిష్టంపేట గ్రామంలో చేనేత సంఘానికి సొంత భావన నిర్మాణానికి కోర్కల్లో డైనింగ్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కార్మికులు పనితీరు స్టాక్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖల ద్వారా కావలసిన చేనేత వస్త్రాల అర్డర్ ఇప్పించాలని కలెక్టర్ పమేలా సత్పతిని కోరారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి చల్లూర్ పిహెచ్‌సి సందర్శించి పలు విభాగాలను పరిశీలించి వైద్య సిబ్బందికు అధికారులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో జెసి వెంకటేశ్వర రావు, వరంగల్ ఆర్డి అశోక్ రావు, కరీంనగర్ ఏడి చరణ్, టెస్కో డిఎంఓ వెంకటేశ్వర రావు, టేస్కో టెక్నికల్ ఆఫీసర్ హిమాజ్ కుమార్, సహాయ సంచాలకులు చరణ్, తహసీల్దార్ తిరుమల్ రావు, కోర్కల్ నర్సింగాపూర్ చేనేత సహకార సంఘాల చైర్మన్లు అడిగోప్పుల సత్యనారాయణ, జడల రమేష్‌తోపాటు చేనేత కార్మికులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పురస్కారం అందుకున్న మల్లయ్య మహర్షి

కమాన్‌పూర్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : కుషాయిగూడలోని మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాలుగో జాతీయ మహసభ హైదరాబాద్‌లో జరిగింది. రైతు, కవి, రచయిత జర్నలిస్టు, సామాజిక కార్యకర్త, సాహిత్యరంగంలో కృషి చేస్తున్న కూచన మల్లయ్య మహర్షికి ఈ వేదికపై జాతీయ పురస్కారం దక్కింది. డిజెఎఫ్ జాతీయ గౌరవఅధ్యక్షుడు పి.విశ్వనాథ్, జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రత్నాకర్ ,ప్రధాన కార్యదర్శి కె యాదిరెడ్డి,సంఘం రాష్ట్రనాయకులు మధు, సిద్ధి, అనంతరెడ్డి, కోల.శ్రీనువాస్, గోపాల్ రెడ్డి, రాజిరెడ్డి, గీత మల్లయ్య మహర్షిని అభినందించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
09 ఫిబ్రవరి 2024

నిత్యం సత్యం, న్యాయం, ధర్మం అని ప్రవచనాలు వల్లించే భారతీయ జనతా పార్టీ అందుకు విరుద్ధంగా దేశంలోని అనేక రాష్ట్రాలలోని తనకు అనుకూలంగా లేని ఆయా ప్రభుత్వాలను అస్థిరపరచడంలో అత్యుత్సాహాన్నీ ప్రదర్శించడం అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం కావాలి అని దేశంలోని అనేక ప్రతిపక్ష నేతలపై దర్యాప్తు సంస్థలను ప్రయోగించడాన్ని విజ్ఞులైన ప్రజలు సునిషితంగా పరిశీలిస్తున్నారు అనే విషయం జగమెరిగిన నగ్నసత్యం. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో అత్యధిక శాతం మంది సభ్యులు ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉండడం 'ప్రజాస్వామ్యానికి కళంకం'గా అభివర్ణించవచ్చు.

కేంద్ర ప్రభుత్వం నిధులు తొక్కిపెట్టడం, మంత్రులను జైలులో పెట్టడం, ముఖ్యమంత్రులకు సమన్లు పంపడం, గవర్నర్ల ద్వారా మితిమీరి జోక్యం చేసుకోవడం, ప్రజాప్రతినిధుల కొనుగోళ్ళకు కుట్రలు పన్నడం, పరోక్షంగా తమ పార్టీలోనే చేరాలి అంటూ రకరకాల వత్తిళ్ళకు పాల్పడడం, పార్టీలను చీల్చడం, ఏకంగా ముఖ్యమంత్రులను మార్చడం, కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పరచడంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించడం ఇలా రకరకాలుగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ కపట నాటకాలు ఆడడాన్ని ప్రజాస్వామిక పౌర సమాజం ఏమాత్రం అంగీకరించదు.

కకావికలమైన 'కమలం కుట్ర'

ఇటీవల జార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరం చేయడానికి భారతీయ జనతా పార్టీ (బిజెపి) పన్నిన కుట్ర మాత్రం ఘోరంగా విఫలం కాబడి చతికిలపడడం కళ్ళ ముందు చాలా స్పష్టంగా కనబడడాన్ని గమనించవచ్చు. జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ను అవినీతి ఆరోపణల నెపంతో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ముప్పు తిప్పలు పెట్టి అనేక నోటీసులు జారీ చేసి చివరకు రాజీనామా చేసే పరిస్థితికి తీసుకురావడం 'ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ'గా నిలుస్తుంది అని చెప్పవచ్చు. మనీ లాండరింగ్ కేసులో ముఖ్యమంత్రిగా వున్న హేమంత్ సోరేన్ జనవరి 31న పదవికి రాజీనామా చేయడంతో వెంటనే ఈడీ ఆయనను అరెస్ట్ చేయడాన్ని గమనించవచ్చు. 'నా అరెస్టుపై కేంద్రం పన్నిన కుట్రలో రాజ్భవన్ కీలక పాత్ర పోషించింది. నా అరెస్టుకు 2022 నుంచి కుట్రలు జరుగుతున్నాయి. జనవరి 31 భారత చరిత్రలో ఒక చీకటి అధ్యాయం. గవర్నర్ ఆదేశాల మేరకు ఒక ముఖ్యమంత్రిని అరెస్టు చేశారు. రాజ్భవన్లో ఒక ముఖ్యమంత్రిని అరెస్టును చేయడం దేశ చరిత్రలోనే ఇదే తొలిసారి. కోట్లు దోచుకుని విదేశాలకు పారిపోయిన వారిని ఏమి చేయరు. గిరిజనులను, అమాయకులను లక్ష్యంగా చేసుకోవడమే బి.జె.పి లక్ష్యం. ఆదివాసీలను బి.జె.పి పార్టీ అంటరానివారిగా చూస్తున్నది' అని హేమంత్ సోరేన్ వ్యాఖ్యలు చేయడాన్ని సునిశితంగా గమనించవచ్చు.

జార్ఖండ్ రాష్ట్రంలో అస్థిర పరిస్థితులు నెలకొన్న దరిమిలా జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన చంపయీ సోరేన్ ముఖ్యమంత్రిగా ఈ నెల 2వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. విశ్వాస పరీక్షకు ముందు హేమంత్ సోరేన్ దమ్ముంటే తన మీద ఉన్న అవినీతి ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయాల నుండి తప్పుకుంటాను అని సవాలు విసరడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. అంతిమంగా జార్ఖండ్ ముఖ్యమంత్రిగా జె.ఎం.ఎం నేత చంపయీ సోరేన్ నేతృత్వంలోని జార్ఖండ్ ముక్తి మోర్చా సంకీర్ణ ప్రభుత్వం అసెంబ్లీలో జరిగిన విశ్వాస పరీక్షలో నెగ్గడం గమనార్హం. ఒక రకంగా 'ఈ విశ్వాస పరీక్ష ఫలితాలు బి.జె.పి.కి చెంపపెట్టు' అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

జార్ఖండ్ ముక్తి మోర్చా (జె.ఎం.ఎం) నేత చంపయీ సోరెన్ ప్రతిపాదించిన విశ్వాస తీర్మానానికి అనుకూలంగా 47 మంది ఎమ్మెల్యేలు ఓటు వేయగా 29 మంది వ్యతిరేకించారు. జార?ండ్ శాసనసభలో మొత్తం 81 మంది ఎమ్మెల్యేలు ఉండగా 77 మంది సభకు హాజరయ్యారు. వారిలో ఓ స్వతంత్ర ఎమ్మెల్యే ఓటింగ్ సమయంలో గైర్హాజరు అయ్యారు. 81మంది సభ్యులు గల అసెంబ్లీలో విశ్వాస తీర్మానానికి అనుకూలంగా 47 మంది శాసన సభ్యులు ఓట్లు వేయగా, 29 మంది శాసన సభ్యులు వ్యతిరేకంగా ఓట్లు వేయడం గమనార్హం.

జేజేసీపీ బాబూరావు
రీసెర్చ్ స్కాలర్,
9493319690

స్వతంత్ర ఎంఎల్ఎ సరయు రారు గైర్హాజరయ్యారు. ఓటింగ్ సమయంలో 77 మంది శాసన సభ్యులు సభలో వున్నారు. పాలక సంకీర్ణంలో జె.ఎం.ఎం, కాంగ్రెస్ మరియు ఆర్.జె.డి పార్టీలు భాగస్వామ్య పార్టీలు గాను మరియు బయటి నుండి సి.పి.ఐ. (ఎం – ఎల్) శాసన సభ్యుడు మద్దతు ఇవ్వడాన్ని గమనించవచ్చు. వ్యతిరేకంగా ఓటు వేసిన వారిలో బి.జె.పి. పార్టీకి చెందిన 26 మంది శాసన సభ్యులు మరియు ముగ్గురు ఎ.జె.ఎస్.యు పార్టీకి చెందిన శాసన సభ్యులు ఉండడం గమనార్హం. నామినేటెడ్ ఆంగ్లో ఇండియన్ సభ్యుడు గ్లెన్ జోసఫ్ గల్టన్ కూడా చంపయీ సోరేన్ ప్రభుత్వానికి మద్దతు తెలపడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఇ.డి కస్టడీలో వున్న హేమంత్ సోరేన్ను ప్రత్యేక పి.ఎం.ఎల్.ఎ కోర్టు అనుమతిని ఇవ్వడంతో ఆయన బలపరీక్షలో పాల్గొనడం గమనార్హం.

జార్ఖండ్లో ఏ ప్రభుత్వాన్ని కూడా అయిదేళ్ల పాటు బి.జె.పి కొనసాగనివ్వకుండా కుట్రాజకీయాలకు పాల్పడడం విచారకరం. 2000 సంవత్సరంలో జార?ండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే 23 ఏళ్ల కాలంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంపై సోరేన్ తో కలిపి 12 మంది ముఖ్యమంత్రులుగా కొనసాగుతున్నారంటే ఆ రాష్ట్రంలో కుట్రాజకీయాలకు పాల్పడుతూ ప్రభుత్వాలను అస్థిరపరచడంలో బి.జె.పి. పెద్ద ఎత్తున తలమునకలై ఉన్నదో చాలా స్పష్టంగా విదితమవుతుంది. ఇకనైననూ బి.జె.పి అప్రజాస్వామిక విధానాలు నిలిపివేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది. అదే సమయంలో ప్రతిపక్ష పార్టీలన్నీ తమతమ విభేదాలను పక్కన పెట్టి బి.జె.పి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కుట్రాజకీయాలను అడుగడుగునా ప్రతిఘటిస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

'టాక్స్'లో 'వాటా' కోసం ఢిల్లీకి!

2013లో గుజరాత్ సీఎం గా ఉన్నపుడు మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రాల నుంచి కేంద్రం వసూలు చేసుకుంటున్న టాక్స్ ల నుంచి 50 శాతం రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే మోడీ దేశానికీ ప్రధాని అయిన 2014 నుంచి రాష్ట్రాలకు టాక్స్ లో ఇస్తున్న వాటాలో భారీగా తగ్గించడానికి పూనుకున్నారని, విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల సీఎంలు, ముఖ్యంగా దక్షిణ భారత రాష్ట్రాల ప్రభుత్వాలు ఆరోపిస్తున్నాయి.

కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎం సహా వందమంది కి పైగా శాసన సభ్యులు ఈ విషయం మీద ఢిల్లీలో ఆందోళ నకు దిగారు. కేంద్రం విధానా లకు నిరసనగా ఈనెల 7 న దీక్ష చేశారు. 8 న గురు వారం కేరళ సీఎం సహా అక్కడి శాసన సభ్యులు ఢిల్లీలో ఆందోళనకు దిగారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, తదితర రాష్ట్రాల్లోను కేంద్రం టాక్స్ లో వాటా విషయంలో వివక్షతను ప్రదర్శిస్తున్నదని అక్కడి సీఎం లు, ఎమ్మెల్యే లు ఆరోపిస్తున్నారు. ఎంపీలు కూడ విషయం మీద పార్లమెంట్ లో కేంద్రం ను నిలదీశారు. ఇంకా నిల దీస్తూనే ఉన్నారు. మహారాష్ట్ర పరిస్థితి కూడ అలాగే ఉన్నది. కేరళ లో టాక్స్ వసూళ్లు డబుల్ అయినా 77 వేల కోట్ల తమ వాటా తగ్గింది అని ఆ రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటున్నది.కర్ణాటక లో రెండు లక్షల కోట్లు టాక్స్ వసూలు అయితే అందులో 3.65 శాతం మాత్రమే వాటా కింద ఇచ్చారు. తమిళ నాడులో లక్ష కోట్ల టాక్స్ వసూళ్లకు వాటా 4.8 శాతం ఇచ్చారు. జిఎస్టి వచ్చాక పన్నులు పెరిగి ఉన్నదంతా కేంద్రం తీసుకెళ్లే పరిస్థితి అయిపోయిందంటున్నారు. గతంలో కర్ణాటకలో 4.72 శాతం ఇచ్చేవారు, ఇప్పుడు 3.4 శాతం అయ్యింది. కర్ణాటకలో గడచిన ఐదు ఏండ్ల లో వాటా కింద రావాల్సిన 1,87,000 కోట్లు కోత పెట్టారని పేర్కొంటున్నారు. కేంద్రం నియంత్రణ పెరిగింది. ఉపాధి హామీ కింద ఇవ్వాల్సిన మొత్తం కూడా ఇవ్వడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం లో మొత్తుకుం టున్నాయి. పశ్చిమ బెంగాల్ లో నైతే పీఎం అవాస్ యోజన, డబ్బులు లేవు, ఉపాధి హామీ కింద 7,000 కోట్లు రాలేదు.బీజేపీ కేంద్రం లో టాక్స్ వాటా ను జనాబా పెరుగుదల, టాక్స్ వసూళ్ల పెరుగుదల మీద లెక్క తో రాష్ట్రాల వాటా పెంచాల్సి ఉండగా ఇచ్చే దాంట్లో కోత విధించడం ఆందోళనకరం! ఝార్ఖండ్కు వాటా కింద మైన్స్ టాక్స్ లో 1,36,000 ఇవ్వాల్సి ఉండగా ఒక్క పైసా ఇవ్వలేదని అంటున్నారు.

తమిళనాడు లో ఒక రూపాయి మీద 39 పైసలు, మహారాష్ట్రలో ఒక రూపాయి మీద 8 పైసలు, బీజేపీ అధికారం లో ఉన్న ఉత్తరప్రదేశ్లో ఒక రూపాయి వసూలుకు 2రూపాయల 72 పైసలు వాటా ఇస్తున్నారు. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు కేంద్రం తో దక్షిణ భారత్ లోని రాష్ట్రాల సీఎం లు, ఎమ్మెల్యే లు, ఎంపీలు ఛలో ఢిల్లీ అంటూ టాక్స్ వసూళ్ల లో వాటా కోసం ఢిల్లీకి వెళ్లి ఆందోళన చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్ లోను అక్కడ టాక్స్ లో వాటా విషయంలో ఆందోళనలు చేస్తున్నారు.టాక్స్ లో వాటా కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం మీద చేస్తున్న ఆరోపణల్లో, విర్యాదుల్లో దమ్మున్నది! న్యాయం ఉన్నది! గుజరాత్ కు 12 ఏండ్లకు పైగా సీఎం గా ఉన్న మన పీఎం నరేంద్రమోడీ సీఎం గా ఉన్నపుడు ఒక మాట, పీఎం అయ్యాక ఒక మాట మాట్లాడడం చూస్తున్నాం!నిజానికి టాక్స్ పెంపు కేంద్రందే అయినా, ఎక్కువ శాతం జనం రాష్ట్రాల మీదే ఆరోపణలు చేస్తుంటారు. కేంద్రం చర్యలు సహజంగా కనబడవు!కేంద్రం రాష్ట్రాలకు చేస్తున్న అన్యాయం మీద జాతీయ మీడియా లోను కథనా లు, డిబేట్లు ఉండవు! మీడియా ఫోకస్ అనవసర, సమాజానికి అవసరం లేని విషయాల మీదే ఎక్కువ కనిపిస్తుందంటే అతిషయోక్తి కాదు. న్యాయంగా రాష్ట్రాలకు పన్నుల వసూళ్లలో రావాల్సిన వాటా కనీసం 40 నుంచి 50 శాతం ఉండాలి. జనగణనను చేపట్టి, దాని ప్రకారం కూడ కేంద్రం టాక్స్ వసూళ్లలో వాటా శాతం అయినా డిసైడ్ చేయాలి! వివిధ రాష్ట్రాల టాక్స్లో కేంద్రం నుంచి వాటా సంగ్రామం ఫలిం చాలని కోరుకుందాం!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

అదరహో !

చేత చరవాణి బట్టి
ఏరుతూ యాపులను
యాడ్స్ జోలికి పోక
నచ్చిన వస్తువు నెంచుతూ
ఒకటి ఇంకొకటీ వెతుకుతూ
కార్టును బాస్కెట్లు నింపుతు

చాలు అనుకున్నప్పుడు
ఎంచిన వస్తువు నాణ్యత,
నిలకడ మూల్యం
పోల్చి చూసి, ఓకే !
అనిపిస్తే, వివిధ రకాల
చెల్లింపు విధానాల్లో

నచ్చిన పంథాలో కట్టి
ఏ రోజు ఏవేళ
తన గుమ్మంలో అది
వస్తుందో ముందే
తెలుసుకొని, వచ్చాక
అది నాణ్యంగా లేకుంటె

ఒకే ఒక క్లిక్కుతో
తిరిగి పంపి మారుగా మనీ
లేదా మరో వస్తువు
అవలీలగా పొంది
ఆనందపడే నేటితరం
షాపింగ్ పేర విలువైన
కాలం హరణం చేయక
వ్యాపార వాణిజ్య సూత్రాన్ని
గ్రహించి ఆనందంగా
తక్కువ సమయం
తక్కువ ఖర్చుతో
జస్ట్ ఒకే క్లిక్కు తో
తనకు కావలసిన

వస్తువైనా వస్త్రమైనా
ఆహారమైనా తన
వాకిటనే "ఆన్లైన్ షాపింగ్ "
అదే అంతర్జాల కొనుగోలు
పేర తెచ్చుకునే వైనం
అదరహో! నిజంగా
అదరహో!

సంధ్య సుత్రావె,
ప్రభుత్వ
ఉపాధ్యాయురాలు,
9177615967

రండ దండకాలు.. రాష్ట్ర రాజకీయాలు!

రాజకీయ నేతలంటే లక్షలాది మందికి ఆదర్శంగా ఉండాలి. కానీ, తెలంగాణ రాజకీయాలు మాత్రం రోజురోజుకూ దిగజారి పోతున్నాయని అనడంలో ఏమాత్రం సందేహం లేదు. గతంలో రాజకీయ పార్టీలు తమ ప్రత్యర్థులపై విధానపరమైన అంశాల విషయంలో విభేదించడమో.. విమర్శించడమో చేసేవి. అది కూడా ఎంతో హుందాతో కూడుకున్న భాష వాడేవారు. ప్రస్తుత రాజకీయాల్లో నాయకులు వ్యక్తిగత విమర్శలకే పెద్దపీట వేస్తు రెచ్చిపోతున్నారు. కొంత మంది నాయకులు మాత్రం తమ స్థాయి మరచి దిగజారి మరీ పరుషమైన పదజాలంతో చాలా అసభ్యకరంగా మాట్లాడుతున్నారనేది వాస్తవం. తమకు ఓట్లేసి గెలిపించిన ప్రజలు చూస్తున్నారు అనే సోయి కూడా లేకుండా కొందరు నాయకులు సోషల్ మీడియా వేదికగా కాకుండా మైకు దొరికిందే అదునుగా ఇష్టం వచ్చిన రీతిలో వాగేస్తూ రోజురోజుకూ దిగజారి పోతున్నారు. ప్రజలెన్నుకున్న పాలకులు ఆ ప్రజల ముందు హుందాగా ఉండాలి. రాజకీయ ప్రత్యర్థులతో ప్రజాస్వామిక వైఖరి కల్గి ఉండాలి. వ్యక్తిగతంగా శత్రుభావన లేకుండా ప్రేమపూర్వక, స్నేహపూర్వక రాజకీయాలుండాలి. పాలకపక్షం ప్రతిపక్షం పట్ల ప్రేమగా ఉండాలి. ప్రతిపక్షం పాలకపక్షం పట్ల విధానపరమైన వ్యతిరేకతను మాత్రమే కల్గి ఉండాలి. గతంలో మన నాయకులు అలాంటి ఆదర్శ రాజకీయాలు చేసేవారు. హుందాతనంతో చట్టసభ్యులకు గౌరవం తెచ్చేవారు. ప్రజా సమస్యలపై చక్కగా చర్చించేవారు. ముఖ్యమైన అంశాల్లో ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకునేవారు. రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నా గౌరవ మర్యాదలు పాటించేవారు. విపక్ష నేతల వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లే వారు కారు. పొరపాటున ఎవరినైనా ఏకవచనంతో సంబోంధించినా వెంటనే క్షమాపణలు కోరేవారు. మరోసారి అలాంటి తప్పు జరగకుండా చూసుకునేవారు మన పాత తరం నాయకులు. కాని ఇప్పుడు బూతు పదాలే పదవులకు సోపానంగా మారినట్లుగా కనిపిస్తున్నాయి. పాలకపక్షం, ప్రతిపక్షం అంటూ తేడా లేకుండా ఒకరినొకరు "వాడు-వీడు" అంటూ రెచ్చగొట్టేలా తిట్టుకుంటున్నారు. నాయకుల తీరుతో వారి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆఖరికి సామాన్య ప్రజల మధ్య శతృత్వం పెంచేలా అసహ్య రాజకీయాలు చేస్తున్నారు. సంస్కార హీనంతో చిల్లర మాటలు మాట్లాడుతూ రాజకీయాలంటేనే రోత పుట్టిస్తున్నారు.

ఇటీవల రాజకీయాల్లో మనకు తరచూ వినిపిస్తున్న పదాలు.. చాతగాని దద్దమ్మ, గాడిద కొడుకు, మగతనం, ఏంపీకడానికి ఉన్నడు ఈ ఎమ్మెల్యే, దుర్మార్గులు, బుట్టచోర్ గాళ్లు, చిల్లర గాళ్లు, కిరికిరిగాళ్లు, కిరాయిగాళ్లు, మెదను నాలుగు ముక్కలు చేస్తాం, ఆరు ముక్కలు అయితవు నా కొడకా, బేవకూఫ్, లంగమాటలు, కుక్కల కొడుకు, ఇజ్జత్ మానం ఉందా..., నాలుకలు చీరేస్తాం, తలకాయ లేనోడు, కుక్క మూతి పిందెలు, చెప్పుతీసుకుని పండ్లు రాళ కొట్టాలే.., సిగ్గు, శరం, చీము, నెత్తురు ఉందా.. సన్నాసి నా కొడకా, బొందపెట్టాలి వంటి పదాలను వాడతారు.

ఒకరేమో రండా అని అంటారు.. ఒకరేమో బట్టేబాజ్ ఉద్ఘాటిస్తారు... మరొకరేమో నీ అంతు చూస్తామని కౌంటర్ ఇస్తారు. ఇంకొకరేమో చెప్పుతో కొడతా అంటారు. ఇటీవల కాలంలో.. గల్లీ లీడర్ నుంచి ఢిల్లీ స్థాయి వరకు ప్రతీ ఒక్కరి నోట బూతు పురాణం వినబడుతోంది. ఈ రాజకీయ నాయకులు సభ్య సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారో తెలియడం లేదు. అసలు రాజకీయాలంటే చట్టసభలకు దారి చూపించే మార్గాలని కాకుండా తిట్ల దండకాల వేదికలను నిరూపిస్తున్న పరిస్థితి నెలకొడం ఈ దశాబ్దపు విషాదం. ఇందుకు గల ప్రధాన కారణం ప్రస్తుతం రాజకీయాల్లో విలువలు దిగజారిపోవడమే.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఏం పీకినవ్, వీపంతా సాఫ్ చేస్తం, బ్రోకర్, తాగుబోతు, తొక్కుతం, పొట్టు పొట్టు కొడతం, ఉరికిస్తం, దండుపాళ్యం బ్యాచ్, ఫాంహౌస్ స్టార్, డ్రగ్స్ స్టార్, లిక్కర్ స్టార్, వెన్నుపోటు స్టార్, బందిపోటు స్టార్, అకల్ ఉండాలే. ఇక ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి.. మాజీ సీఎం కేసీఆర్ ను ఒక విధానపరమైన అంశంలో విమర్శ చేస్తూ.. రండా అనే పదం వాడారు. అందుకు కౌంటర్గా బాల్క సుమన్ చెప్పు చూపించి మరింత వెగటు పరిస్థితిని సృష్టించారు. సీఎం రేవంత్ అలా వ్యాఖ్యానించడం సరికాదు. అందుకు బాల్క సుమన్ ఇచ్చిన కౌంటర్ చూడటానికి ఏమాత్రం సహేతుకం కాదు. కానీ ఏం చేస్తాం. ఎన్నికల సమయంలో ఈ భాష పరాకాష్ట చేరుకున్నది. ఇక ఆంధ్రప్రదేశ్ తిట్ల దండకం మరీ వినలేం. అక్కడ నాయకుల భార్యలు, తల్లులు, ఇతర కుటుంబీకులను కూడా వదిలిపెట్టరు. అయితే, ఈ పరిస్థితి గతంలో లేదు. దేశ రాజకీయాలు, మన చట్టసభలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి సాక్ష్యంగా నిలిచేవి. రాజీవ్ గాంధీ హయాంలో 1988లో దేశాన్ని కుదిపేసిన బోఫోర్స్ కుంభకోణంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీ నియమించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేసినప్పుడు బీజేపీ బలం లోక్ సభలో కేవలం ఇద్దరు సభ్యులే. అందులో ఒకరు తెలుగుదేశం మద్దతుతో హన్మకొండ నుండి గెలిచిన చందుపట్ల జంగారెడ్డి. అయినా విపక్షాన్ని గౌరవించింది అప్పటి పాలకపక్షం. రాజ్యసభలో వాజపేయి ప్రధాని రాజీవ్ గాంధీని బోఫోర్స్ అవినీతిపై తూర్పారపట్టేవారు. అలాంటి వాజపేయి కిడ్నీ చెడిపోయిందని తెలుసుకొన్న రాజీవ్ గాంధీ... అమెరికాలో జరిగే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనే భారతీయ బృందంతో పాటు తన వెంట వాజపేయిని కూడా తీసుకు వెళ్ళి అక్కడ ప్రభుత్వ ఖర్చులతో చికిత్స చేయించారు. తాను జీవించి ఉన్నానంటే దానికి రాజీవ్ గాంధీయే కారణమని వాజపేయి బహిరంగంగానే వెల్లడించారు. అయినా వాజపేయి రాజకీయంగా చివరి క్షణం వరకూ రాజీవ్తో విభేదించారు. ఇవన్ని పాత తరం రాజకీయ నాయకుల హుందాతనానికి, గొప్పతనానికి ప్రతీకలు. ఉమ్మడి అంధ్రప్రదేశ్ లోనూ ఎంతో మంది ఆదర్శ రాజకీయ నాయకులు చట్టసభలకు ఎన్నికయ్యారు. నిరాండబర జీవితంతో ప్రజా సంక్షేమం కోసం పాటు పడ్డారు. పుచ్చలపల్లి సుందరయ్య, గౌతు లచ్చన్న, ఆచార్య ఎన్జీ రంగా, తరిమెల్ల నాగిరెడ్డి, చెన్నమనేని రాజేశ్వరరావు, వెంకయ్య నాయుడు, మద్దికాయల ఓంకార్, నర్రా రాఘవరెడ్డి లాంటి నాయకుడు చట్టసభలకు మరింత వన్నె తెచ్చారు. తమ అద్భుత ప్రసంగాలతో ప్రజల్లో అభిమానం చూరగొన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో చట్ట సభ ఎంతో హుందాగా సాగేది. ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేసినా ఎన్టీఆర్ శ్రద్ధగా వినేవారు. అంతేకాదు మద్దికాయల ఓంకార్, నర్రా రాఘవరెడ్డి, సిహెచ్ విద్యాసాగర్ రావు చేసే అభ్యర్థనలను ఎన్టీఆర్ కాదనకుండా మన్నించేవారు. అందుకే ఎన్టీఆర్ హయాం వరకు రాజకీయాలంటే ఓ గౌరవం ఉండేది. ప్రజలు ప్రజాప్రతినిధులను ఆదరించేవారు. చంద్రబాబు పాలనలో కొంత రాజకీయ వేడి పెరిగినా.. మరీ దిగజారి పోలేదు. 2015 తర్వాత మరీ దారుణంగా రాజకీయాల్లో భాష ఉంటుంది. బహిరంగంగా "వాడు" "వీడు" అనటం... "నరుకుతాను" "చంపుతాను" అనటం రాజకీయ సంస్కారానికి నిదర్శనమా? పతనమౌతున్న విలువలకు నిదర్శనమా? ఏమి మాట్లాడుతున్నారో, ఎంతగా తెగిస్తున్నారో ఎవ్వరికీ అర్థం కావడం లేదు. రాజకీయ నాయకులు ఈ తెలివి తక్కువ తెగింపు ఆపాలంటే ఓటర్లు చైతన్యం కావాల్సిన అనివార్యత ఉన్నది. అలా మాట్లాడిన నేతలను ఇంటికి పంపిస్తే.. అంతా సెట్ అవుతుంది. కానీ, అదెప్పుడు జరుగుతుందో.. ఆ పరిణామం అందని ద్రాక్షగానే ఉంటుందా? అలా కాకూడదని ఆశిస్తున్న.

సాగర్ వనపర్తి
సీనియర్ జర్నలిస్టు
9494041258

ఇక్కడ నిమ్మకాయలతో పనిలేదు అన్ని నమ్మకాలతోనే అంటూ ఆంధ్ర ప్రదేశ్ లో హేతువాద సిద్ధాంతానికి ఆద్యం పోసిన మహనీయుడు. నవ్య మానవ సమాజమే లక్ష్యంగా హేతువాదం మానవవాదం కలగలిపి బావ విప్లవద్యమానికి బాటలు వేసి. ప్రతి దానికి కారణాన్ని సాక్షాన్ని అన్వేషించి కారణమే జ్ఞానానికి మూలాం సత్య అన్వేషణే అసలైన జీవన మార్గమని బలమైన హేతువాదాన్ని నమ్మి ఆచరించి అనుసరించి శతాబ్ద కాలం పాటు అదే నమ్మకంతో జీవితాన్ని కొనసాగించిన మహనీయుడు మహానుభావుడు మానవతావాది హేతువాది రావిపూడి వెంకటాద్రి.

హేతువాద దీపం రావిపూడి వెంకటాద్రి

1922 ఫిబ్రవరి 9, నాగాండ్ల, ప్రకాశం జిల్లాలో జన్మించారు. తన విద్యను పూర్తి చేసిన తర్వాత సమాజంలోని మూఢత్వాన్ని మూర?త్వాన్ని తొలగించే ఉద్దేశంతో నిత్యము సమాజంలోని ప్రతి అంశాన్ని అన్వేషిస్తూ అధ్యయనం చేస్తూ హేతువాద సిద్ధాంతానికి ఆద్యం పోసి తన పరిశీలనలో "దేవుడు లేడు రాముడు అల్లా యేసు అంతా కల్పిత పాత్రలే"మరి దేవుడు లేకపోతే ఈ సృష్టి ఎలా మొదలైంది ఈ విశ్వాన్ని ఎవరు నడిపిస్తున్నారు ఈ శక్తి ఎక్కడ నుండి వచ్చింది అనే అన్వేషణలో తెలుగు నేలపై మానవ వాద విలువల కాగడాలను వెలిగించిన స్ఫూర్తి రాయపూడి వెంకటాద్రి. తన నమ్మిన సిద్ధాంతం కోసం నమ్ముకున్న ఆశయం కోసం నిత్య విద్యార్థుల అన్వేషిస్తూ మానవ జీవితాలలో మ్యాజిక్కులు అంటూ ఏమీ ఉండవు అన్ని లాజిక్కులే విభేదించటంలో వేదాంతం ఉండదు, సమాధానాలను వెతుక్కోవటమే ఉంటుందని హేతువాదానికి బలాన్ని చేకూర్చిన రావిపూడి వెంకటాద్రి . తను పుట్టి పెరిగిన నాదెండ్ల గ్రామానికి 1955వ సంవత్సరము నుండి 1995 వ సంవత్సరం వరకు 40 సంవత్సరాలు పాటు ఆ గ్రామానికి సర్పంచిగా సేవలందించారు. 1946వ సంవత్సరంలో తాను రచించిన తొలి పుస్తకం విశ్వ అన్వేషణతో తన రచన వ్యాసంగాన్ని మొదలుపెట్టి 1949వ సంవత్సరంలో జీవితమంటే ఏమిటి అనే పుస్తకాన్ని రచించారు ఇలా తన జీవితకాలం 100 సంవత్సరాలు 100 పుస్తకాలు రాసిన ఘనత రావిపూడి వెంకటాద్రి కి మాత్రమే చెందుతుంది. తన రచనలు, హేతువాదం, మానవతావాదం,మతం మూఢనమ్మకాలు, నా జీవిత యాత్ర. 1982వ సంవత్సరంలో రావిపూడి వెంకటాద్రి హేతువాద మాసపత్రికను ప్రారంభించారు. హేతువాద సంఘం వ్యవస్థాపకుడు,మానవవాద సంఘం అధ్యక్షుడు,భారతదేశంలో హేతువాద ఉద్యమ ప్రముఖ నాయకుడుగా రావిపూడి వెంకటాద్రి పేరుగాంచారు.రావిపూడి వెంకటాద్రి ఒక ప్రముఖ హేతువాది, మానవవాది, రచయిత. చిన్నప్పటి నుండే మూఢనమ్మకాలపై ప్రశ్నలు లేవనెత్తేవారు. వెంకటాద్రి హేతువాద ప్రచారంలో భాగంగా 1930లో బొంబాయిలో స్థాపించిన పురోహిత వ్యతిరేక సంఘం తరపున రీజన్ పత్రికను ప్రారంభించారు.1940లో హేతువాద ఉద్యమంలోకి ప్రవేశించి, హేతువాదం, మానవతావాదం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి తన జీవితాన్ని అంకితం చేశారు. 1962లో హైదరాబాదు నుండి రేష్నలిస్టు పత్రికను ఆవుల సాంబశివరావు ద్వారా 1971వ సంవత్సరంలో అత్తులూరి సూర్యనారాయణ ఫ్రీ తాట్ పత్రికను మద్రాస్ నుండి నడిపించారు. 1974లో ఎంవి రమణమూర్తి సారథ్యం లో వికాసం, 1976లో తోటకూర వెంకటేశ్వరరావు నేతృత్వంలో చార్వాక పత్రికను 1980లో నరసరావుపేట నుంచి హేతువాద దర్శిని అనే లిఖిత పత్రికను ప్రారంభించారు 1989 వరకు ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘానికి అధ్యక్షులుగా పనిచేసి 1988-1996 లో కవిరాజు త్రిపురనేని అవార్డును దక్కించుకున్నారు. 1992 సంవత్సరంలో తాపీ ధర్మారావు అవార్డును పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి అందుకున్నారు. రావిపూడి వెంకటాద్రి హేతువాదం అనేది మూఢనమ్మకాలకు, విశ్వాసాలకు వ్యతిరేకంగా ఒక శాస్త్రీయ దృక్పథం అని ప్రచారం చేశారు. మత

మేడారం మహా జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తాం

- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- మేడారంలో ప్రెస్ మీడియాతో సమన్వయ సమావేశం

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 08 (జనంసాక్షి): గిరిజన సాంప్రదాయాల ప్రకారం మేడారం మహా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం మేడారంలోని హరిత హోటల్ సమావేశ మందిరం లో మీడియా ప్రతినిధులతో " మీడియా ఇంటరాక్షన్ " కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర లో గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా రద్దీ ప్రాంతాలలో గిరిజన ప్రత్యేక పెయింటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. జాతరలో నిరంతరం పారిశుధ్య పనులు జరిగిన నాలుగువేల మంది పారిశుధ్య కార్మికులను అందుబాటులో ఉంచామని వీరితోపాటు ఐటిసి, సింగరేణి, సంస్థల ద్వారా ఏర్పాటుచేసిన ప్రత్యేక యంత్రాల ద్వారా కూడా పారిశుధ్య పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. యానిమల్ కంపోజ్ , టాయిలెట్ వేస్టేజ్ ప్రాసెసింగ్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జాతరలో వేస్టేజ్ గల్ఫర్స్ సంఖ్య పెంచామని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో 14 క్లస్టర్, 279 యూనిట్స్ ద్వారా 5,532 టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని నూతనంగా 230 కొత్త బోర్ వెల్స్ ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జంపన్న వాగు లోతట్టు ప్రాంతాలలో మరియు రద్దీ ప్రదేశాలలో గజ ఈతగాలను ఏర్పాటు చేశామని, జాతర సమయంలో 14 – 16 తేదీన లక్నవరం సరస్సు నుంచి నీటిని విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు వైద్యశాఖ నుంచి 30 ప్రత్యేక హెల్త్ క్యాంప్స్ అంబులెన్స్ ను ఏర్పాటు చేశామని , %ెజ% మహిళ సిబ్బందికి టికెట్ కౌంటర్స్ వద్ద ప్రత్యేక వసతి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని జాతరకు వచ్చే భక్తులకు 6000 బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

అనంతరం జిల్లా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జాతరలో 14 వేల మంది పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరలో ప్రత్యేక ప్రణాళికల ద్వారా ట్రాఫిక్ , క్రైమ్ , భక్తుల రద్దీ కంట్రోల్ చేయడం జరిగింది అన్నారు. వనదేవతలను తీసుకొచ్చే సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని రోప్ పార్టీ ద్వారా దేవతల ప్రతిష్టకు భంగం కలగకుండా క్రౌడ్ కంట్రోల్ చేయడానికి ప్రత్యేక టెక్నాలజీ ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. జాతరలో 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలిస్తామని, వీఐపీ , వీవీఐపీ ల దర్శనం వల్ల సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూస్తామని జాతరకు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిపేట్టి సంకీర్త్ , దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆధారాలను పరిశీలించి, నిజమైన ఉద్యమ కారులకు గుర్తింపు ఇవ్వాలని మంత్రి పొంగులేటి కి ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య వినతి పత్రం

ఖమ్మంజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) ఉద్యమ కారులను గుర్తించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన వారి అధ్యక్షతన కమిటీలు వేయించి, ఆధారాలను పరిశీలించి, నిజమైన ఉద్యమ కారులకు గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక నాయకులు మంత్రి పొంగులేటికి వినతి పత్రం సమర్పించి న్యాయం చేయవలసిందిగా కోరారు. ఈసందర్భంగా ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం ప్రపంచ చరిత్రలో ఒక శిలా శాసనం. ఈ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి బిడ్డా ఈ నేల తల్లి చనుబాల రుణం తీర్చుకునేందుకు నెత్తులు పగిలినా, నెత్తురు ఓడినా, తను ఓడకూడదు అనుకున్నారు. తమ ప్రాణాలను పూచిక పుల్లతో సమానంగా భావించి తన జీవితాన్ని, కుటుంబాల్ని, భవిష్యత్ను ఫణంగా పెట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిర్లు ఊదిన త్యాగధనులు ఉన్న గడ్డ ఇది. ఈ పోరాటంలో ఎందరో వీరులు నేలకు ఒరిగారు. ఈ ఉద్యమకారులు ఆశించింది తెలంగాణ బానిస సంకెళ్లు తెగి, స్వరాష్ట్ర సాధన సాధించడమనే ఒకే ఒక్క ఆకాంక్షతో ప్రాణాలను సమిధలు చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే తాము కోరుకున్న ఆశయాలు సిద్ధిస్తాయనే లక్ష్యంతో ప్రాణాలను తృణ ప్రాయంగా భావించి భవిష్యత్ తరాల కోసం నెత్తుటి దీపాలై వెలుగులు పంచారు. కానీ నయా నియంతల, కుట్రరాజకీయాల్లో, ఉద్యమ ముసుగులో దాగిన రాజ్యాధికార కాంక్షకుల దోపిడిలో వీరి ఉద్యమ త్యాగాలు కనమరుగు అయ్యాయి. ఈ కొత్త వెలుగుల నీడలో పోరాట యోధుల ఊసు మరుగయ్యింది. దశాబ్ధకాలం తరువాత తెలంగాణకు కొత్త వెలుగు వచ్చిందన్న ఆశ చిగురించింది. ప్రజలు కోరుకున్న తెలంగాణ సిద్ధించింది అన్న సంబరాలు తెలంగాణ ప్రజల గుండె చప్పుడై నినదిస్తున్నాయి. అదే క్రమంలో కొత్త ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు విషయంలో పెట్టిన నిబంధన పంటి కింద రాయిలా పరిణమించింది. ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డలు తమ చదువులు మానుకొని, ఉద్యోగాల ప్రయత్నాలు వదులుకొని, కంచెలు దాటి, బుల్లెట్లకు ఎదురు నిలబడి, పోరాడిన సందర్భం ప్రతి తెలంగాణ బిడ్డ మరవని జ్ఞాపకం. ఒక తెలంగాణ బిడ్డను మరో తెలంగాణ పోలీసు చేయి చేసుకోలేక తుపాకీతో కాల్చుకున్న అరుదైన ఉద్యమ చరిత్ర తెలంగాణది. ఇక్కడ కానిస్టేబుల్ క్రిష్ణయ్య పై ఏ ఎఫ్ ఐ ఆర్ లేదని ఉద్యమకారుడు కాదని అందామా.. అమరుడు అసలే కాదని ముద్ర వేద్దామా..? తెలంగాణ ఉద్యమాన్ని కళ్లారా చూసి చలించి తన ఉద్యోగానికి రాజీనామా చేసిన డీఎస్పీ నళినిది త్యాగం కాదందామా ? ఆమె ఉద్యమంలో భాగం కాదని నిరూపిద్దామా.. గౌరవనీయులైన పెద్దలకు మేము ఈ లేఖ ద్వారా తమకు ఒక ప్రధాన విషయాన్ని విన్నవించే ప్రయత్నం చేయదలిచాము. " తెలంగాణ ఉద్యమ కారుడు అంటే కచ్చితంగా కేసు నమోదై ఉండాలని, ఆరు హామీల్లో తెలంగాణ ఉద్యమ కారుడికి ఇచ్చే పథకాల విషయంలో కచ్చితంగా ఎఫ్.ఐ.ఆర్ నెంబర్ నమోదు చేయాలన్న నిబంధన ఉద్యమకారులను గుర్తించడంలో నిష్పాక్షికత కొరవడే అవకాశం ఉంది" అనే వాదన తెలంగాణ ఉద్యమ కారుల నుంచి వినిపిస్తోంది. గౌరవనీయులైన పెద్దలకు ఈ విషయంలో తెలంగాణ ఉద్యమకారుల పక్షాన ము విన్నవించే అంశం ఏమిటంటే... ఒక రాస్తారోకో లేదా ధర్నా జరిగే సందర్భంలో ఆయా ఉద్యమంలో లేదా, ఆయా పోరాటంలో ప్రధాన భూమిక పోషించే వారిని మాత్రమే అరెస్టు చేసి, కేసులు నమోదు చేస్తారే తప్ప ఉద్యమంలో పాల్గొన్న వారి అందరి పైనా కేసులు నమోదు చేయడం జరగదనేది పెద్దలకు తెలియంది కాదు. అదే క్రమంలో కేసీఆర్ నిరాహార దీక్ష సమయంలో ఖమ్మంలో సుమారు వందల మంది ఉద్యమకారులు రోడ్ల పై బైఠాయించారు, నిరసన తెలిపారు. అందులో కేవలం ఉ ద్యమకారులకు నాయకత్వం వహించే వారి పైనే కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. అరెస్టుల తరువాత ఆందోళన చేసిన వారిని ఉద్యమకారులు కాదని అనలేం. అదే విధంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ పిలుపుకు, ప్రొఫెసర్ కోదండరాం సార్ పిలుపుకు స్పందించి లక్షలాది మంది ఉద్యమకారులు సాగరహారం, మిలియన్ మార్చ్నను విజయవంతం చేశారు. వీళ్లందరూ లాఠీలను తట్టుకొని, కంచెలను దాటి లక్ష్యాన్నీ చేరాలన్న దీక్షతో వచ్చారు. ఈ మిలియన్ మార్చ్ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల పై ఎందరి పై ఎఫ్ ఐ ఆమ్లు ఆయ్యాయో ప్రభుత్వం చెప్పగలదా ? అయితే ఒక్కరోజో లేదా రెండు రోజులో తెలంగాణ నినాదం కోసం జై కొట్టిన వారి గురించి మేము ప్రస్తావించదలుచు కోలేదు. అలా చెబితే వలస వాదకులకు వత్తాసు పలికిన రాజకీయ శక్తులను మినహాయించి, తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ జై తెలంగాణ అని నిందించిన వాళ్లే. వాళ్లంతా ఉద్యమ కారులు అని గుర్తిలేం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, తిండీ నీళు మాని, ప్రధాన ఉద్యమ కారులకు వెన్నుదన్నుగా నిలిచి, వాళ్ల వెంట నడిచి నిలిచిన వాళ్లను మరవకూడదు. వాళ్లు లేని ఉద్యమం లేదు. వాళ్లను కాదని ప్రధాన ఉద్యమ కారులు పొందే ప్రయోజనాలు నిష్ప్రయోజనం. అందుకే తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక తరపున మేము ఒక ప్రతిపాదన చేసి తమ దృష్టికి తీసుకొస్తున్నాం. తెలంగాణ ఉద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించిన వారి వివరాలు ఆయా జిల్లాల్లో ఉ ద్యమ నేతలుగా ముందు నడిచిన వారి వద్ద ఉంటాయి. అంతే కాకుండా ఆయా ఉద్యమాల్లో పాల్గొన్న ఫోటోలు, వీడియోలు ప్రాతిపదికగా కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్నికల మెనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమ కారులను గుర్తిస్తామనే హామీ ఉద్యమకారులందరినీ కొత్త ప్రభుత్వ ఏర్పాటు వైపు నడిచేలే చేసింది. అదే క్రమంలో ప్రభుత్వం ఏర్పాడ్డాక ఉద్యమకారులుగా గుర్తింపు పొందాలంటే ఎఫ్.ఐ. ఆర్ నమోదై ఉ ండాలనే నిబంధన ఆలోచింపచేసేదే కాక ఆచరణీయమైనది కాదని ఉద్యమ కారులు సర్వత్రా చర్చించుకుంటున్న విషయం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడినారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస రావు, కోయ వెంకటరమణ తీగల రాము, తోట వెంకట నారాయణ అశోక్ సింగ్, గుంటుపల్లి వీరబాబు రామాంజ నేయులు, వడ్డే బోయిన వెంకటేశ్వర్లు, వడ్డెల్ల రాజేష్, తుడుం వీరబాబు, గడ్డం ఎల్లయ్య, కుర్రి ముత్తయ్య, కృష్ణమూర్తి, పి. లింగయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చౌకబియ్యంపై అజమాయిషీ ఏదీ?

సరిహద్దులు దాటుతున్న పట్టని అధికారులు

నిజామాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి): ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పట్టకుండా ఎన్ని చర్యలు చేపట్టినా ఆగడం లేదు. రూపాయికే కిలో బియ్యం రావడం, బహిరంగ మార్కెట్లో ధరలు పెరగడంతో ఈ బియ్యాన్ని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రూపాయి బియ్యం తినడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. ఇదే అదనుగా కొందరు ఈ బియ్యాన్ని సేకరించి దందా చేపట్టారు. చాలామంది తమకు వచ్చిన బియ్యాన్ని షాపుల వద్దే పదిరూపాయలకు చొప్పున అమ్మేసు కుంటున్నారు. రేషన్ డీలర్లు సైతం కార్డుదారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి అంతకంటే ఎక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముతున్నారు. జిల్లా నుంచి రేషన్ బియ్యం మహారాష్ట్ర ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా అవుతోంది. గిరిజన ప్రాంతాల్లో దుకాణదారులు బియ్యాన్ని తీసుకొని బదులుగా ఇతర నిత్యావసర వస్తువులను ఇస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు లారీల ద్వారా రేషన్ బియ్యం, ఇతర వస్తువులు సరఫరా చేస్తారు. ఈ బియ్యాన్ని పెద్ద ఎత్తున తరలించి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. బియ్యం పక్కదారి పడుతుండడంతో ప్రభుత్వం కఠిన చర్యలు ప్రారంభించినా ఎలాంటి ఫలితం కానరావడంలేదు. ఇటీవల చౌకధరల దుకాణాలను తనిఖీ చేస్తూ సరుకుల పంపిణీని, స్టాక్ నిల్వలను, రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా, మిల్లర్లు రైతుల నుంచి కొనుగోలు చేసిన పంటలు వివరాలను సేకరిస్తున్నారు. పంటల అక్రమ నిల్వలను సైతం పరిశీలిస్తారు. అక్రమ

రవాణా కాకుండా చర్యలు తీసుకుంటారు. దీంతో ప్రజా పంపిణీ దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకులు పక్కదారి పట్టే అవకాశాలు ఉండవు. ఎంఎల్ఎస్ పాయింట్లలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి బియ్యం సరఫరా చేసే వాహనాల్లో జీపీఎస్ పరికరాలను అమర్చారు. ఫలితంగా రేషన్ వస్తువులు సక్రమంగా దుకాణాలకు చేరే అవకాశాలున్నాయి. ఇకపోతే చౌక బియ్యం తీసుకుంటున్న కొంతమంది వినియోగిస్తుండగా, మరికొందరు అధిక ధరలకు అమ్ము కుంటున్నారు. పౌరసరఫరాల శాఖ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు సైతం రేషన్ దుకాణాలతో పాటు వివిధ ప్రాంతాల్లోని కిరాణ దుకాణా ల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాయి. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన దుకాణాదారులపై కేసులు నమోదు చేస్తున్నాయి. బియ్యం అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రేషన్ దుకాణంలో పంపిణీ చేసిన బియ్యం రీసైక్లింగ్ అయి సన్నబియ్యం రూపంలో అమ్మకాలు సాగిస్తున్నారు. పౌరసరఫరాలశాఖకు మిల్లర్లు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుండగా, వారు రైతుల వద్ద కొనుగోలు చేసిన బియ్యం వివరాలను సైతం ఎన్ఫోర్స్మెంట్ బృందం సేకరిస్తుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసే ఇతర వస్తువులు దుకాణాలకు చేరకుండా నిఘా ఉంచుతారు. పంటల అక్రమ నిల్వలపై సైతం వీరు గుర్తిస్తారు. వీరు ప్రతి నెలా ఇందుకు సంబంధిం చిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటారు. అయితే ఎవరెన్ని చర్యలు తీసుకున్నా స్మగ్లర్లు దందా వీడడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

శిబాలకృష్ణ అక్రమాస్తులపై ఇడి దృష్టి

రంగంలోకి ఐటి అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి): హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అక్రమాస్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాయి. ఈడీతోపాటు ఐటీ అధికారులు రంగంలోకి దిగనున్నారు. శివబాలకృష్ణ ఎఫ్ఐర్, రిమాండ్ రిపోర్టులను తమకు ఇవ్వాలని ఏసీబీకి ఈడీ లేఖ రాసింది. మనీలాండరింగ్ కోణంలో ఆయనను విచారించనుంది. మరోవైపు శివబాలకృష్ణ బినామీ ఆస్తులపై కూడా ఐటీ అధికారులు విచారణ చేపట్ట నున్నట్లు తెలుస్తున్నది. అధికారాన్ని ఉపయోగించుకుని భారీగా అక్రమాస్తులను కూడబెట్టిన శివబాలకృష్ణను ఏసీబీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏసీబీ కస్టడీ బుధవారంతో ముగిసింది. 8 రోజుల కస్టడీలో చేపట్టిన విచారణలో రూ.250 కోట్ల అక్రమాస్తులను గుర్తించారు. శివబాలకృష్ణ బంధువుల పేరిట 214 ఎకరరాల వ్యవసాయ భూములు రిజిస్టర్ అయినట్టు తేలిందని అధికారులు తెలిపారు. జనగామ జిల్లాలో 102, యాదాద్రి భువనగిరి జిల్లాలో 66, నాగర్కర్నూల్ జిల్లాలో 38, సిద్దిపేటలో 7 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు వెల్లడించారు. తెలంగాణలో 29, ఆంధ్రప్రదేశ్లోని విజయనగరం, విశాఖపట్నంలో 3 ఓపెన్ ఎ÷–లాట్లతోపాటు రూ.30.3 కోట్ల విలువైన 7 ఎ÷–లాట్లు, 3 విల్లాలను గుర్తించినట్టు తెలిపారు. బ్యాంకు లాకర్లో ఉన్న 18 తులాల బంగారం, ఓ పాస్బుక్ను జప్తు చేశామన్నారు. శివబాలకృష్ణ సోదరుడు శివనవీన్కుమార్ అరెస్టుతో మరో నలుగురు బినామీలను గుర్తించినట్టు చెప్పారు. శివనవీన్కుమార్ భార్య పేరిట ఉన్న ఆస్తులపై కూడా దర్యాప్తు జరుపుతున్నట్టు తెలిపారు. శివబాలకృష్ణ అక్రమాల వెనుక హెచ్ఎమ్డీఏ, మెట్రోరైల్ అధికారుల పాత్రపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

పులుల హత్య తరవాత అధికారుల అప్రమత్తం

- సమీప గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం
- అడవుల జోలిక ఇరాకుండా సూచలను

ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి): అడవుల సంరక్షణపై అధికారులు రంగంలోకి దిగి సమీప గ్రామస్థులను చైతన్యం చేస్తున్నారు. వారే రక్షకులగా ఉండాలని సూచిస్తున్నారు. ఇటీవల పులలపై విషప్రయోగం జరిగిన నేపథ్యంలో అలాంటి చర్యలకు పాల్పడకుండా హెచ్చరిస్తున్నారు. అడవిలో పోడు వ్యవసాయం, కలప స్మగ్లింగ్ కోసం విలువైన చెట్లను నరికివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవులను నరికివేస్తూ పోతే రాజస్థాన్ రాష్ట్రంలా చివరకి ఎడారులే మిగులుతాయన్నారు. అడవులను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. అడవుల్లో సంచరించే జంతువులను వేట పేరుతో చంపుతున్నారని, జంతువులు కూడా స్నేహ భావంతో మెదులుకుంటాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచిస్తున్నాచారు. అడవులను, అడవి జంతువులను సంరక్షిస్తేనే మానవాళికి మను గడ ఉంటుందని అన్నారు. అడవుల పరిస్థితి, ప్రభుత్వం చేపడతున్న చర్యలు, కలప స్మగ్లింగ్పై కొత్తగా వచ్చిన చట్టాలను గురించి డీఎఫ్వో వివరిం చారు. కలప స్మగ్లింగ్ను అరికట్టి అడవులను కాపాడు కునేందుకు కృషి చేస్తామన్నారు. ఇదే క్రమంలో జిల్లాలో కలప అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో ఆరు కొత్త చెక్పోస్టులను ఏర్పాటు చేసి సాయుధ పోలీసుల సహకారంతో అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీంతో కొన్ని రోజులుగా కలప రవాణాకు అడ్డుకట్ట పడినట్లయింది. కొన్ని సంవత్సరాలుగా చెట్లను నరికి వేస్తూ కలపస్మగ్లింగ్కు పాల్పడుతున్నారు. కొందరు సామిల్ వ్యాపారులకు స్థానికులు లారీలు, వ్యాన్లలో కలపను తరలిస్తున్నారు. దట్టమైన అడవులు ఉండగా వీటిలో విలువైన టేకు చెట్లు ఉన్నాయి. ఈ గ్రామాలకు చెందిన పలువురు కలప నరికివేత ప్రధాన వృత్తిగా ఎంచుకున్నారు. వీరిలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉంది. చదువుకోకపోడవడంతో పాటు వారి పిల్లలను సైతం చదివించడానికి ఇష్టపడడం లేదు. దీంతో పిల్లలు పెద్దయిన తర్వాత తమ కుటుంబ సభ్యులతో పాటు చెట్ల నరికివేతకు పాల్పడుతున్నారు. ఫలితంగా దట్టమైన అడవులు అంతరించి పోతున్నాయి. అడవులు అంతరించి పోకుండా అధికారులు అవసరమైన అన్ని చర్యలూ తీ సుకుంటున్నారు. ఇందులో భాగంగా అడవులకు సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు కలపను నరికివేయకుండా హెచ్చరికలు చేస్తున్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వ్యవసాయ, అటవీ, మైనార్టీ, విద్యాశాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యాక్రమాలు నిర్వహించనున్నారు. యువకులకు వృత్తి పరమైన శిక్షణ తాపీమేస్త్రీ, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, వెల్డింగ్, కుట్టుశిక్షణ లాంటి వాటిల్లో శిక్షణ ఇస్తారు. వైద్య ఆరోగ్యశాఖ వారితో పలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. వారికి వ్యవసాయపరంగా అవసరమైన సహాయ, సహకారాలు అందించనున్నారు. ఈ అవకాశాలన్ని వినియోగించు కోవాలని సూచిస్తున్నారు.

అడవుల రక్షణకు కఠిన చర్యలు

ద్విముఖ వ్యూహంతో అటవీశాఖ కృషి

పోలీసుల సహకారంతో స్మగ్లర్లకు చెక్

భద్రాద్రికొత్తగూడెం, ఫిబ్రవరి 8 (జనంసాక్షి): జిల్లాలో అటవీ భూములను ఆక్రమించే వారిని, అటవీ జంతువులను వేటాడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. అటవీ అధికారులు ఇందుకోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. ఓవైపు అడవుల రక్షణ మరోవైపు హరితహారంలో మొక్కలు నాటడం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోబోతున్నారు. ఇప్పటికే అడవులకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయగా సత్ఫలితాలు ఇస్తున్నాయి. అటవీ సంపదను దోచుకునే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోబోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో అటవీ సంపదను దోచుకునే వారిపై ఇకనుంచి సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. అటవీ భూముల ఆక్రమణ దారులపై చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖ, అటవీ శాఖ సమన్వయంతో పనిచేసే విధంగా ప్రణాళికను రూపొంది స్తున్నారు. ఇందు కోసం పోలీస్, అటవీశాఖలు సంయుక్తంతో పనిచేసి అటవీ సంపదను కాపాడాలన్న లక్ష్యంతో కార్యాచరణ సిద్ధం చేశారు. అటవీ, పోలీస్ శాఖలు సమ న్వయంతో జిల్లాలో అటవీ సంపదను కాపాడుకోవాలని అటవీ అధికారులు అన్నారు. అటవీ సంపద ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒక్కటైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ సంపద అక్రమార్కుల పాలు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ సంపదను కాపాడుకునేందుకు సమగ్ర కార్యాచరణ

ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న 20 చెక్పోస్టులతో పాటు అదనంగా ఆరు చెక్పోస్టుల ఏర్పాటునకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. కలప అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అడవుల రక్షణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో భారీగా మొక్కలను నాటడమే లక్ష్యంగా నిర్ణయించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టారు. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీ ఉంటే మొక్కలను సులువుగా ఆయా గ్రామాల్లో మొక్కలు నాటడంతో పాటు ప్రజలను అత్యధికంగా భాగస్వాములను చేయనున్నారు. నర్సరీలోనే ఆ పంచాయతీల్లో, మండలాల్లో మొక్కలు నాటేలా అధికారులు ప్రణాళికా రూపకల్పన చేశారు. ఇతర మండలాల నుంచి మొక్కలను తీసుకువచ్చి మొక్కలు నాటేలా కాకుండా ప్రతి గ్రామ పంచాయతీ ఖచ్చితంగా ఒక నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలను పెంచే బాధ్యతను అప్పగించారు. జిల్లాకు నిర్ధేశించిన మొక్కల లక్ష్యాన్ని నాటేందుకు కృషి చేస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేయడంతో విత్తనాల పంపిణీకి చర్యలు చేపడుతున్నారు. టేకు వృక్ష జాతి అంతరించిపోయే దశలో ఉండడం, గృహ, ఫర్నీచర్ అవసరాలతో పాటు, ఎక్కువ విలువ కలగడంతో టేకు మొక్కలు నాటేలా ప్రభుత్వం నిర్దేశించింది. ఎలాంటి వాతావరణంలోనైనా టేకు మొక్కలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందునే టేకు మొక్కలను పెంచనుంది. టేకు మొక్కలు మినహాయిస్తే మిగతా పూలమొక్కలు, పండ్ల మొక్కలను పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రధాన రోడ్ల వెంట నాటనున్నారు. టేకుతో పాటు వెదురు, దానిమ్మ, నిమ్మ, జామ, సీతాఫలం, బొప్పాయి, కర్జూరం, నిద్ర గన్నేరు, మల్బర్ వేప, గానుగ, వేప, కదంబ, గుల్మొహర్, మారేడు, స్పాంథోడియా, కరివేపాకు, గోరింట, ఉసిరి, చింత, రేగు, ఈత, నేరేడు తదితర మొక్కలు ఈ నర్సరీలో పెంచనున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
09 ఫిబ్రవరి 2024

రక్త దానం మానవత్వానికి ప్రతీక

మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ

తలసేమియా బాధితులకు రక్తదానం అభినందనీయం

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8(జనం సాక్షి):

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి రక్తదానం చేసేందుకు ముందుకు రావడం మానవత్వానికి ప్రతీక అని మోటివేషనల్ స్పీకర్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు బ్రదర్ షఫీ అన్నారు. హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ (ఆరోగ్యకరమైన జీవితం నా జన్మ హక్కు) సంస్థ జిల్లా ప్రతినిధి, ఎనజిక్, కెంగేన్ వాటర్ ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్ మొహమ్మద్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని శాలీఖాన్ వీధిలో సీపీఐ కార్యాలయం వద్ద తలసేమియా బాధితుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరానికి సంస్థ వ్యవస్థాపకుడు ప్రకాష్ శాస్త్రితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిత్యం రక్తం అవసరమయ్యే తలసేమియా బాధితుల కోసం రక్తదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. పుట్టుకతోనే ఈ వ్యాధి బారిన పడే వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా రెండు సార్లు రక్తం మార్పిడి చేయాల్సి వస్తుందన్నారు. ఇందు కోసం ఏర్పాటు చేసిన శిబిరంలో రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని అభినందించారు. ప్రజల్లో ఉన్న మానవత్వానికి ప్రతీక అన్నారు. హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ సంస్థ

వ్యవస్థాపకుడు ప్రకాష్ శాస్త్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిస్థితులపై తమ సంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. హైదరాబాదు నుంచి క్రమం క్రమంగా తమ కార్యక్రమాలను అన్ని జిల్లాలకు విస్తరిస్తున్నామన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యకరమైన ఆహారం, తాగు నీరు, వాతావరణం, ఫిజికల్ హెల్త్, మెంటల్ హెల్త్, సోషియల్, ఫ్యామిలి రిలేషన్షిప్స్ పై తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తలసేమియా భాదితుల కోసం జిల్లా కేంద్రంలో రక్తాదన శిబిరం ఏర్పాటు చేసిన సంస్థ జిల్లా ప్రతినిధి ఫక్రుద్దీన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అంతకు ముందు ప్రముఖ వైద్యులు నవీన్ కుమార్, చక్రధర్ రెడ్డిలు రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు తైలి శ్రీనివాసులు, సీపీఐ జిల్లా నాయకుడు ఆనంద్ జి, బీఆరెస్ నాయకుడు కరణ్ లాల్, అరబ్బీ పాఠశాల కార్యదర్శి సయ్యద్ రఫియొద్దీన్, సభ్యుడు యూసుఫ్, హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రతినిధి, ఎనజిక్, కెంగేన్ వాటర్ ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్ మొహమ్మద్ ఫక్రుద్దీన్, సభ్యులు అలి అహ్మద్, పాషా, అబుల్ ఖాసీం, మొహమ్మద్, వీణ, మొహమ్మద్ దర్వేష్, జాఫర్, రియాజ్, ఎం.డీ.రఫీ, మొహమ్మద్ ఆరిఫ్, అష్రఫ్, నిరంజన్, అన్వర్ అత్తారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు

అదనపు కలెక్టర్ మిట్టల్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ అన్నారు. గురువారం మరికల్ ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు పరిశీలన కంప్యూటర్ ఆన్లైన్ అడిగి తెలుసుకున్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాన్ని కూల్చి వేయాలి

టిడిపి డిమాండ్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

పేట పట్టణములోని శ్రీ సత్యసాయి కాలనీలో మున్సిపల్ పార్క్ పక్కన సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల గ్రౌండ్ కు వెళ్ళే రొడ్డును ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాన్ని వెంటనే కూల్చి వేయాలని టిడిపి సీనియర్ నాయకులు కే.ఓంప్రకాస్,వినయ మిత్ర యాదవ్, పట్టణ అధ్యక్షుడు జి.గోపాల్ యాదవ్ డిమాండ్ చేశారు.కాలేజీ మైదానానికి వెళ్ళే రొడ్డును ఆక్రమించి నిర్మాణం జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు పాలకులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.డిగ్రీ కళాశాల గ్రౌండ్ కు వెళ్ళే రొడ్డును ఆక్రమిస్తు అక్రమకట్టడం కడుతు గ్రౌండ్‌కు వెళ్ళే దారిని పూర్తిగా మూసివేసారన్నారు. దీనివల్ల గ్రౌండ్‌కు వెళ్ళాలంటే విద్యార్థులు, కాలనీవాసులు, ప్రజలు అంబేద్కర్ చౌకునుండి వెళ్లాల్సిన ఇబ్బందికర పరస్థితి గత కొన్ని సంవత్సరాలుగా వున్న ఈ రోడ్డు కబ్జాదారుల బారిన పడకుండా సంబంధిత అధికారులు, పాలకులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని యధావిధిగా రొడ్డును ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు ఆవిటీ వీరన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ భోగం, కార్యదర్శులు బలిజ వీరన్న, మంగలి గోపి, బన్నప్ప స్వామి, సత్యనారాయణ గౌడ్, బాలాజీ యాదవ్, చిన్న కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలరాజు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో గావ్ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడకుల బాలరాజు తెలిపారు. గౌవ్ చలో కార్యక్రమంలో భాగంగా గురువారం 47వ వార్డులో మొదటగా ఆయన వార్డులోని నిలకంఠ మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకొని బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలను కలసి వివరించారు. రాబోయే లోకసభ ఎన్నికల్లో బిజెపి చోటేసి ముచ్చటగా మూడవ సారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో 47వ వార్డు శక్తి కేంద్రం ఇన్ ఛార్జ్ దర్పల్లి హరికృష్ణ స్థానిక బిజెపి నాయకులు బోయ శ్రీను, దుర్గప్రసాద్,పుర్ర శేఖర్, ఆవుల నరసింహ, హరి ప్రసాద్, బాలకృష్ణ, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం భగవంతు రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా యం. భగవంతు రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్బిఐ సిఐగా విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట సిఐగా రావడం జరిగింది. ఇంతకుముందు నారాయణపేట సీఐగా ఉన్న రవి బాబు ఐజిపి ఆఫీసుకు బదిలీ అయ్యారు. నారాయణపేట నూతన సిఐగా పదవి బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ని పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు లేకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలని సూచించారు. అనంతరం నారాయణపేట సిఐ భగవంతు రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట ప్రజలకు అందుబాటులో ఉంటు శాంతి భద్రతలు పరిరక్షించడం జరుగుతుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని తెలిపారు. సర్కిల్ పరిధిలోని ప్రజలు సహకరించాలని సిఐ కోరారు.

చేసే అభివృద్ధి పనులు శాశ్వతంగా మిగిలిపోతాయి

చౌడేశ్వరి జాతర సందర్భంగా క్రికెట్ ఫైనల్ పోటీని ప్రారంభించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 08 (జనంసాక్షి)

చౌడేశ్వరి జాతర సందర్భంగా పెబ్బేర్ పి.జె.పి గ్రౌండ్ నందు హనుమాన్ అండ్ అజాద్ యూత్ ఆధ్వర్వంలో పెబ్బేర్ ప్రీమియర్ లీగ్14 క్రికెట్ ఫైనల్ పోటీని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించి, బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. నిర్వాహకులు, క్రీడాకారులు మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి ఎంతో కష్టపడి ఇరిగేషన్ శాఖ అధికారులుతో మాట్లాడి పెబ్బేర్ పట్టణానికి తలమానికంగా పి.జె.పి గ్రౌండ్ ఏర్పాటు చేశారు అని వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఛైర్మెన్, వైస్ చైర్మన్ కరుణశ్రీ, కర్రెస్వామి,మాజీ మార్కెట్ ఛైర్మెన్ గౌనీ.బుచ్చిరెడ్డి,సింగిల్ విండో ఛైర్మెన్ జగన్నాధం మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టి సాధించారని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.అర్ తో ప్రత్యేకంగా మాట్లాడి ఈ గ్రౌండ్ సాధించడం జరిగిందని అన్నారు. పదవులు శాశ్వతం కాదని మనం చేసే పనులే శాశ్వతంగా మిగిలిపోతాయి అని అన్నారు. ఈ గ్రౌండ్ అభివృద్ధి పరచే బాధ్యత మునిసిపల్ పాలకవర్గం తీసుకోవాలని అన్నారు.మీరు చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలకు నా తోడుపాటు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమములో వనం.రాములు యాదవ్, దిలీప్ రెడ్డికౌన్సిలర్స్ అక్కమ్మ, గుడిసె పద్మ, సుమతి, పార్వతమ్మ, ఎల్లారెడ్డి, రామకృష్ణ, నాయకులు రాజశేఖర్, గోల్డ్ బాలస్వామి, విశ్వనాథం, శంకర్ నాయుడు, మేకల ఎల్లయ్య, గుడిసె వేణు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

మక్తల్ ఫిబ్రవరి 08 (జనం సాక్షి)

వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ అన్నారు. గురువారం మక్తల్ తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిబంధనలు పాటించాలన్నారు. మక్తల్ నియోజకవర్గంలో డబలు ఓటర్లను గుర్తించి ముందు ఓటర్లు డేట్ అఫ్ బర్త్ చూడాలన్నారు. సమావేశంలో తాసిల్దార్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ పదేళ్ల పాలనలో సాధించిన విజయాలను ఇంటింటికి వివరించాలి

బిజెపి జిల్లా నాయకులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దిరాజు

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 08 (జనం సాక్షి)

మోదీ పదేళ్ల పాలనలో సాధించిన విజయాలను ఇంటింటికి వివరించాలని బిజెపి జిల్లా రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దిరాజు అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షుడు,కంద్రీయ తండ సర్పంచ్ ఎద్దుల దేవేందర్ అధ్యక్షతన గావ్ చలో అభియాన్(పల్లెకు పోదాం) యోజన మండల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి %ఽ% గావ్ చలో అభియాన్ జిల్లా కో కన్వీనర్ పెద్దిరాజు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వనపర్తి మండలంలో శుక్రవారం నాడు గావ్ చలో (పల్లెకు పోదాం) అభియాన్ ప్రారంభం కానున్నదని 26 గ్రామాల్లో జిల్లా,మండల నాయకులు 24 గంటలు ప్రవాసి కార్యకర్తగా వెల్లనున్నారని , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో సాధించిన విజయాలను గ్రామ నాయకులతో కలిసి ప్రజల్లోకి వెళ్లి 500 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని అయోధ్య రామ మందిర నిర్మాణం ప్రధాని మోది కృషితో పున ప్రతిష్ట జరిగిన విషయం, పాకిస్తాన్ టెర్రరిస్ట్ బాంబుదాడులతో అశాంతికి నిలువైన జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో శాంతి ప్రగతి స్థాపన, మరియు 150 పైగా ప్రపంచ దేశాలు పాల్గొన్న జీ 20 కూటమి సమావేశం జమ్మూ కాశ్మీర్లో విజయవంతంగా నిర్వహణ, చంద్రయాన్ 2 ఆదిత్య 1 మంగల్ యాన్, గగన్ యాన్ లాంటి అంతరిక్ష అద్భుతాలు, నారీశక్తి వంతం అభియాన్ పేరుతో మహిళా రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ, స్వచ్ఛభారత్ ద్వారా 11 కోట్ల టాయిలెట్ల నిర్మాణం, డిజిటల్ పేమెంట్లు కోవిడ్ నిర్వహణ యోగ ద్వారా ప్రపంచానికి ప్రేరణగా నిలిచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, పి.విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గావ్ చలో అభియాన్ జిల్లా కోకన్వీనర్ పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, జల్లి

నరసింహ, ఉపాధ్యక్షులు రాజేష్ శెట్టి, కాటమోని శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాకిటి సుదర్శన్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బాలరాజు, యువ మోర్చా అధ్యక్షులు అంజి, బూత్ కమిటీ అధ్యక్షులు చిలుక నవీన్ సాగర్ మేడమోని కుమార్, లక్ష్మారెడ్డి, శివ, జైపాల్ రెడ్డి, సాతర్ల మల్లేష్, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలరాజు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో గావ్ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడకుల బాలరాజు తెలిపారు. గౌవ్ చలో కార్యక్రమంలో భాగంగా గురువారం 47వ వార్డులో మొదటగా ఆయన వార్డులోని నిలకంఠ మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకొని బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలను కలసి వివరించారు. రాబోయే లోకసభ ఎన్నికల్లో బిజెపి చోటేసి ముచ్చటగా మూడవ సారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో 47వ వార్డు శక్తి కేంద్రం ఇన్ ఛార్జ్ దర్పల్లి హరికృష్ణ స్థానిక బిజెపి నాయకులు బోయ శ్రీను, దుర్గప్రసాద్,పుర్ర శేఖర్, ఆవుల నరసింహ, హరి ప్రసాద్, బాలకృష్ణ, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరి రావు

శివ్వంపేట ఫిబ్రవరి 8 జనం సాక్షి:

నవాబుపేట గ్రామ రైతులందరూ భూ, ధరణి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలంగాణ రైతు రక్షణ రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు పేర్కొన్నారు. గురువారం తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని నావబుపేట గ్రామంలో రైతు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గ్రామంలో 5 సర్వే నంబర్లలో 1453 ఎకరాల భూమికి పాత పాస్ బుక్కులు ఉన్నప్పటికి, ఎవ్వరికీ కొత్త పాసు బుక్కులు రాలేదని, మొత్తం విస్తీర్ణం 1453 ఎకరాల భూమి ఉండగా రెవెన్యూ అధికారులు సుమారు 2 వేల ఎకరాల వరకు పాత పాసు బుక్కులు ఇచ్చారని గ్రామ రైతుల ఆధీనంలోని భూమిలో ఉన్న భూమిలో వ్యవసాయం చేసుకుంటున్నామని, ఇప్పటికి కొత్త పాసు బుక్కులు రానందున గ్రామంలో ఒక్క రైతుకు కూడా రైతు బంధు రావడం లేదని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకల శ్రీహరి రావు దృష్టికి రైతులు వారి సమస్యలను తీసుకువచ్చారు. మా నావబుపేట గ్రామంలో 2003-04 నుంచి సర్వే నంబర్లు మారిన వని, భూ విస్తీర్ణం కూడా చాలా మందికి తక్కువగా రికార్డు అయినదని, అయినప్పటికీ అందరితో పాటు తమ సమస్య పరిష్కారం అవుతదని ఫిర్యాదులు చెయ్యలేదన్నారు. ఈ సమావేశానికి వచ్చిన రైతులందరూ, గ్రామంలోని మొత్తం భూమిని తిరిగి జాయింట్ సర్వే చేయించి ఎవ్వరూ ఆధీనంలో ఉన్న భూమిని వారికి హక్కు కల్పించినచో ఈ భూ సమస్య పరిష్కారమవుతాయని రైతులు తెలిపారు. ఈ సమావేశంలో రైతులు ఇచ్చిన ఆధారాలను త్వరలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి కమిటీకి అందజేసి తగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతామని తెలిపారు. ఈ సమావేశంలో రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు పి. యాదాగౌడ్, గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, మామిడి నర్సారెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కాసాల రాఘవేందర్ రెడ్డి, సర్పంచులు ఏనుగు విఠల్ రెడ్డి, కమ్మరి సత్యనారాయణ, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీని ప్రధాని చేయండి

దేశాన్ని కాపాడే సత్తా ఒక్క బిజెపి కే ఉంది

బీజేపీ రాష్ట్ర నాయకులు ఏపీ మిథున్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

దేశాన్ని కాపాడే సత్తా ఒక్క బిజెపి కే ఉందని ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకులు ఏపీ మిథున్ రెడ్డి ప్రజలను కోరారు. పార్టీ ఆదేశాల మేరకు గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం 16 వ వార్డు బోయపల్లిలో, వ్యవసాయ పొలాల దగ్గర పనిచేస్తున్న రైతులను కూలీలను నేరుగా కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దేశం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉంటుందని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చెప్పకుండా తామే చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటారని ఆయన అన్నారు . నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాకే ప్రపంచ దేశంలో భారత దేశానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, దేశం మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణావర్ధన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు రాచాల శ్రీధర్, అరవింద్, బోయపల్లి బీజేపీ నాయకులు మెకం ఆంజనేయులు, గోద శ్రీశైలం, పిట్ల రాములు, బుచ్చారెడ్డి, వడెన్న, బుచ్చన్న, చిన్న, ఛత్రపతి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం భగవంతు రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా యం. భగవంతు రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్బిఐ సిఐగా విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట సిఐగా రావడం జరిగింది. ఇంతకుముందు నారాయణపేట సీఐగా ఉన్న రవి బాబు ఐజిపి ఆఫీసుకు బదిలీ అయ్యారు. నారాయణపేట నూతన సిఐగా పదవి బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ని పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు లేకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలని సూచించారు. అనంతరం నారాయణపేట సిఐ భగవంతు రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట ప్రజలకు అందుబాటులో ఉంటు శాంతి భద్రతలు పరిరక్షించడం జరుగుతుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని తెలిపారు. సర్కిల్ పరిధిలోని ప్రజలు సహకరించాలని సిఐ కోరారు.

ప్రపంచ దేశాల చూపు భారత్ వైపు చూసేలా చేసిన ప్రధాని మోడీ

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు క్రిస్టియనాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

భారత్ తన శక్తిని చాటేలా అట్టహాసంగా జి 20 సమావేశాలు నిర్వహణ లాంటి అనేక విజయాలు ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో జరిగాయని, ప్రపంచ దేశాలు సైతం భారత్ వైపు చూసేలా చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని మహబూబ్ నగర్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు క్రిస్టియనాయక్ అన్నారు. గౌవ్ చలో కార్యక్రమంలో భాగంగా గురువారం మహబూబ్ నగర్ పట్టణంలోని 22వ వార్డు భగీరథ కాలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టియనాయక్ మాట్లాడుతూ ఇంటింటా మోడీ గ్యారెంటీ జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి విజయాలు అనే కరపత్రాన్ని పంపిణీ చేశారు . గత10 సంవత్సరాలుగా దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఆర్టికల్ 370 ఎత్తివేత, 500 సంవత్సరాల సమస్యను పరిష్కరించి అయోధ్యలో రామ మందిరం నిర్మించి, భారతదేశ హైందవుల కళా సహకారం చేసిన మహా నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు. చంద్రయాన్ టు, ఆదిత్య యల్ వన్, మంగలియన్, గగన్యన్ లాంటి

అంతరిక్ష అద్భుతాలు, నారి శక్తివంతం అంటూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన చారిత్రాత్మక బిల్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 11 కోట్ల టాయిలెట్ల నిర్మాణలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎస్ పాండురంగారెడ్డి, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ కే సతీష్ కుమార్ , శక్తి కేంద్ర ఇన్చార్జి రవీందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు డి హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హొంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

చనిపోయిన హొంగార్డ్ కుటుంబానికి 1,00,900/ రూ.ఆర్థిక సాయం చేసిన తోటి హొంగార్డు మిత్రులు జిల్లాలో హొంగార్డ్ సాయినాథ్ అనారోగ్య కారణాల వల్ల మరణించినాడు. అట్టి హొంగార్డ్ కుటుంబానికి జిల్లా పరిధిలో పని చేస్తున్న హొంగార్డ్స్ అందురు కలిసి తల కొంత అమౌంట్ తో 1,00,900/- (ఒక లక్ష తొమ్మిది

వందల) రూపాయలు సేకరించి కీర్తిశేషులు సాయినాథ్ హొమ్ గార్డ్ భార్య కవిత ఇద్దరు పిల్లలు దీపిక, నాని లకు అదనపు ఎస్పి నాగేంద్రుడు చేతుల మీదుగా జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్ బాబు, రవి పీసీ హొమ్ గార్డ్ మిత్రులు లయక్, శ్రీనివాసులు, దయాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు మేధోశక్తిని పెంపొందించుకోవాలి..

● శ్రీనివాస రామనుజాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.. ● జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): టెన్త్ విద్యార్థులు చదువుతో పాటు మేధోశక్తిని పెంపొందించుకోవాలని, కల్పన చావ్లా, శ్రీనివాస రామనుజాన్ని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను గురువారం కలెక్టర్ సందర్శించి, విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, ఇంగ్లీషు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత చదువులతోపాటు, నాలెడ్జ్ చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జిల్లాకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని అన్నారు. వచ్చే మార్చిలో 10వ తరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులు ఏ ఏ సబ్జెక్టులో వెనకబడి ఉన్నారో వారికి ఉపాధ్యాయులు ప్రత్యేక క్లాసులు నిర్వహించి, ఉత్తీర్ణత సాధించే విధంగా చొరవ తీసుకోవాలని అన్నారు. ఎన్ని డిగ్రీలు చేసినా, ఉన్నత చదువులు అభ్యసించినా, గణితం, సైన్స్, జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ ఈ నాలుగు అంశాలు ప్రతీ సబ్జెక్టులో ఉంటాయని, ఈ నాలుగు అంశాలలో పట్టుసాధిస్తే ప్రతి విజయం మీ వెంటే ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల మేదోశక్తిని పరీక్షించడానికి బోర్డుపై విద్యార్థులకు పాఠాలు బోధించారు ఈ కార్యక్రమంలో డిఈఓ రాంకుమార్, సెక్రోరియల్ ఆఫీసర్ కిషన్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.- ప్రజాపాలన దరఖాస్తులను

క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్లో పొందుపరచాలి..
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా..

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల పథకాల కోసం స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఆన్లైన్లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయం, రేగొండ తహశీల్దార్ కార్యాలయాల్లో అర్జీదారుల దరఖాస్తులను గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల ఆధార్, రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్ లను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి, ఆన్లైన్లో పొందుపరిచిన వివరాలు, ధరఖాస్తులో ఉన్న నెంబర్లను చెక్ చేసుకోవాలని,ఒక వేళ డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఒక నెంబర్ తప్పుగా నమోదు చేసినా, చాలా మంది ఆరు గ్యారెంటీల పథకాలకు అనర్హులుగా ఉండి పోతారని, కావున ఒక అప్లికేషన్ ఫారంను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. అర్జీదారులు తప్పుడు నివేదిక ఇచ్చినట్లైతే మొబైల్ ఫోన్ ద్వారా సరైన సమాచారాన్నిసేకరించాలని, లేని యెడల నేరుగా అర్జీదారుల ఇంటికి వెళ్లి సంక్షిప్తసమాచారాన్ని సేకరించాలనివారు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం, రేగొండ మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, ఎంపిడిఓలు అరుంధతి, సురేందర్ తహశీల్దార్లు, మురళీధర్, సత్యనారాయణ స్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బొడ్డుచింతలపల్లి పంచాయతీ అభివృద్ధి పనులు పరిశీలన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

వరంగల్ ప్రతినిధి: ఫిబ్రవరి 8 (జనంసాక్షి): వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని బొడ్డుచింతలపల్లి గ్రామ పంచాయతీను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను ఆమె పరిశీలించారు. గ్రామంలో నర్సరీ, పల్లెపకృతి వనం, క్రీమిటోరియం, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. 2024-25 గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను, నిర్వహిస్తున్న నర్సరీను పరిశీలించి త్వరితంగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఈ సందర్భంగా పరిశీలించారు.గ్రామంలో గల వైకుంఠధామం, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ప్రభుత్వ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లను కలెక్టర్ పరిశీలించారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామంలోని అన్ని ఇళ్లకు స్వచ్ఛ మంచినీరు

అందేలా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలని, మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మాండల ప్రత్యేక అధికారి , ఎంపిడిఓ, ఎంపిఓ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి మెడికల్ కాలేజీని కొండల్‌కు తరలిస్తారా

సిఎం రేంవత్ తీరుపై మాజీ ఎమ్మెల్యే సునీత ఆగ్రహం

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) ప్రపంచ ప్రఖ్యాతి పొందే విధంగా తెలంగాణను కేసీఆర్ అభివృద్ధి చేశారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. . రూ.1250 కోట్లతో యాదగిరిగుట్ట ఆలయాన్ని పునర్నిర్మించారు. గ్రీన్ ఆపిల్ సంస్థ కూడా యాదగిరిగుట్ట టెంపుల్‌కు అవార్డు ఇచ్చిందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆమె ఆలేరులో మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ మాట తీరు అందరికి ఆదర్శంగా ఉండాలి. రేవంత్ భాష పట్ల అందరూ అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్టకు మెడికల్ కాలేజీని మంజూరు చేసింది. ఎయిమ్స్ కారణంగా మొదట మెడికల్ కాలేజ్ ఇవ్వలేదని మొదట కేసీఆర్ చెప్పిండు. కొట్లాడి యాదగిరిగుట్టకు మెడికల్ కాలేజీ మంజూరు చేపించామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌తో హాస్పిటల్ శంకుస్థాపన చేయలేదన్నారు. అయితే యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీని సీఎం రేవంత్ రెడ్డి కొండంగల్ కు తరలించుకు తరలించుకుపోవడం సరైందా.? అని ప్రశ్నించారు. ఈ నెలాఖరు వరకు మెడికల్ కాలేజీ పై స్పష్టత ఇవ్వాలన్నారు. లేదంటే తదుపరి కార్యాచరణ తీసుకుంటాం. అవసరమైతే రిలే దీక్షలకు దిగుతామని హెచ్చరించారు.

సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు

అసెంబ్లీ సమావేశాలు 12 రోజులైనా నిర్వహించాలి: కడియం

హైదరాబాద్,ఫిబ్రవరి 8 (జనంసాక్షి): బడ్జెట్ ఆమోదించుకునే తొందరలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై చర్చించాలన్న శ్రద్ధ లేదని బీఏసీ సమావేశం ముగిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ సభలో ఓట్ ఆన్ అకౌంట్ బ్జడెట్ పెడుతున్నట్లు ప్రభుత్వం చెప్పిందని తెలిపారు. నాలుగు రోజులే సభ నిర్వహిస్తామన్నారు. కనీసం 12 రోజులైనా సభ నిర్వహించాలని కోరినట్లు పేర్కొన్నారు. అవసరమైతే 13న మరోసారి బీఏసీ నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పినట్లు తెలిపారు. త్వరగా బ్జడెట్ ఆమోదించాలని ప్రభుత్వం భావి

స్తోంది. ప్రజా సమస్యలు ప్రస్తావించే అవకాశం లేకుండా పోతుందని కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా రెచ్చిపోతున్నారని కడియం శ్రీహరి మండిపడ్డారు. కనీసం ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 420 హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నిస్తుందనే భయంతో సమావేశాలను త్వరగా ముగిస్తున్నారని కడియం పేర్కొన్నారు.

మద్యం, మాదక ద్రవ్యాల బాధితులు చికిత్స కేంద్రాన్నీ సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సిపి అంబర్ కిషోర్ ఝా

మత్తు పదార్థాల రహిత జిల్లాగా వరంగల్ జిల్లాను తీర్చిదిద్దుదాం ..

చికిత్స కేంద్రం ప్రారంభం..

వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 8 (జనం సాక్షి) మద్యం, మాదక ద్రవ్యాల బాధితుల చికిత్స కేంద్రాన్నీ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు.గురువారం దేశవ్యాప్తంగా 41 మద్యం, మాదక ద్రవ్యాల బాధితుల చికిత్స కేంద్రాలను కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మంత్రి డా. వీరేంద్రకుమార్ వర్చువల్ గా ప్రారంభించగా, ఎంజీఎంలోని కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ అంబరీష్ కిశోర్ ఝా, ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా మంత్రి , రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పంపిన సందేశాన్ని ఆసుపత్రి పర్యవేక్షకులు చంద్రశేఖర్ చదివి వినిపించారు.ఈ సందర్భంగా మహిళ, పురుషులకు వేర్వేరుగా చికిత్స అందించడానికి పది పడ కల చొప్పున వార్డు ఏర్పాటు చేసిన వార్డులను కలెక్టర్, సిపి లు ప్రారంభించి చికిత్స పొందుతున్న పేషెంట్స్ తో వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఎంజీఎం ఆసుపత్రిలో 50 బెడ్స్ తో మానసిక వైద్యశాల వార్డుతోపాటు మత్తు పదార్థాలకు బానిసలకు చికిత్సలు అందించడం జరుగుతున్నదని, డ్రగ్స్ ఆల్కహాల్ , టొబాకో బానిసలు సేవలుసద్వినియోగం చేసుకునేలా వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలన్నారు. ఈ కేంద్రంలో మద్యానికి, మాదక ద్రవ్యాలు(గంజాయి, డ్రగ్స్ నల్లమందు) లకు అలవాటుపడి బాని సలైన వారికి కౌన్సెలింగ్, చికిత్స అందిస్తా మన్నారు. అవసరమైన వారిని ఆసుపత్రిలో చేర్చుకొని చికిత్స. మందులు అందజేస్తామని పేర్కొన్నారు. ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.గత సంవత్సరం 210 మందికి ఈ వార్డులో చికిత్స అందించడం జరిగిందని, మత్తు పదార్థాలకు బానిసలైన చాలా కుటుంబాలు చికిత్సలు తీసుకోవడానికి ముందుకు రావడానికి సంకోచిస్తున్నారని దీనికి ప్రత్యామ్నాయంగా జిల్లా సంక్షేమ శాఖ మెప్మా సమన్వయంతో స్వయం సహాయక సంఘాల గ్రూపులసహకారంతో వారిలో అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ సహకారంతో మెడికల్ ,ఫారెస్ట్ ,పోలీస్ సమన్వయంతో అవగాహన కల్పించి వారికి చికిత్సలు అందించడంతో పాటు మత్తు పదార్థాలు సరఫరా కాకుండా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలు బానిసలైన వారు ముందుకు వచ్చిచికిత్స తీసుకొని ఉత్తమ పౌరులుగా బయటకు బయటకు వచ్చి సమాజంలో ఒక వ్యక్తిగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ గతంలో తాను ఎస్పీ గా పని చేసినప్పుడు ఇక్కడ గుడంబాకి సమస్య ఉండేదని, ఇప్పుడు యువత గంజాయికు బానిసలుగా మారుతున్నారని అన్నారు. మెడికల్, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేసి మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులు బాధితులకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకొంటామన్నారు.90% రోగాలు పొగాకు ఉత్పత్తులు వాడటం వల్ల వస్తున్నాయని హార్ట్ ఎటాక్ లివర్ డ్యామేజ్, నరాలు సంబంధించిన వ్యాధులున్నాయని,రైతులు గమనించి

పండించొద్దని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ పంపిన సందేశాన్ని ఎంజీఎం సూపరిండెంట్ ఆ చదివి వినిపించారు . ఎంజీఎం అభివృద్ధిని ముఖ్యంగా ఒక వరంగల్ బిడ్డగా నేనెప్పుడూ కోరుకుంటాను ఎంజీఎం నాకెప్పుడూ ప్రత్యేకము యువత ఎందరో నేడు ఈ వ్యసనాలకు బానిస కావడం వలన వారి కుటుంబాలు ఆగమవుతున్నాయి ఈ సమస్యలపై సరైన శిక్ష లభించడం ఎంతో అవసరం నా సొంత నిధుల నుండి కూడా నేను ఈ సౌకర్యానికి మరింత ఆర్థిక సహాయం అందిస్తాను ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోండి. ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని గత ప్రభుత్వం కెఎంసి మానసిక ఆరోగ్య విభాగానికి కేంద్రం అందించిన 12 కోట్ల నిధులను 2018 నుంచి విడుదల కాకుండా జాప్యం చేసి అభివృద్ధిని అడ్డుకుందని ఈ నిధులను విడుదల చేయడానికి ప్రయత్నం చేసి మానసిక ఆరోగ్య చికిత్స అభివృద్ధికి తోడ్పాటున అందిస్తామని మానసిక ఆరోగ్య విభాగాన్ని సందర్శిస్తానని మంత్రి అన్నారు. అనంతరం గంజాయి రహిత జిల్లాగా చేయుటకు తమవంతు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరిండెంట్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి శారద, మానసిక వైద్య నిపుణులు శ్రీనివాస్, కేఎంసి ప్రిన్సిపల్ మోహన్ దాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే పోలీసుల లక్ష్యం..

● అటవీ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్యం అందించేందుకే హెల్త్ క్యాంప్ ఏర్పాటు..
● ఈ ప్రాంత ప్రజలకు పోలీసులు అండగా ఉంటారు..
● మెగా హెల్త్ క్యాంపులో వెయ్యిమందికి ఉచిత పరీక్షలు..
● సక్సెస్ చేసిన ప్రజలకు అభినందనలు..
● జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పోలీ సులు ముందుకు సాగుతున్నారని, అటవీ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్యం అందించేందుకే మారుమూల ప్రాంతంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని, మున్ముందు కూడా మరిన్ని సేవలు అందించి ఈ ప్రాంత ప్రజలకు పోలీసులు అండగా ఉంటారని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో గురువారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా జిల్లాఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైందని, ప్రోగ్రాం విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. వైద్యశిబిరానికి జిల్లాలోని పలిమెల, మహాముత్తారం, భూపాలపల్లి, మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద రోగులు సుమారు వెయ్యి మంది రోగులు తరలివచ్చి పరీక్షలు చేయించుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. వ్యాధులతో బాధపడుతున్న ఆరు గొత్తికోయ గుంపులు, అటవీ ప్రాంత గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని తెలిపారు. అన్నింటి కన్నా మానవ మనుగడకు ఆరోగ్యమే మహాభాగ్యమ న్నారు. అందుకే పేదల అవసరాలను గుర్తించి, హైదరాబాద్ లోని మలక్ పేట యశోద ఆస్పత్రి సౌజన్యంతో, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సహకారంతో మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. మారుమూల ప్రాంత ప్రజల ఆరోగ్యం పట్ల పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. నిరుపేద రోగులు వైద్య శిబిరానికి తరలివచ్చి అన్ని రకాల పరీక్షలు చేయించుకున్నారని, వారికి మెడిసిన్స్ ఉచితంగా పంపిణీ చేసి, ఉచితంగా భోజన వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా చలి తీవ్రతను తట్టుకోవడానికి వంద మంది గుత్తి కోయలకు దుప్పట్లు పంపిణీ చేశామని, రాబోవురోజుల్లో గుత్తి కోయల అభ్యున్నతికి మరిన్ని కార్యక్రమాలు పోలీస్ డిపార్ట్మెంట్ తరపున చేపడతామని తెలిపారు. అటవీ ప్రాంత, గుత్తి కోయల కుటుంబాలకు అవసరమైన సాయం అందించాలని స్థానిక పోలీసులను కూడా ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ఖరే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ నరేష్ కుమార్, కాటారం డిఎస్పీ జి రామ్మోహన్ రెడ్డి, డిఎంహెచ్వో మధుసూధన్, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది, హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్స్ డాక్టర్స్ బృందం, ముత్తారం ఎంపీడీవో, జడ్పీటిసి, ఎంపీటీసీ, కాటారం, భూపాలపల్లి, మహాదేవ్ పూర్ సిఐలు అర్జున్ రావు, నరేష్ కుమార్, రాజేశ్వేర్ రావు, భూపాలపల్లి డాక్టర్లు కిరణ్, శ్రీనివాస్, కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిఎన్జీవోస్ వరంగల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 08 (జనంసాక్షి) వరంగల్ జిల్లా టీఎన్జీఎస్ భవన్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘ కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారిగా నిర్వహించిన సమావేశంలో వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ సంఘానికి వరుసగా మూడవసారి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ 70 సంవత్సరాల చరిత్ర గల టీఎన్జీవోస్ సంఘానికి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఉద్యోగులకు మరియు టీఎన్జీవోస్ కేంద్ర సంఘానికి కృతజ్ఞతలు తెలుపుతూ అపరిస్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అదేవిధంగా టిఎన్జీవోస్ సంఘం ఎల్లప్పుడూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో అండగా ఉంటుందని తెలిపారు.ఉద్యోగులు ప్రభుత్వం కు అండగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం లో ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గంలో జిల్లా అధ్యక్షులుగా గజ్జెల రామ్ కిషన్, కార్యదర్శులు గాజె వేణుగోపాల్, అసోసియేట్ అధ్యక్షులుగా హేమా నాయక్, కోశాధికారిగా పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులుగా ప్రమీలావతి, వంశీధర్ బాబు, జగదీశ్వర్, మురళీధర్ రెడ్డి, గద్దల రాజు, ఇంద్ర సేనారెడ్డి, దుర్గారావు, యకమ్మ, సంయుక్త కార్యదర్శులుగా చందర్ రావు, మధు, రమాదేవి, త్రివేణి, శ్రీ జ్యోతి, తిరుమల దేవి, శరత్ కుమార్, నూతన్

ప్రసాద్, కార్యనిర్వాహణ కార్యదర్శిగా రవీందర్, వంశీ, రామకృష్ణ, రజిత, ప్రచార కార్యదర్శిగా శెంకేసి రాజేష్, గంగాధర్, సత్యనారయణ, ప్రియాంక, స్పోర్ట్స్ సెక్రటరీగా గణేష్, కల్చరల్ సెక్రటరీగా సుశీల, ఆఫీస్ సెక్రటరీగా యూసుఫ్, కార్యవర్గ సభ్యులుగా సందీప్,సునీత నాయర్, రజనీకాంత్, అజర్, సత్యనారాయణ రావు, శివకుమార్, , నాగరాజు, మానస,చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవి, కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు హరికృష్ణ, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దాస్య నాయక్, సిటీ యూనిట్ అధ్యక్షులు వెలిశాల రాజు, ఎంజీఎం యూనిట్ అధ్యక్షులు రవికుమార్, మెడికల్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, రజనీకాంత్, సంగెం, నర్సంపేట, నెక్కొండ, వర్ధన్నపేట పేట యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు కిరణ్, సురేష్ రెడ్డి, శ్యామ్, దేవేందర్, హర్షవర్ధన్ రెడ్డి, కృష్ణ, సతీష్ , తదితర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయాలి

ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ భారతీ లక్ పతి నాయక్

నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 08,జనంసాక్షి.: గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఫోటో రోల్స్ 2024 పై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పారదర్శకమైన, ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. చనిపోయిన ఓటర్ వివరాలను కచ్చితమైన ధ్రువపత్రాలు పరిశీలించిన తర్వాతనే జాబితా నుండి తొలగించాలని, అదేవిధంగా బదిలీ అయిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల పనులు జరగాలని, ఎక్కడ ఎలాంటి అలసత్వం వహించరాదని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఓల పనితీరును పరిశీలించాలని, ఒకే ఇంటి నెంబరు పరిధిలో ఉండే ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు చేపట్టాలని అదేవిధంగా ఒకే ఇంటి నెంబర్ పై ఎక్కువమంది ఓటర్లు ఉన్నట్లయితే ఆయా ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండే బిఎల్ఓ బిఎల్ఎ లు పారదర్శకమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి సమన్వయంతో పని చేయాలని, ఒకే చోట ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లయితే వాటికి ఎంట్రీ, ఎగ్జిట్ వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓటరు స్లిప్పుల పంపిణీలో ఆలస్యం జరగకూడదని, ఏదైనా కారణం చేత ఓటర్ స్లిప్పులు ఓటరుకు చేరనట్లయితే ఆన్లైన్ ద్వారా వాటిని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నిర్మల్ కిశోర్ కుమార్, మంచిర్యాల బి. రాహుల్, ఉమ్మడి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి): స్థానిక వెంకటేశ్వర నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డయాగ్నోస్టిక్ హబ్ కి రోగుల నుండి పరీక్షల నిమిత్తం సేకరిస్తున్న రోజువారి శాంపిల్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్సిడి రిజిస్టర్ పరిశీలించి, ఎంత మందికి ఏ ఏ రకాల మందులు ఇస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఇడిడి వివరాలు కేంద్రంలో ప్రదర్శించాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. కుక్క, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఆర్ఐ

రైతు దగ్గర లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీకి పట్టుబడ్డ కొండమల్లేపల్లి ఆర్ఐ

కొండమల్లేపల్లి ఫిబ్రవరి 8 జనంసాక్షి : భూమి పట్టా మార్పిడి విషయంలో కొండమల్లేపల్లి మండల పరిధిలోని కేశ్యతండా గ్రామానికి చెందిన బాణావత్ లచ్చు అనే యువ రైతు వద్ద నుండి రూ.30వేలు లంచం తీసు కుంటూ గురువారం కొండమల్లేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న పల్లా శ్రీనివాస్ రెడ్డి దేవరకొండలోని డిండి ఎక్స్ రోడ్డు వద్ద ఏసిబి బృందానికి పట్టుబడినట్లు ఉమ్మడి నల్గొండ జిల్లా ఏసిబి డిఎస్పీ శ్రీనివాస్ రావు తెలిపారు ఏసిబి డిఎస్పి శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం బాణావత్ లచ్చు వారి పెద్దమ్మ పెదనాన్న మరణించడంతో వారి ఇద్దరి కుమార్తెల పూర్తి అంగీకారంతో కోల్ ముంతల్ పహాడ్ గ్రామ సర్వే నంబర్ 63/4లోని ఒక ఎకరం వారసత్వ పట్టా మార్పిడి లచ్చు తన పేరు మీదికి చేయమని ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి ని ఒక వారం రోజుల క్రితం అడగగా రూ.30వేలు డిమాండ్ చేశాడని అన్నారు రైతు లచ్చు ఏసిబి డిఎస్పికి ఫిర్యాదు చేయడంతో అన్ని సాక్షాదారాలతో గురువారం మధ్యాహ్నం దేవరకొండలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కొండమల్లేపల్లి తహశీల్దార్ కార్యాలయానికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఎవరయినా లంచం అడిగితే భయపడకుండా నిర్భయంగా ఏసీబీ అధికారులకు 9154388918, 9154388920, 9154388921 మరియు టోల్ ఫ్రీ 1064 నెంబర్ లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు వారితోపాటు ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ బి.వెంకటరావు బి.రామారావు హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అలనాటి జాఫర్ బావి..

పునరుద్ధరిస్తే ఎంతో మేలు

- రెడ్డి రాజుల కాలం నాటి ఈ బావి ఓ చారిత్రక అపురూపం
- 1969-70లో పట్టణాన్ని కరువు నుంచి కాపాడిన చరిత్ర



ఖమ్మం జిల్లా బ్యూరో (జనంసాక్షి) : శతాబ్దాల నాటి కట్టడం ఏదైనా ఇప్పుడు మనందరికీ అపురూపమే. అలనాటి చరిత్రను కళ్లకు కట్టే తార్కాణాలుగా వాటిని మనం అభివర్ణించుకుంటాం. అలాంటి ఓ పురాతన చరిత్రకు దర్పణమే ఖమ్మం ఖిల్లా. ఖమ్మం ఖిల్లా గురించి తెలియని వారుండరు. రెడ్డి రాజుల కాలం నాటి ఈ కట్టడం జిల్లా చరిత్రకే తలమానికం. అయితే ఆ ఖిల్లాలో నిర్మితమై ఉన్న 'జాఫర్ బావి' గురించి మాత్రం చాలా మందికి తెలియనే తెలియదు. వెయ్యి సం వత్సరాల చారిత్రక నేపథ్యం ఉన్న ఈ బావి గురించి ఒక్కసారి నెమరువేసుకుందాం..క్రీ.శ.950 సంవత్సరంలో రెడ్డి రాజుల పాలనా కాలంలో నిర్మితమైన శత్రుదుర్భేద్యమైన కట్టడమే ఖిల్లా. ఈ భారీ నిర్మాణాన్ని నాటి రాజులు ఆయుధ బాండాగారంగా ఉపయోగించేవారు. శత్రు దేశాలు అనూహ్యంగా దండెత్తినప్పుడు తక్షణమే ఖిల్లాలో ఉన్న ఆయుధాల ద్వారా శత్రువుల భరతం పట్టేందుకు అనువుగా ఈ కోట నిర్మాణం జరిగింది. అయితే ఇక్కడి ఆయుధ సంపత్తిని పరిరక్షించేందుకు కొన్ని సైనిక కుటుంబాలు ఖిల్లాలోనే నివసించేవి. వీరి నీటి అవసరాలను తీర్చేందుకు నిర్మితమైందే 'జాఫర్ బావి'.

ఏడు భాగాలుగా బావి..

నాటి రాజులు ఏడు భాగాలుగా ఈ బావి తవ్వకాన్ని చేపట్టారు. అంటే పైకి చూడటానికి ఒకే బావిలా కనిపించే ఈ బావిలో లోపల 7 విభాగాలుగా ఏర్పాటై ఉంటుందన్న మాట. మొత్తం బావిని రాతితోనే నిర్మించారు. బావిలోకి దిగడానికి ఏర్పాటు చేసిన మెట్లు కూడా పూర్తిగా రాతితోనే నిర్మించారు. అలనాడు ఖిల్లా ప్రాంతంలో నివసించే వందలాది కుటుంబాలకు ఈ బావి నీటి అవసరాన్ని తీర్చేదట. ఈ బావిలోపల ఓ పక్కగా 3 స్నానాల గదులు కూడా నిర్మితమై ఉండటం విశేషం. మహిళలు దుస్తులు మార్చుకోవడానికి వీలుగా ఈ గదులను నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు.

1950 నుంచి నీటి వినియోగం..

రాజుల కాలంలో నీటి అవసరాల కోసం తవ్విన ఈ బావి ఆ తర్వాత కాలంలో వినియోగానికి నోచుకోలేదు. 1950వ సంవత్సరం నుంచి ఈ బావి నీటిని కొద్దికొద్దిగా వినియోగంలోకి తెచ్చినట్లు ఆధారాలున్నాయి. ఆ రోజుల్లో చిన్న పిల్లలు తినేందుకు వాడే పంచదార చిలుకలను ఈ బావి నీటితోనే తయారు చేసేవారట. ఈ బావి నీటిని కాకుండా మరే నీటితో చిలుకలను తయారు చేసినా అవి విరిగిపోయేవని నాటి అనుభవాలను ఇప్పటి వృద్ధులు చెప్పుకుంటున్నారు. అంటే అంతటి శుద్ధ జలంగా ఈ బావి నీటికి పేరుందని చెబుతుంటారు.

ఏడాది కరువు తీర్చిన బావి..

1969-70 సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు తలెత్తి తీవ్రమైన కరువు కాటక పరిస్థితులు నెలకొన్నాయి. ఆ సమయంలో చుక్క నీరు దొరకడం గగనంగా మారింది. ఖమ్మంలో అప్పట్లో తవ్విన హర్కార బావి, పెవిలియన్ బావి(నేడు పెవిలియన్ గ్రౌండ్‌లో ఉన్నది), బోగకుంట బావి వంటి 12 బావులు చుక్క నీరు కూడా లేకుండా పూర్తిగా అడుగంటిపోయాయి. అయితే ఆ సమయంలో పుష్కలంగా నీటి నిల్వతో కళకళలాడిన బావి ఒక్క జాఫర్ బావి మాత్రమేనట. కాగా ప్రభుత్వం దృష్టిసారించి ఈ బావి నీటిని వినియోగంలోకి తెచ్చి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చాలని భావించిందట. అనుకున్నదే తడవుగా ఫైరింజిన్ల సాయంతో జాఫర్ బావి నీటిని తోడి మోరీల ద్వారా నీటిని మళ్లించారట. ప్రకాష్‌నగర్ వద్ద ఉన్న పంప్‌హౌస్‌కి నీటిని రప్పించి అక్కడి నుంచి ఇళ్లలోని నీటిని విడుదల చేసేవారట. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లోనూ ఈ బావిలో పుష్కలంగా నీటి ఊట ఉండటం విశేషమే మరి. రాత్రింబవళ్లు నీటిని తోడినా గంటల వ్యవధిలోనే తిరిగి నీటి నిల్వ పునరుద్ధరణ జరిగేదట. ఇలా వర్షాలు పడి మిగతా బావుల్లో నీటి నిల్వ పెరిగే వరకూ అంటే సుమారు ఓ ఏడాది కాలం పాటు పట్టణ ప్రజలకు ఈ బావినీరే ప్రాణాధారంగా ఉపయోగపడినట్లు నాటి అనుభవాలను స్వయంగా చవిచూసిన వారు చెబుతున్నారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి ప్రైవేట్ వ్యక్తులకు దండి

- కోట్లు పెట్టి కట్టినా నిరుపయోగంగా మధిర వెజ్..
- అండ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్..
- షాపులన్నీ ఖాళీ-ప్రైవేట్ స్థలంలో మార్కెట్ నిర్వహణ..
- పర్మిషన్ నిల్-అద్దెల మాత్రం ఫుల్..
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదుకోవాలని విజ్ఞప్తి..

మధిర ఆర్‌సి, ఫిబ్రవరి 8. (జనంసాక్షి): మధిర మున్సిపాలిటీలోని గత ప్రభుత్వంలో కోట్ల రూపాయలు వెచ్చించి వెజ్ అండ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ను నిర్మించారు. నిర్మాణం పూర్తయిన తర్వాత సంబంధిత వ్యాపారులకు సమీకృత మార్కెట్లో షాపులను కేటాయించారు. కానీ కొందరు సమీకృత మార్కెట్లో వ్యాపార లావాదేవీలు కొనసాగించకుండా సమీకృత మార్కెట్ నిర్మాణ సమయం లో తాత్కాలికంగా ప్రైవేట్ స్థలంలో ఏర్పాటుచేసిన మార్కెట్లో నే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. సమీకృత మార్కెట్లో ఇంకా ఖాళీగానే అనేక షాపులు ఉన్నాయి . వీటి నుండి రావాల్సిన ఆదాయం కనీసం కూడా ప్రభుత్వానికి రావడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో మున్సిపల్ , సంబంధిత శాఖలకు సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉండగా ప్రస్తుతం మధిరలో మరొక ప్రైవేట్ స్థలంలో ఎటువంటి అను మతులు లేకుండా మార్కెట్ నిర్వహించేందుకు షాపులకు సంబంధించిన వ్యక్తిని ప్రోత్సహిస్తున్నారు.సమీకృత మార్కెట్ నందు ఖాళీగా ఉన్న షాపులో వ్యాపార లావాదేవీలు కొనసాగించేందుకు చర్యలు చేపట్ట వలసిన అధికారులు నూతనంగా సిద్ధమైన ప్రైవేట్ మార్కెట్ను ప్రోత్సహి స్తున్నారని దీనివల్ల తమ జీవనాధారమైన కూరగాయల వ్యాపారం నష్టం కలిగి కుటుంబ పోషణ కూడా కష్టమవుతుందని ఈ విషయంలో డిప్యూటీ సీఎం మల్లీ భట్టి విక్రమార్క కలగజేసుకొని తమకు న్యాయం చేయవలసిందిగా వెజ్ అండ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ లో కూరగాయ వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు మొరపెట్టుకుంటున్నారు.

గ్యాస్ సిలిండర్ పథకం క్షేత్ర తనిఖీలపై కలెక్టర్ సమీక్ష

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 8(జనంసాక్షి): మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ పథకానికి లబ్ధిదారుల క్షేత్ర తనిఖీలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో గ్యాస్ సిలిండర్ పథకం క్షేత్ర తనిఖీలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం క్రింద రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ అందించేందుకు లబ్ధిదారుల క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో ఈ పథకం కొరకు 3 లక్షల 20 వేల 605 దరఖాస్తులు రాగా, ఒక లక్షా 70 వేల 655 రేషన్ కార్డ్ డాటాబేస్ తో మ్యాపింగ్ అయివున్నట్లు ఆయన తెలిపారు. మిగులు ఒక లక్షా 49 వేల 950 దరఖాస్తులపై క్షేత్ర తనిఖీలు చేయాలన్నారు. దరఖాస్తుల్లో గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుని నెంబరు పొందుపర్చని చోట వివరాలు సేకరించాలన్నారు. కుటుంబం యూనిట్ గా దరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో 34 మంది గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నట్లు, ప్రతి వినియోగదారుడు గ్యాస్ కనెక్షన్ ను ఆధార్ తో లింక్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి అట్టి విషయం నమోదు చేయాలన్నారు. లబ్ధిదారుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష లో జెడ్పి సిఇఓ అప్పారావు, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎస్పో అంకుర్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఎస్పో విమల్, డిస్ట్రిబ్యూటర్లు కిరణ్, మనోజ్, వాసు, నగేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోఆర్డినేషన్ మీటింగ్ అని ప్రెస్ మీట్ జర్నలిస్టుల అసంతృప్తి

స్థానిక జర్నలిస్టులకు ప్రియారిటీ ఇవ్వాలని డిమాండ్

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 08 (జనంసాక్షి): మేడారం మహా జాతర సందర్భంగా విధులు నిర్వర్తించే జర్నలిస్టులతో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసిన అధికారులు కేవలం ప్రెస్ మీట్ నిర్వహించి మమ అనిపించారు.తాడ్వాయి మండలం మేడారంలో నిర్వహించిన జర్నలిస్టుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ మరియు ఎస్పి కేవలం చేపట్టిన పనులు తెలపడంతో నివ్వెర పోవాల్సి వచ్చింది.ఉమ్మడి వరంగల్ జిల్లా మీడియా ప్రతినిధులకు మాత్రమే ప్రయారిటీ ఇవ్వడంతో ములుగు జిల్లా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ములుగు లో సీనియర్ జర్నలిస్టు తాము మేడారం కార్యక్రమాన్ని బైకాట్ చేస్తున్నామని డిపిఆర్వో రఫిక్ కు తేల్చి చెప్పారు. ములుగు జిల్లాలో జరిగే మేడారం జాతర పై తమకు ప్రయారిటీ ఇవ్వకుండా అవమాన పరిస్తున్నరని అన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులను డిపిఆర్వో సమన్వయ పరిచి మేడారం తీసుకెళ్లారు. అయితే జాతర పై సమన్వయ సమావేశానికి బదులు కలెక్టర్, ఎస్పి లు ప్రెస్ మీట్ పెట్టడంతో తమను ఎందుకు పిలిచారనీ అధికారులను ప్రశ్నించారు. ములుగు, తాడ్వాయి, ఏటూరునాగరం జర్నలిస్టులు కలెక్టర్ ప్రెస్ మీట్ కు హాజరు కాలేదు. జాతరలో స్థానిక జర్నలిస్టుల సమస్యలు పట్టించుకోకపోవడం సరికాదని సీనియర్ జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏటూరు నాగారం నుంచి వచ్చే జర్నలిస్టులకు వాహనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు సలహా మేరకు రేవంత్ నిర్ణయాలు

- టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డిని తప్పించాలి
- విద్యుత్ సంస్థలో ఆంధ్రా వారి నియామకాలు
- సింగరేణి ఉద్యోగాలపై తప్పుడు ప్రకటనలు
- తెలంగాణ తల్లి విగ్రహంపైనా తప్పుడు ఆరోపణలు
- మీడియా సమావేశంలో కవిత విమర్శలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి): గురువు చంద్రబాబు బాటలో శిష్యుడు సీఎం రేవంత్ రెడ్డి నడుస్తు న్నాడని.. ఆయనలో పచ్చ రక్తం ప్రవహిస్తోందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. టీఎస్పీఎస్సీ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డిని నియమించడంపై ఎమ్మెల్సీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డిని తప్పించాలని డిమాండ్ చేశారు. మహేందర్ రెడ్డిపై ఆరోపణల నేపథ్యంలో జ్యుడిషియల్ విచారణ జరిపించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో డీజీపీగా ఉన్న మహేందర్ రెడ్డిని అప్పుడు రేవంత్ రెడ్డి దూషించారన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి తక్షణమే తొలగించాలని కవిత డిమాండ్ చేశారు. ఆయనపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. ఈ విషయమై త్వరలో గవర్నర్‌ను కలుస్తామని తెలిపారు. మాజీ డీజీపీపై జ్యుడిషియల్ విచారణ జరపాలన్నారు. మహేందర్ రెడ్డిపై రేవంత్ రెడ్డి గతంలో దుర్భాషలాడారని గుర్తుచేశారు. టీఎస్‌పీఎస్సీలో ఆంధ్రా వ్యక్తిని సభ్యుడిగా నియమించారని ఆరోపించారు. రాజకీయ నేపథ్యం ఉన్న పాల్వాయి రజనిని మెంబర్‌గా ఎలా నియమిస్తారన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగా ఆంధ్రా వ్యక్తిని ఎలా నియమించారని ప్రశ్నించారు. వాళ్లు తెలంగాణ యువతకు ఏం న్యాయం చేస్తారని అడిగారు. రాజకీయాలకు సంబంధమున్న వారిని కమిషన్ సభ్యులుగా నియమించ బోమని సీఎం అన్నారన్నారు. విద్యుత్తు సంస్థలో ఆంధ్రా అధికారుల పెత్తనమేంటని అంటూ..ముగ్గురు ఆంధ్రా అధికారులను డైరెక్టర్లుగా నియమించారని, వారు తెలంగాణ ప్రయోజనాలు ఎందుకు కాపాడుతారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటుకు నోటు కేసును వాదించిన న్యాయవాదులను సీఎం అందలమెక్కించారన్నారు. సింగరేణి ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని మండిపడ్డారు. డిసెంబరు లోగా 2 లక్షల ఉద్యోగాలిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 60 ఉద్యోగాలనే నోటిఫై చేసిందని కవిత పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ అబద్దాలను వదలడం లేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రాష్ట్ర గీతం గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సీఎం రేవంత్ ఒక్కసారి కూడా చెయ్యెత్తి జై తెలంగాణ అనలేదని విమర్శించారు. సింగరేణి ఉద్యోగ మేళా సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యల నేపథ్యంలో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహం తనలా ఉందని సీఎం అంటున్నారని, తానూ తెలంగాణ ఆడబిడ్డనే కదా అని ప్రశ్నించారు. అయినా తెలంగాణ తల్లి విగ్రహం గురించి ముఖ్యమంత్రి మాట్లాడటం ఏంటన్నారు. రాష్ట్రంలో కరెంటు కోతలు మొదలయ్యాయని చెప్పారు. చంద్రబాబు డైరక్షన్‌లో తెలంగాణ ప్రభుత్వం నడుస్తున్నట్లుందని ఆరోపించారు. అర్హత లేని వ్యక్తులను సలహాదారులుగా నియమించారని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీకి ఏపీ అడ్వైజర్ ఎందుకని ప్రశ్నించారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టిందే కాంగ్రెస్ అని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలిచ్చామని చెప్పారు. జీఎం స్థాయిలో చేయాల్సిన పనిని సీఎం చేస్తున్నారని విమర్శించారు. కొత్తగా 400 ఉద్యోగాలు ఇచ్చినట్లు అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను తాము ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారని వెల్లడించారు.

రాజకీయ నాయకులపై పెట్టిన రౌడీషీట్లు ఎత్తివేయాలి

- ఆల్ ఇండియా యూనిటీ మహాసభలు జయప్రదం చేయండి
- కృష్ణా జలాల పేరిట తెలుగు వారి మధ్య విభేదాలు సృష్టించొద్దు
- సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర కార్యదర్శి రంగారావు

ఖమ్మంటౌన్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక దశాబ్దాలుగా ప్రజా జీవితంలో ఉన్న వామపక్ష విప్లవ, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులపై పోలీసులు అధికార పార్టీలు కలిసి అక్రమంగా బనాయించిన రౌడీ షీట్లను ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గురువారంనాడు ఎన్ఎస్పీ క్యాంపులో గల రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఎన్నికల నాడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ లతోపాటు ప్రజాస్వామ్యం ఏడో గ్యారెంటీగా అందిస్తామని హామీ ఇచ్చారని, ఆ ఇచ్చిన7వ హామీని ప్రభుత్వం ,పోలీసులు నిలబెట్టుకోవాలని ఆయన గుర్తు చేశారు. %జజూఅ ఎ్రీ ,జూవీ.జూ×% కాంగ్రెస్ తెలుగుదేశం టిఆర్ఎస్ సామాజిక సంఘాల తదితర సంస్థల అనేకమంది నాయకులపై రౌడీ సీట్లు ఓపెన్ చేసి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆయన అన్నారు .ఖమ్మం జిల్లాలో అసలైన రౌడీషీట్లు జనజీవన స్రవంతిలో ల్యాండ్ గ్రాఫింగ్ లిక్కర్ మాఫియా ఇసుక మాఫియా మట్టి మాఫియా సెటిల్మెంట్లు దందాలు చేస్తుండగా ప్రజా నాయకులు ,వృద్ధులు వికలాంగులపై కూడా రౌడీ సీట్లు ఓపెన్ చేసిన పోలీస్ స్టేషన్లకు జైలుకు తిప్పి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అనారోగ్యాలతో మంచానికి పరిమిత అయిన వారిపై కూడా నేటికీ రౌడీ షీట్లను కొనసాగిస్తున్నచరిత్ర ఖమ్మం జిల్లా పోలీసులుదని ఆయన దుయ్యబట్టారు.తెలుగు ప్రజల రాష్ట్రాలుగా విడిపోయిన సోదర భావంలో మెలుగుతున్నారని అలాంటి సోదర భావంతో మెలిగే తెలుగు ప్రజలపై కృష్ణా జలాల సమస్యతో రాజకీయ విభేదాలు సృష్టించేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నించడం తగదని ఆయన అన్నారు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తగాదా పెట్టాలని కేంద్ర దుర్నీతిని తెలుగు ప్రజలు తెలుగు ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు కృష్ణ రిజర్వాయర్ మేనేజ్మెంట్ బోర్డ్ కు ప్రాజెక్ట్ అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని తెలుగు రాష్ట్రాల జలవివాదాలు లేకుండా చూడాల్సిన కేంద్రమే వివాదాల పెంపుకు పన్నాగాని పన్నుతున్నారని దీని పట్ల తెలుగు ప్రజలు ప్రభుత్వాలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు విప్లవం కోసం ఫాసిస్ట్ ప్రమాదాన్ని ఎదుర్కోవటం కోసం దేశంలో 14 రాష్ట్రాలలో పనిచేస్తున్న మూడు విప్లవ పార్టీలు ఐక్యమై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గా ఆవిర్భవించాలని భావించాయని అందులో భాగంగా పార్టీ ఆల్ ఇండియా యూనిటీ మహాసభను మార్చి మూడు నాలుగు ఐదు తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఈ మహాసభలను 14 రాష్ట్రాల నుంచి అనేకమంది విప్లవ నాయకులు హాజరవుతారని మూడవ తారీఖు నాడు ప్రజా ప్రదర్శన పెవిలియన్ గ్రౌండ్లో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని నాలుగు ఐదు తేదీలలో భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రతినిధుల సభ ఉంటుందని ఆయన తెలియజేశారు ఈ యూనిటీ మహాసభలు జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు అన్ని రకాలుగా సహకరించాలని ఆయన సందర్భంగా కోరారు వీక్షణం ఎడిటర్ తెలంగాణ రచయిత వేణుగోపాలపై %అఖ% సోదాలు దాడులు చేయటం సరికాదని ఇప్పటికే తెలంగాణలో ఆదివాసీలను మావోయిస్టుల పేరిట అమాయకులను జైల్లో నిర్బంధించి బెల్లు రాకుండా పి.టి.వారట్లపై సంవత్సరాలగా జైల్లోనే కుక్కుతున్నారని ఈ వైఖరి విడనాడాలని %ూ% రంగారావు ప్రభుత్వాన్ని సూచించనచేశారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య జి రామయ్య ఆవుల అశోక్ సి వై పుల్లయ్య బందెల వెంకయ్య ఝాన్సీ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏడాది తర్వాతే హైదరాబాద్ మెట్రో రైల్ విక్రయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 **(జనంసాక్షి)** :: తమ హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఫైనాన్షియల్స్ మెరుగైన తర్వాత విక్రయిస్తామని లార్సన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టీ) చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ శంకర్‌రామన్ తెలిపారు.

ఒక అంగ్ల దినపత్రికతో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుపై ఆసక్తిగల కొనుగోలుదార్లు ఉన్నప్పటికీ, వారు మెట్రో ప్రస్తుత నగదు రాబడి ఆధారంగా విలువను ఆఫర్ చేస్తున్నారని, అది ఎల్ అండ్ టీ అంచనాలకు తగినట్టు లేదని వివరించారు. ఎల్ అండ్ టీ తన నాన్-కోర్ ఆస్తులైన హైదరాబాద్ మెట్రోను, పంజాబ్‌లోని నభా పవర్ ప్లాంట్‌ను 2021లో అమ్మకానికి పెట్టింది.

తగిన విలువ లభ్యంకాకపోవడంతో ప్రస్తుతం ప్రాజెక్టు బ్యాలన్స్ షీట్‌ను మెరుగుపర్చడంపై దృష్టినిలిపింది. ప్రయాణీకుల సంఖ్యను పెంచుకోవడం తదితర అంశాల కోసం ప్రణాళికల్ని అమలు చేస్తున్నామని, ఒక ఏడాది తర్వాత విక్రయానికి తగ్గరీతిలో ఫైనాన్షియల్స్ మెరుగుపడతాయని భావిస్తున్నామని సీఎఫ్‌వో తెలిపారు.

ఇప్పుడు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ద్వారా ప్రయాణించేవారి సంఖ్య రోజుకు 5 లక్షలు దాటింది. మరోవైపు ప్రాజెక్టుకు ఉన్న రుణ భారాన్ని తగ్గించేదిశగా కంపెనీకి తెలంగాణ ప్రభుత్వం రూ. 3,000 కోట్ల వడ్డీ రహిత రుణాన్ని ఇచ్చింది. రుణాన్ని తగ్గించుకునేందుకు ప్రాజెక్టులో భాగంగా ఉన్న 18.5 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంగల స్థలాల్ని నగదు చేయాలని ఎల్ అండ్ టీ భావిస్తున్నది. ఈ ప్రాజెక్టుకు ఉన్న అధిక రుణాన్ని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని శంకర్‌రామన్ చెప్పారు. రాబడులకు దీర్ఘకాలం వేచిచూస్తే సావరిన్ వెల్త్ ఫండ్స్, ఎల్ఐసీ, ఇతర బీమా కంపెనీలకు ఈ ప్రాజెక్టు గిట్టుబాటు అవుతుందని అన్నారు.

ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యథాతథం

- రెపోరేటును 6.5 శాతం వద్దే కొనసాగింపు
- ఆహార ధరల్లో అనిశ్చితి కారణంగా ద్రవ్యోల్బణం
- మోనిటరీ పాలసీ కమిటీ నిర్ణయాలను వెల్లడించిన శక్తికాంత్ దాస్

ముంబై,ఫిబ్రవరి8 (జనంసాక్షి) :
కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచింది. అంతా ఊహించినట్లుగానే రెపోరేటును 6.5 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించింది. మంగళవారం ప్రారంభమైన ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం వెల్లడించారు. భారత వృద్ధిరేటు చాలా మంది విశ్లేషకుల అంచనాలను మించి నమోదవుతోందని దాస్ తెలిపారు. దేశీయంగా ఆర్థిక కార్యకలాపాలు బలంగా ఉన్నాయన్నారు. ఆహార ధరల్లో అనిశ్చితి ప్రధాన ద్రవ్యోల్బణం పై ప్రభావం చూపుతోందని వివరించారు. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని లక్ష్యిత పరిధి అయిన నాలుగు శాతం లోపునకు తీసుకువచ్చే విషయంలో ఎలాంటి మార్పులేదన్నారు. 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి స్థిరంగా ఉంటుందని అంచనా వేశారు. వరుసగా 6వ సారి కీలకమైన రెపో రేటుని యథాతథంగా 6.50 శాతంగా కొనసాగించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో 'మోనిటరీ పాలసీ కమిటీ' నిర్ణయం తీసుకుంది. దీంతో గతేడాది ఏడాది ఏప్రిల్ నుంచి ఇదే రేటుని ఆర్బీఐ కొనసాగిస్తోంది. వృద్ధికి ఊతమివ్వడం, ద్రవ్యోల్బణం ఆర్బీఐ పరిధి దాటకుండా చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ చెప్పారు. రెపోరేటు విషయంలో సర్దుబాటు వైఖరిని పాటించాలని ఆరుగురు ఎంపీసీ సభ్యుల్లో ఐదుగురు అభిప్రాయ పడ్డారని చెప్పారు. ధరల పెరుగుదలను నిరంతరం పరిశీలించనున్నట్టు శక్తికాంత్ దాస్ చెప్పారు. కాగా 2024-25 మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించిన తర్వాత ఆర్బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక విధాన సమావేశం ఇదే కావడం గమనార్హం. డిసెంబరులో వినియోగదారుల ధరల సూచీ ద్రవ్యోల్బణం లేదా రిటైల్ ద్రవ్యోల్బణం 4 నెలల గరిష్ఠ స్థాయి 5.69 శాతంగా నమోదయ్యింది. పప్పులు, సుగంధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలతో సహా వివిధ ఆహార పదార్థాల ధరలు పెరుగుదల ఇందుకు ప్రధాన కారణమయ్యింది.

బ్యాంక్ నుంచి గృహరుణం సహా వివిధ రకాల లోన్‌లు తీసుకుని నెలనెలా ఇఎంఐ కడుతున్న రుణగ్రస్తులకు, కొత్తగా లోన్‌లు తీసుకోవాలని భావిస్తున్న వారి ఆశలపై ఆర్‌బీఐ నీళ్లు చల్లింది. గరిష్ఠ స్థాయిలో ఉన్న వడ్డీ రేట్లు దిగి వస్తాయోమే, ఇఎంఐ మొత్తం తగ్గుతుందేమోనని ఆశగా ఎదురు చూసిన ప్రజానీకానికి ఈసారి కూడా నిరాశ తప్పలేదు. అంతర్జాతీయంగా చూస్తే, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు కూడా వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయకుండా, పాత రేట్లనే కొనసాగిస్తున్నాయి. దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగున్నాయని, వృద్ధి రేటు అంచనాలను మించి నమోదవుతోందని శక్తికాంత దాస్ చెప్పారు. దీనిని ఈ ఏడాది మరింత తగ్గించడంపై దృష్టి సారిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో, రిటైల్ ద్రవ్యోల్బణం రేటును 5.4 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇది 4.5 శాతానికి తగ్గుతుందని కేంద్ర బ్యాంక్ లెక్కగట్టింది. దేశంలో జరుగుతున్న మొత్తం చెల్లింపుల్లో డిజిటల్ చెల్లింపుల వాటా క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత పెంచడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురావాలని యోచిస్తున్నట్లు దాస్ చెప్పారు. రిటైల్ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆఫ్‌లైన్‌లోనూ పని చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆహార ధరలపై ఒత్తిళ్లను ద్రవ్య పరపతి విధాన కమిటీ ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పర్యవేక్షిస్తుందని చెప్పారు. దేశ ఆర్థిక కార్యకలాపాల్లోని జోరు 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగుతుంది.పట్టణాల్లో వినిమయం బలంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ పుంజుకుంటోంది. 2024-25కు జీడీపీ వృద్ధిరేటు 7 శాతంగా అంచనా. భారత విదేశీ మారక నిల్వలు 622.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇకపై అన్ని రిటైల్, ఎంఎస్ఎంఈ రుణాలకు 'కీ ఫ్యాక్ట్ స్టేట్‌మెంట్' తప్పనిసరి. దీన్ని అమలు చేసేందుకు బ్యాంకులకు కొంత గడువు ఇవ్వనున్నారు. డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత పెంపొందించడానికి, అటువంటి లావాదేవీల ప్రామాణీకరణ కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురావాలని ప్రతిపాదన ఉంది. ఆఫ్‌లైన్‌లోనూ రిటైల్ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ పనిచేసేలా చర్యలు తీసుకోనున్నారు.

నెక్ గుడ్ల ధరలు	ఫామ్‌గేట్	డజన్
హైదరాబాద్	₹ 530	₹ 64
వరంగల్	₹ 532	₹ 64

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్
₹63,000 (24 క్యారెట్లు)
₹57,750 (22 క్యారెట్లు)
చెన్నై
₹58,300 (22 క్యారెట్లు)
₹47,250 (18 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹76,000

గడువు పెంచండి: పేటీఎం సీఈవో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో పేటీఎం వ్యవస్థాపక సీఈవో విజయ్ శేఖర్ శర్మ భేటీ అయ్యారు. మంగళవారమే ఈ సమావేశం జరిగినట్టు బుధవారం సంబంధిత వర్గాల ద్వారా తెలియ వచ్చింది. అయితే కేవలం 10 నిమిషాలపాటే ఇరువురు మాట్లాడుకున్నట్టు చెప్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) లేవనెత్తిన పలు సమస్యలు, సంస్థ ప్రస్తుత పరిస్థితి గురించి మంత్రికి ఈ సందర్భంగా శర్మ వివరించినట్టు సమాచారం.

75వేల మంది మహిళా డెవలపర్లకు నైపుణ్య శిక్షణ

మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకటన

బెంగళూరు,ఫిబ్రవరి8 (జనంసాక్షి) : ఈ ఏడాది చివరికి భారత్‌లో 75వేల మంది మహిళా డెవలపర్లకు నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకటించారు. భారత పర్యటనలో ఉన్న ఆయన గురువారం బెంగళూరులోని 'మైక్రోసాఫ్ట్ ఏఐ టూర్' నిర్వహించిన డెవలపర్ల సమావేశంలో పాల్గొన్నారు. కృత్రిమ మేధ ఆవిష్కరణను మరింత వేగవంతం చేయడంలో భారత డెవలపర్ల పాత్ర కీలకమని ఆయన తెలిపారు. ఈసందర్భంగా మైక్రోసాఫ్ట్ నిర్వహిస్తున్న 'కోడ్ విత్‌అవుట్ బ్యారియర్స్' ప్రోగ్రామ్ గురించి నాదెళ్ల కీలక ప్రకటన చేశారు. ఈ ప్రోగ్రామ్‌ను భారత్‌లోనూ చేపట్టాలని నిర్ణయించాం. దీనిద్వారా 2024 చివరికి 75వేల మంది మహిళా డెవలపర్లకు నైపుణ్యాల శిక్షణ ఇవ్వనున్నాం. ఈనెల నుంచే దీన్ని ఆరంభించనున్నాం. దీంతో మహిళా డెవలపర్లు, కోడర్లు, టెక్నికల్ రోల్స్‌లో పనిచేసే యువతులకు మరిన్ని నెట్‌వర్కింగ్ అవకాశాలు లభిస్తాయని ఆయన వెల్లడించారు. ఈ ప్రోగ్రామ్‌ను మైక్రోసాఫ్ట్ 2021లో తొమ్మిది ఆసియా-పసిఫిక్ దేశాల్లో ప్రారంభించింది. క్లౌడ్, ఏఐ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో లింగ అంతరాన్ని తగ్గించడం కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. తాజాగా దీన్ని భారత్‌కూ విస్తరిస్తున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. భారత్‌లో 2025 కల్లా 20 లక్షల మందికి కృత్రిమ మేధలో నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన ఇప్పటికే వెల్లడించిన విషయం తెలిసిందే. శక్తివంతమైన ఏఐ విస్తరణకు భారత్ - అమెరికా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

బైజూస్‌కు ఎన్‌సీఎల్‌టీ నోటీసులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ప్రముఖ ఎడ్-టెక్ కంపెనీ బైజూస్‌కు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) బుధవారం మరో నోటీసునిచ్చింది. ఈసారి ఫ్రాన్స్‌కు చెందిన టెలీపెర్ఫార్మెన్స్ బిజినెస్ సర్వీసెస్ సంస్థ దాఖలు చేసిన దివాలా పిటిషన్‌పై ఈ తాఖీదు బైజూస్‌కు వెళ్లింది.

రెండు వారాల్లోగా దీనిపై స్పందించాలంటూ ఈ కేసును వచ్చే నెల 11కు ఎన్‌సీఎల్‌టీ వాయిదా వేసింది. బైజూస్‌కు బిజినెస్ ప్రాసెస్ ఔట్‌సోర్సింగ్ (బీపీవో) సేవల్ని అందించామని, రూ.4 కోట్లకుపైగా బకాయి పడిందని, ఆ సొమ్ము ఇవ్వడం లేదని ఆరోపిస్తూ సదరు టెలీపెర్ఫార్మెన్స్ కంపెనీ ఈ దివాలా పిటిషన్ వేసింది.

ఇదిలావుంటే డిజిటల్ మార్కెటింగ్ సంస్థ సర్ఫర్ టెక్నాలజీస్.. బైజూస్‌పై దివాలా పిటిషన్‌ను ఎన్‌సీఎల్‌టీలో వేసిన సంగతి విదితమే. రూ.2.3 కోట్లు ఇవ్వాలని కోరుతూ ఎన్ఎసీఎల్‌టీని ఆశ్రయించింది. దీంతో మంగళవారం కూడా బైజూస్‌కు ఎన్‌సీఎల్‌టీ నోటీసునిచ్చింది. మరోవైపు బైజూస్‌కు టర్మ్ లోన్లిచ్చిన కొన్ని విదేశీ సంస్థలు సైతం ఎన్‌సీఎల్‌టీలో దివాలా పిటిషన్లు వేశాయి. ఇవన్నీ విచారణకు రావాల్సి ఉన్నాయి. మరోవైపు బీసీసీఐ కూడా రూ.158 కోట్ల కోసం ప్రత్యేకంగా దివాలా పిటిషన్‌ను దాఖలు చేసింది.

సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు

అసెంబ్లీ సమావేశాలు 12 రోజులైనా నిర్వహించాలి: కడియం

హైదరాబాద్,ఫిబ్రవరి8 (జనంసాక్షి) : బడ్జెట్ ఆమోదించుకునే తొందరలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై చర్చించాలన్న శ్రద్ధ లేదని బీఆర్ఎస్ సమావేశం ముగిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ సభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెడుతున్నట్లు ప్రభుత్వం చెప్పిందని తెలిపారు. నాలుగు రోజులే సభ నిర్వహిస్తామన్నారు. కనీసం 12 రోజులైనా సభ నిర్వహించాలని కోరినట్లు పేర్కొన్నారు. అవసరమైతే 13న మరోసారి బీఏసీ నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పినట్లు తెలిపారు. త్వరగా బడ్జెట్ ఆమోదించాలని ప్రభుత్వం భావిస్తోంది.

మయన్మార్‌తో రాకపోకలపై ఆంక్షలు

- స్వేచ్ఛాయుత రాకపోకల నిషేధం
- దేశ భద్రత దృష్ట్యా కేంద్రం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) :
పొరుగుదేశం మయన్మార్‌తో ఇక స్వేచ్ఛగా రాకపోకలు సాగబోవని కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. దేశ భద్రత, ఈశాన్య రాష్ట్రాల్లో జనాభా అంశం తదితర కారణాల దృష్ట్యా భారత్, మయన్మార్ మధ్య 'స్వేచ్ఛాయుత రాకపోకల విధానాన్ని' రద్దు చేయాలని హోంశాఖ నిర్ణయించింది. ఈ దిశగా చర్యలు మొదలుపెట్టాం. అందువల్ల తక్షణమే ఈ ఎఫ్ఎంఆర్‌ను నిలిపివేస్తున్నామని అమిత్ షా స్పష్టం చేశారు.మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొనడంతో అక్కడి నుంచి కొందరు సైనికులు సరిహద్దులను దాటి భారత్‌లోకి ప్రవేశించడం ఇటీవల కలకలం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన కేంద్రం సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం చేపట్టింది. ఈ క్రమంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరు దేశాల మధ్య యథేచ్ఛగా జరుగుతున్న రాకపోకలను నిలిపివేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాగురువారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా ప్రకటన చేశారు. సరిహద్దులను మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈశాన్య రాష్ట్రాలైన మిజోరం, మణిపుర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్‌లు మయన్మార్‌తో సరిహద్దును పంచుకుంటున్నాయి. ఇప్పటి వరకు సరిహద్దు నుంచి ఇరువైపులా 16 కిలోమీటర్ల వరకు ఎలాంటి వీసా లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగే వెసులుబాటు ఉంది. అయితే, ఇటీవల ఆ దేశం నుంచి భారత్‌లోకి అక్రమ చొరబాట్లు పెరిగాయి. దీంతో వీటిని అరకట్టేందుకు సరిహద్దులో 1,643 కిలోమీటర్ల పొడవునా కంచెను నిర్మించనున్నట్లు అమిత్ షా ఇటీవల వెల్లడించారు. ఇప్పటికే మణిపుర్‌లోని మోరేలో 10 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. హైబ్రిడ్ నిఘా వ్యవస్థద్వారా మణిపుర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో కిలోమీటరు చొప్పున ఫెన్సింగ్ ఏర్పాటుకు పైలట్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి.

మన్మోహన్ సేవలు నిరుపమానం

- ఆయన నిబద్ధత ఎంపిలకు ఆదర్శం
- రాజ్యసభలో ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) :
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యుల వీడ్కోలు సందర్భంగా ప్రధాని సభలో ప్రసంగించారు. మోదీ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ తన ఆరోగ్యం బాలేనప్పుడు కూడా వీల్ చైర్‌లో పనిచేశారని గుర్తు చేశారు. ఒకానొక సమయంలో ఓటింగ్ సందర్భంగా మన్మోహన్ వీల్ చైర్‌లో వచ్చి ఓటు వేశారని ఆ ఘటన వృత్తిపట్ల తనకున్న నిబద్ధతకు తార్కాణంగా నిలిచిందని పేర్కొన్నారు. పదవీ విరమణ చేయనున్న రాజ్యసభ సభ్యులకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఢిల్లీలోని తన నివాసంలో గురువారం వీడ్కోలు ఇవ్వనున్నారు. ఈమేరకు ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో రాజ్యసభ సభ్యులు గ్రూప్ ఫొటోలు దిగారు.

రాజ్యసభలో 56 మంది ఎంపీలు త్వరలో పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే గురువారం వారికి సభలో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీమాట్లాడుతూ మాజీ ప్రధాని, కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన ఎంపీలందరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ దేశానికి మన్మోహన్‌జీ చేసిన సేవ అపారం. సుదీర్ఘకాలం పాటు రాజ్యసభకు ఆయన అందించిన సహకారం, దేశాన్ని నడిపించిన తీరు ఎప్పటికీ గుర్తుంటుంది. రాజ్యసభలో ఇటీవల ఓ బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో ట్రెజరీ బెంచ్ గెలుస్తుందని తెలిసినప్పటికీ ఆయన వీల్‌చైర్‌లో వచ్చి ఓటు వేశారు. ఓ సభ్యుడిగా తన విధుల విషయంలో ఎంత బాధ్యతగా ఉన్నారనడానికి ఇదొక ఉదాహరణ. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఆయన చక్రాల కుర్చీలో ఉన్నా పనిచేశారు. ఎంపీలందరికీ ఆయన ఆదర్శం అని మోదీ ప్రశంసించారు. ఈ సందర్భంగా కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ విడుదల చేసిన 'బ్లాక్ పేపర్' గురించి మోదీ ప్రస్తావించారు. ఆ పత్రం మా ప్రభుత్వానికి దిష్టి చుక్క లాంటిదే. మాపై చెడు చూపు పడకుండా చేస్తుంది. ప్రతిపక్షాల చర్యను మేం స్వాగతిస్తున్నాం అని అన్నారు. తన పదేళ్ల పాలనపై కేంద్రంలోని అధికార భాజపా 'వైట్‌పేపర్'ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. దీనికి కౌంటర్‌గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే 'బ్లాక్ పేపర్'ను విడుదల చేశారు. నిరుద్యోగం, ధరల కట్టడి, రైతుల సమస్యలను తీర్చడంలో కేంద్రం విఫలమైందని హస్తం పార్టీ ఈ పత్రంలో ఆరోపించింది.

కోడికత్తి శ్రీనుకు ఊరట

- బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- బెయిల్ షరతలు విధిస్తూ ఆదేశాలు జారీ
- శ్రీనుకు బెయిల్ రావడం ఆనందాయకం
- టిడిపి నేత అచ్చన్నాయుడు

అమరావతి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) :
కోడికత్తి కేసులో నిందితుడిగా ఉన్న జనిపల్లి శ్రీనివాస్‌కు బెయిల్ లభించింది. అతడికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ.25వేల పూచీకత్తుతో రెండు ష్యూరిటీలు సమర్పించాలని.. ప్రతి ఆదివారం ముమ్మిడివరం పీఎస్‌లో హాజరుకావాలని స్పష్టం చేసింది. కేసు గురించి మీడియాతో మాట్లాడవద్దని శ్రీనివాస్‌ను ఆదేశించింది. 2018 అక్టోబర్ 25న విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్‌పై దాడి కేసులో శ్రీనివాస్‌ను పోలీసుల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. న్యాయస్థానం నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించాడు. దీనిపై కొద్దిరోజుల క్రితం ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా విచారణ పక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని.. దీంతో నిందితుడు జైల్లోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంతకాలం జైల్లో ఉండటం సరికాదని కోర్టుకు వివరించారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. ఇటీవల తీర్పును రిజర్వు చేసింది. తాజాగా శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఢిల్లీలో కోడికత్తి శ్రీను కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. గురువారం ఢిల్లీ ఏపీ భవన్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు కోడి కత్తి శ్రీను తల్లి, అన్న సుబ్బరాజు, టీడీపీ మైనార్టీ హక్కుల నాయకులు ధర్నా చేపట్టారు. జగన్ కోర్టుకు రావాలని... సాక్ష్యం చెప్పాలి అంటూ నినాదాలు చేశారు. కోడికత్తి కేసులో జగన్ నోరు విప్పాలని శ్రీను కుటుంబసభ్యులు డిమాండ్ చేసారు. ఏపీ లో దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు ఆపాలని నినాదాలు చేశారు. ప్రజలకు కోడికత్తి నిందితులు ఎవరు అనేది జగన్ చెప్పాలని శ్రీను కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. కాగా.. కోడికత్తి శ్రీనుకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. కోడికత్తి కేసులో నిందితుడు జనపల్లి శ్రీనివాసరావుకు ఏపీ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాలు మీడియాతో మాట్లాడొద్దని, ర్యాలీలు, సభల్లో పాల్గొనద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు తీర్పుపై దళిత, పౌర సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. విషం తెలుసుకున్న తల్లి, అన్న ఆనందం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లకు తమ కుమారుడికి ముక్తి లభించిందని తల్లి ఆనందం వ్యక్తం చేసింది.

కోడి కత్తి కేసులో జనపల్లి శ్రీనివాసరావుకు బెయిల్ రావటం అభినందనీ యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. దీనిపై స్పందించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓ దళిత బిడ్డ పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమానుషంగా వ్యవహరిం చారని, కోడి కత్తి కేసు ద్వారా జగన్ అబద్దాలతో లబ్ది పొంది సీఎం అయ్యారని విమర్శించారు. శ్రీనుకు న్యాయస్థానం బెయిల్ ఇవ్వటాన్ని తెలుగుదేశం స్వాగతిస్తోందని అచ్చెన్నాయుడు అన్నారు. కాగా ఎట్టకేలకు కోడికత్తి శ్రీనుకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది.

కోడికత్తి కేసులో నిందితుడు జనపల్లి శ్రీనివాసరావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాలు మీడియాతో మాట్లాడొద్దని, ర్యాలీలు, సభల్లో పాల్గొనవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు తీర్పుపై దళిత, పౌర సంఘా లు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. శ్రీను ఐదేళ్లుగా జైలులో మగ్గుతున్న విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి శ్రీను కుటుంబసభ్యులు అనేకమార్లు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నివాసానికి వెళ్లినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ క్రమంలో తనకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ జైలులోనే దీక్ష చేశాడు. ఆరోగ్యం క్షీణించడంతో అధికారులు జైలులోని అతనికి చికిత్సను అందించే ఏర్పాట్లు చేశారు. మరోవైపు కోడికత్తి శ్రీను తల్లి, సోదరుడు సైతం నిరాహార దీక్ష చేశారు. న్యాయం కోసం ఎంతగానో పోరాడారు. మొత్తానికి కోడికత్తి శ్రీనుకు ఈరోజు షరతులతో కూడిన బెయిల్ వచ్చింది.

జాతీయం అంతర్జాతీయం

వందేభారత్‌లో మంచినీటి ఆదా

ఇకనుంచి 500 ఎంఎల్ వాటర్ బాటిళ్ల సరఫరా

చెన్నై, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) :
వందే భారత్ రైళ్లలో ప్రయాణికులకు ఇకపై 500 మి.లీ వాటర్ బాటిళ్లు అందించనున్నట్టు రైల్వే బోర్డు అధికారులు తెలిపారు. ఈ రైలు ప్రయాణికులకు లీటరు రైల్ నీర్ బాటిల్‌ను ఉచితంగా అందిస్తుండగా, కొందరు ప్రయాణికులు సగం తాగిన బాటిళ్ల ను చెత్తకుండీలో పడేస్తున్నారు. నీరు వృథా కావడాన్ని అడ్డుకొనేలా ఇకపై అర లీటర్ బాటిళ్లు అందజేయాలని అన్ని మండల మేనేజర్లకు రైల్వే బోర్డు సర్క్యులర్ పంపింది. అవసరమైతే ఉచితంగా మరో బాటిల్ అందించాలని సూచించింది.

ఆటోలో అసెంబ్లీకి వచ్చిన పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి8 (జనంసాక్షి) :
తెలంగాణ అసెంబ్లీకి ఆటోలో వచ్చి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని ఆరోపణలు చేశారు. ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకొని, ఆటోలు కాలబెట్టుకోవాల్సిన పరిస్థితి ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇస్తానన్న 12 వేల రూపాయల ఆర్థిక సాయం వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేశారు. వీధిన పడ్డ ఆటో కార్మికులను ఆదుకోవాలన్నారు.

ఇండియా కూటమికి ఆప్ దెబ్బ

అసోంలో సొంతంగా అభ్యర్థుల ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) :
లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
09. 02. 2024

రేషన్ డీలర్ల ద్వారా భారత్ రైస్ పంపిణీ చేపించాలి

రేషన్ డీలర్ మండల అధ్యక్షుడు సుగురి నాగభూషణం.

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 (జనంసాక్షి): కేంద్ర ప్రభుత్వం మంగళవారం నుంచి భారత్ బియ్యాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలోని రేషన్ షాపుల డీలర్ల ద్వారా బియ్యాన్ని విక్రయించేందుకు తమకు కేటాయించాలని రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు సూగురి నాగభూషణం కోరారు. రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో కూడా పౌరసరఫరాల అధికారులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్ స్కీమ్ పేరుతో వివిధ దశల్లో రాష్ట్రాల్లో అమలు పరుస్తామని ప్రధాని మోడీ ఇటీవలే ప్రకటించారన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా బియ్యం, శనిగె పప్పు,గోధుమ పిండి,నూనె,చక్కర వంటి వస్తువులను అందిస్తామని చెప్పారని, ఒక పక్క కేంద్రం, మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎప్పటి నుంచి అమలు చేస్తారని లబ్ధిదారులు నిత్యం రేషన్ డీలర్లను ప్రశ్నిస్తున్నారన్నారు.

రేషన్ డీలర్ల విజ్ఞప్తి...

రేషన్ వస్తువులను కేంద్రం నేషనల్ కో ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్సీసీఎఫ్), నేషనల్ అగ్రిక్ల్చరల్ కోఆపరేటివ్, మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (నాఫెడ్), రాష్ట్ర పరిధిలోని సహకార సంస్థలు, కార్పొరేషన్లు, రాష్ట్ర హోం శాఖ సైన్యం, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్)కేంద్రీయ భండార్, సఫల్ కేంద్రాల ద్వారా కేంద్రం భారత్ రైస్ విక్రయిస్తోంది. కేంద్ర ప్రభుత్వ అవుట్ లెట్లు 1,200 మాత్రమే ఉన్నాయని,రాష్ట్రంలో 17,200 రేషన్ షాపులు ఉన్నాయని,రేషన్ షాపుల ద్వారా విక్రయించేందుకు అనుమతించాలని అయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఎండి మంజూర్ ను సన్మానించిన బేగంపేట పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ

రామగిరి(జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామం లో ముదిరాజ్ కుల పెద్దలు, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముదిరాజ్ ల కుల దైవం పెద్దమ్మ తల్లి ఆలయం మొదటి వార్షికోత్సవం కార్యక్రమంలో లొంక కేసారం తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సహాయం అందజేసినందుకుగాను ఎండి మంజూర్ కి వారు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ముదిరాజ్ కుల పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రసకందాయంలో వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక

క్యాంపుల్లో కౌన్సిలర్లు
విప్ జారీ చేసిన బీఆర్ఎస్
విప్ జారీకి సిద్ధమైన బీజేపీ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 (జనంసాక్షి): వేములవాడ మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ ఎన్నిక రసకందాయంగా మారింది. మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో ఈనెల 12 న ప్రత్యేక సమావేశం నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వైస్ చైర్మన్ పదవి దక్కించుకోవడానికి టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయి.ఇదే క్రమంలో పార్టీ కౌన్సిలర్లు చేయి దాటకుండా ఉండడానికి బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన కౌన్సిలర్లకు ఆ పార్టీ విప్ జారీ చేసింది. ఇదే క్రమంలో భాజాపా నుండి గెలిచిన కౌన్సిలర్ కూడా ఆ పార్టీ విప్ జారికి రంగం సిద్ధమైంది. మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుంచి 17 మంది కౌన్సిలర్లు ఎన్నికయ్యారు. భాజపా పార్టీ నుండి ఆరుగురు కౌన్సిలర్లు, నలుగురు కౌన్సిలర్ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా, ఒకరు కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గెలుపొందారు. అప్పుడు మెజార్టీ స్థానం ఉన్న బిఆర్ఎస్ పార్టీ

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కైవసం చేసుకున్నారు. ప్రస్తుతం ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొంతమంది కౌన్సిలర్లు వివిధ పార్టీలోకి మారారు. ఇదే క్రమంలో వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి బిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన మధు రాజేందర్ తన వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో నెల 12 న వైస్ చైర్మన్ పదవికి ఎన్నిక నిర్వహిస్తున్నారు.బిఆర్ఎస్ నుంచి గెలిచిన కౌన్సిలర్ బింగి మహేష్ ఇటీవల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుండి వైస్



ANNEXURE – III
PARTY WHIP

I, Thota Agaiah appointed as Whip of Bharat Rashtra Samithi Party for Elections for casual Vacancy in the office of the Vice - Chairperson of Vemulawada Municipality of Rajanna Sircilla District, hereby direct that the elected members of the Municipality belonging to Bharat Rashtra Samithi Party shall be present in the Special Meeting to be held on 12.02.2024 by the time specified and vote in favor of Sri. Maram Kumar, the present Municipal 4th Ward Councilor of Vemulawada Municipality.

Date: 08.02.2024
Place: YANDALAWADA
To
BINGI MAHESH

Signature: THOTA AGAIAH
President
Bharat Rashtra Samithi
Rajanna Sircilla District,
Telangana State,
Bypass Road Sircilla-505 301.

చైర్మన్ పదవి ఆశిస్తున్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ మారం కుమార్ ఆ పార్టీ నుండి వైస్ చైర్మన్ పోటీలో ఉన్నారు. మారం కుమార్ కొంతమంది కౌన్సిలర్లతో క్యాంప్ ఏర్పాటు చేయగా బింగి మహేష్ ఇక్కడ ఉన్న కౌన్సిలర్లతో మంతనాలు జరుపుతూ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాడు. బిఆర్ఎస్ పార్టీ ఒక అడుగు ముందుకేసి పార్టీ గుర్తుపై గెలిచిన కౌన్సిలర్లకు విప్ జారీ చేయడంతో, భాజపా కూడా అదే తరహాలో వారి పార్టీ నుండి గెలిచిన కౌన్సిలర్లకు విప్ జారీ చేసేందుకు రంగం సిద్ధమవుతున్నారు. కా గా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి ఒక్కరు, బిజెపి పార్టీ నుంచి బిఆర్ఎస్ లోకి ఇద్దరు, కాంగ్రెస్ లోకి ఒక్క కౌన్సిలర్ చేరి ఉన్నారు.ఈనెల 12 న జర గనున్న ఎన్నికల్లో విప్ ఎంత మేరకు పనిచేస్తుందో, వైస్ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే...

ఆటో డ్రైవర్ల సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తా

ఆటోలో అసెంబ్లీకి వెళ్ళి మద్దతు తెలిపిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్(జనంసాక్షి): ఆటో డ్రైవర్ల సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తానని, బీఆర్ ఎస్ పార్టీ అండ ఆటో కార్మికులకు ఉంటుందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశికెడ్డి ఆటోలో అసెంబ్లీకి వెళ్ళి ఆటో డ్రైవర్లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో దారులకు గురించి ఆలోచించకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడంతో కొన్ని లక్షల మంది ఆటో డ్రైవర్ల కుటు 0బాలు రోడ్డున పడ్డాయని, వీరికి బీఆర్ఎస్ పార్టీ తప్పక అండగా ఉంటుందని అన్నారు. కరీంనగర్లోని బుర్ర కరుణాకర్ అనే ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకోవడం హృదయాన్ని కలిచివేసిందని, తాను ఆటోలో వస్తున్నప్పుడు ఉచిత ప్రయాణం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్వయంగా డ్రైవర్లే తనతో చెప్పారని ఆయన తెలిపారు. కుటుంబ పోషణ కూడా చాలా ఇబ్బందిగా ఉందని తన దృష్టికి తీసుకువచినట్లు తెలిపారు. ఆటో దారులకు మద్దతుగా అసెంబ్లీకి వచ్చిన

తర్వాత కూడా ఆటోని అసెంబ్లీకి అనుమతించలేదని, ఆటో వారిపై ప్రభుత్వానికి ఇంత చిన్నచూపు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఆటో డ్రైవర్లు కూడా ఓటు వేస్తేనే ఈ ప్రభుత్వం ఏర్పడింది అనే విషయాన్ని మర్చిపోవద్దని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 21 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యపై దృష్టి రె పెట్టాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవరులు ఎవరూ కూడా అధైర్య పడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు.

కళాగురువు అవార్డు అందుకున్న కనకం రమణయ్య..

గోదావరిఖని(జనంసాక్షి): సింగరేణి ఓసీపీ త్రీ లో ఫిట్టర్ గా పనిచేస్తున్న కనకం రమణయ్య ఇటీవల బిట్టు బిట్టు డాన్స్ అకాడమి దేవా కళాబృందం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పురస్కారాల కార్యక్రమంలో రమణయ్యను కళా గురు వు అవార్డుతో ఘనంగా సత్క రించినారు .అవార్డును ధూమ్ ధామ్ కళాకా రులు అంతడుపుల నాగరాజు, ఆట మల్లేష్ సంస్థ అధ్యక్షులు పులిపాక దేవేందర్ చేతుల మీదుగా రమణయ్యకు అవార్డును అందించారు.రమణయ్య అవార్డు రావడం పట్ల కనకం రమణయ్య కు కాసిపాక రాజమౌళి, మాధురి శ్రీనివాస్,బీరుక లక్ష్మణ్, నాగుల శ్రీనివాస్ ,అంజలి సిరిపురం శ్రీనివాస్ , సోగాల వెంకటి ,మేకప్ అంజిబాబు ,సలిగంటి సంపత్ ,జాన్ సామ్యూల్ ,ఆర్య లక్ష్మి కళ శుభాకాంక్షలు తెలిపారు.

గ్రాండ్ఫినాలేకు ఎంపికైన పారమిత విద్యార్థిని

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 08 (జనంసాక్షి): స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శుభశ్రీ సాహు తన శాస్త్రీయ ఆవిష్కరణలకు గాను వివో ఇగ్నైట్ టెక్నాలజ, ఇన్నోవేషన్ గ్రాండ్ ఫినాలేకు ఎంపికైంది. మొదట ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 20,000 మంది విద్యార్థులు వారి ఆలోచనలతో పాల్గొనగా రెండవ దశకు 200 ఉత్తమ ఆలోచనలు ఎంపిక చేయబడ్డాయి. ఈ 200 ఆలోచనల నుండి 25 ఉత్తమ ఆలోచనలు మూడవ దశ కు ఎంపిక చేయబడ్డాయి. మూడవదశ కు ఎంపికైన 25 ఉత్తమ ఆలోచనల నుండి 10 ఉత్తమ ఆలోచనలు వివో ఇగ్నైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డు గ్రాండ్ ఫినాలే కు ఎంపిక చేయబడ్డారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. వివో ఇగ్నైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డ్స్ 2023 గ్రాండ్ ఫినాలేను వివో గ్లోబల్ స్మార్ట్ఫోన్ బ్రాండ్ ఎన్.సి.ఇ.ఆర్.టి ? సి.ఐ.ఇ.టి , ఐ-హబ్ దివ్యసంపర్క్ ఇన్నోవేషన్ సెంటర్, ఐ.ఐ.టి రూర్కీ, ఉత్తరాఖండ్ల సహకారంతో 10 ఫిబ్రవరి 2024 న న్యూఢిల్లీలోని వసంత్ కుంజ్ లో నిర్వహిస్తోంది. ఈ ఈవెంట్ సందర్భంగా, టాప్ 10 నేషనల్ ఫైనలిస్ట్లు తమ ప్రాజెక్ట్లను ప్రదర్శిస్తారు. ఈ గ్రాండ్ ఫినాలే న్యాయనిర్ణేతలుగా ఉన్న ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, దేశంలోని గొప్ప సంస్థలు, ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు, ఆలోచనలను నిశితంగా అంచనా వేసి ఉత్తమ 5 ప్రాజెక్టు లను జాతీయస్థాయి విజేతలు గా ప్రకటించి బహుమతులను ప్రధానం చేస్తారు. మొదటి 10 స్థానాలు పొందిన ప్రాజెక్టులు ఐ.ఐ.టి రూర్కీ యొక్క ఆవిష్కరణ కేంద్రమైన ఐ-హబ్ దివ్యసంపర్క్ ద్వారా పరిశోధన/ఇంక్యుబేషన్/స్టార్ట్-అప్ కోసం పరిగణించబడతాయి. శుభశ్రీ తన గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో పర్యావరణ అనుకూలమైన, మల్టిఫంక్షనల్, తక్కువ ధర, పోర్టబుల్

వ్యవసాయ యంత్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేసింది. శుభ శ్రీ రూపొందించిన యంత్రం నూర్పిడి, ధాన్యాన్ని వేరు చేయడం, గడ్డిని కత్తిరించడం, వినోవింగ్, బ్యాగ్ కుట్టడం వంటి నాలుగు వేర్వేరు కార్యకలాపాలతో సమర్థవంతంగా పని చేస్తుంది, ఒకే ప్రక్రియలో మేతగా ఉపయోగించబడుతుంది. శుభ శ్రీ తయారుచేసిన మోడల్ సౌర శక్తితో పనిచేస్తుంది. తద్వారా అధిక విద్యుత్ వినియోగం, భారీ వ్యయం, యూనిట్ పనితీరు వంటి అంశాలను తొలగిస్తుంది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు శుభ శ్రీ ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రాకేష్ , వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ , గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు లు పాల్గొన్నారు.

అలరించిన బొమ్మల కొలువు

గోదావరిఖని(జనంసాక్షి): ఆర్.జి.1 ఏరియా లేడిస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు క్లబ్ నందు ఆర్.జి.1 లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ అధ్యక్షతన "బొమ్మల కొలువు" అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శారద బలరాం గారు, విశిష్ట అతిథిగా డైరెక్టర్ ఆపరేషన్ - పా సతీమణి కళ్యాణి శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయను కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథి శారద బలరాం మాట్లాడుతూ బొమ్మల కొలువులో అయోధ్య రామమందిర బాల రాముని నిర్మాణం సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలా ఉన్నాయి అలాగే పర్ణశాల, చుట్టు ప్రక్కల పల్లెటూరి వాతావరణం, సమ్మక్క సారక్క సంస్కృతి అనే వివిధ రకాల బొమ్మలతో పలు అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. ఇట్టి "బొమ్మల కొలువు" నిర్వహించటం వలన అందరికీ శుభం జరుగుతుందని , మొదట వాటర్ పొంటెన్ కు పూజ చేసి ప్రారంభించడం జరిగినది. అలాగే బొమ్మల కొలువులో గణపతి దేవునికి మంగళ హారతులు ఇచ్చి అందరి మీద కరుణ కటాక్షలు ఉండాలని కోరారు .ప్రతి ఏటా నిర్వహించే "బొమ్మల కొలువు" ఎంతో రమ్యంగా ఉంటుందని , ఇక్కడి వాతావరణం చూడ చక్కని దృశ్యాలతో ఆకట్టు కునేలా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ సభ్యులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు డ్యాన్స్ లు అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమములో ఆర్జీ.1 జియం చింతల శ్రీనివాస్, ఆర్జీ 1,2,3 జియంలు వారి సతీమణులు మాలతి సూర్యనారాయణ, అలవేణి సుధాకర్, విజయం వెంకటేశ్వర్లు, ప్రియదర్శిని కెవి రావు, పద్మ వెంకటేశ్వర్లు, లలిత గుప్తా లేడీస్ క్లబ్ సభ్యులు చిలక లక్ష్మి, కవిత, రమ తార, హేమలత, శ్రీవాణి, కళ్యాణి లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ హెల్త్ డైరెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మొలుగూరి సదయ్య.

జమ్మికుంట(జనంసాక్షి): హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారిగా నియమా కమైన డాక్టర్ బి. రవీందర్ నాయక్ ని హైదరాబాదులో మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన సేవలు అందించాలని అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన వైద్యులు ఉండే విధంగా చూడాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

బ్లాస్టింగులతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

- **డిజిఎంఎస్కు మద్దెల దినేష్ ఫిర్యాదు**
- **స్పందించిన డిజిఎంఎస్ అధికారి**
- **పేలుళ్లపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు**

గోదావరిఖని, ఫిబ్రవరి 8, (జనంసాక్షి): గోదావరిఖనిలో ఆర్జీ 2 పరిధిలోకి ఓపెన్ కాస్ట్-3 బ్లాస్టింగ్ లతో చుట్టు ప్రక్కన ఇన్న ప్రజల ఇండ్లు భారీ పగుళ్లు ఏర్పడుతున్నాయని దుమ్ము ధూళితో ప్రజలు రోగాల బారిన పడుతున్నరని డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ డిజిఎంఎస్ అధికారులకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఫిర్యాదు చేయడంతో స్పందించిన డిజిఎంఎస్ డిప్యూటీ డైరెక్టర్ వెంకన్న గారు నేడు గోదావరిఖనికి రావడం జరిగింది అన్నారు.దానికి అనుబంధంగా ఉన్న ఆర్ వీ ఆర్ అనే ప్రైవేట్ సంస్థ ఇస్టానుసారంగ భారీ వాహనాలతో దుమ్ము ధూళి లేవుతో ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినే విధంగా ప్రయిత్నాలు చేస్తుందని ఆర్ వీ ఆర్ సంస్థ ఒక నియంత సంస్థ అని స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు త్వరలో ఓసిపి-3 ప్రాజెక్ట్ , అర్విఆర్ సంస్థ పై త్వరలో హైకోర్టును ఆశ్రయిస్తామని మద్దెల దినేష్ పేర్కొన్నారు.అనంతరం డిజిఎంఎస్ అధికారి వెంకన్న తో బ్లాస్టింగ్ల సమయంలో మద్దెల దినేష్, పెద్దేల్లి ప్రకాష్, రెనికుంట్ల నరేంద్ర, షణిగరపు చంద్రశేఖర్, తిరుమల, కరిం, గణేష్, శ్రీనివాస్, తోపాటు కలిసి స్థానిక 7బి కాలిని పరిసర ప్రాంతాలలో బ్లాస్టింగ్ల సమయం కొరకు 3 గంటల 15 నిమిషాలకు బ్లాస్టింగ్ మోతాదు పరికారలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

కేవలం ఈ రోజు డిజిఎంఎస్ విచారణ వస్తున్నారని అసలు బ్లస్టింగ్లు చేస్తున్నారా లేదా అన్నట్లు ఇరోజు చేశారని విమర్శించారు. ప్రజలు కూడా పెద్ద ఏత్తున్న

ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు అధికారుల ముందు అసహనం వ్యక్తం చేశారు.ఓసిపి-3 వల్ల ఇండ్లు నేల మట్టం అవుతున్నాయని రేకులు గోడలు పగులుతున్నయాని బ్లాస్టింగ్ ల వల్ల రసాయనాలతో కుడిన దురువాసన కూడా వస్తుందని వాపోయారు. ఓపెన్ కాస్ట్ 3 బ్లాస్టింగ్లతో దుమ్ము ధూళి తో ప్రజలు నాన రకాలుగా ఇబ్బందులు పడి రోగాలు వస్తున్నాయని మండిపడ్డారు. బ్లాస్టింగ్ లు ఇలానే జరిపేతే , ఆర్ వీ ఆర్ సంస్థ నిరుద్యోగులను విస్మరిస్తే త్వరలో హైకోర్టును ఆశ్రయిస్తామని మద్దెల దినేష్ హెచ్చరించారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

కరీంనగర్ ట్రాఫిక్ ఎసిపి సర్వర్.

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి): ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు ప్రతినెల అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులకు గురువారం రోజు కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సర్వర్ మా ట్లాడుతూ... విద్యార్థులు ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం అన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై పూర్తిస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ అవగాహన సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు, పాటించని యెడల సంభవించే ప్రమాదాల గురించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. కారులో ప్రయాణం చేసేపుడు సీటు బెల్టు ధరించడం యొక్క ప్రాముఖ్యత, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ఇప్పుడు హెల్మెట్ ధరించడంవల్ల ప్రాముఖ్యతలు తెలిపారు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు నేర్చుకున్న విషయాలను ఇంట్లో పెద్దలకు తెలియజేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకునే చర్యల్లో భాగంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు కమిషనరేట్ వ్యాప్తంగా నిరంతరం చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రమేష్ , కరీముల్లా ఖాన్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. నరేందర్ రెడ్డి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన గౌడ సంఘం నాయకులు

రామగుండం, ఫిబ్రవరి 8, (జనంసాక్షి): రాష్ట్ర గౌడ సంఘ నాయకులు ముంజ బుగ్గరాములు గౌడ్ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ను, చెన్నూరు ఎమ్మెల్యే వివేకానందని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్సీ బలమురి వెంకట్ ని, ఆది శ్రీనివాస్ ను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 4,70,438 మంది ఓటర్లు.

మహిళా ఓటర్లు ఎక్కువ..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 (జనంసాక్షి)

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో తుది ఓటర్ జాబితాను ప్రచురించినట్లు కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం విడుదల చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాలలో కలిపి మొత్తం 4,70,438 మంది ఓటర్లు ఉన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2,45,115 మంది ఓటర్లు ఉండగా వేములవాడ నియోజకవర్గంలో 2,25,323 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.సాధారణ ఓటర్లతో పాటు రెండు నియోజకవర్గాలలో కలిపి మొత్తం 159 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నరన్నారు. ఈ జాబితాను కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీల్ కార్యాలయాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచుతామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా కాపీని అందజేస్తామన్నారు. జిల్లాలో ఇంకా ఎవరైనా 1 జనవరి 2024 నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు జాబితాలో పేర్లు లేకుంటే వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. కాగా సిరిసిల, వేములవాడ రెండు రెండు నియోజకవర్గాలలో సంఖ్య పరంగా మహిళా ఓటర్లదే ఆధిక్యంగా వున్నారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యామ్

పెద్దపల్లి.ఫిబ్రవరి 08(జనంసాక్షి) ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి కార్యదర్శి,పెద్దపల్లి పార్లమెంట్ నాయకులు పెర్క శ్యామ్ తెలిపారు. పెద్దపల్లి వైట్ హౌస్ లో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేశారని అభినందించారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు.ఆటో డ్రైవర్లకుఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పెర్క శ్యామ్ కు ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు మద్దతు తెలిపారు. శ్యాంను డ్రైవర్లు సన్మానించారు.

కాన్షీరాంకు భారతరత్న ఇవ్వాలి

మార్చి 4న భీమ్ జ్యోతి ర్యాలీ.. పోస్టర్లు ఆవిష్కరించిన కాన్షీరాం సోదరి

పెద్దపల్లి,ఫిబ్రవరి 08(జనంసాక్షి) అట్టడుగు జాతులను ఏకం చేసి బహుజన రాజ్యాధికారం వైపు నడిపించిన మాన్యవార్ కాన్షీరాం కు భారతరత్న అత్యున్నత పురస్కారం పొందించాలని మాదిగశక్తి వ

క్వాలిఫియర్-2కు జోబర్గ్ సూపర్ కింగ్స్

సౌతాఫ్రికా టీ20 క్రికెట్ లీగ్-2024లో జోబర్గ్ సూపర్ కింగ్స్ క్వాలిఫియర్-2కు నేరుగా అర్హత సాధించింది. ఈ లీగ్‌లో భాగంగా బుధవారం నాడు పార్ల్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో క్వాలిఫియర్-2 బెర్త్‌ను ఖారారు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పార్ల్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 138 పరుగులకే అలౌట్ అయింది. అయితే, జో బర్గ్ బౌలర్లలో సామ్ కుక్ నాలుగు వికెట్లు తీసుకుని రాయల్స్ పతనాన్ని శాసించాగా.. నంద్రే బర్గర్ 3, తహీర్ రెండు వికెట్లు తీసుకుని సత్తాచాటారు. ఇక, రాయల్స్ బ్యాటర్లలో డేవిడ్ మిల్లర్ (47) ఒక్కడే టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన సూపర్ కింగ్స్ ఒక్క వికెట్ నష్టపోయి కేవలం 13.2 ఓవర్లలో 139 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. అయితే, సూపర్ కింగ్స్ ఓపెనర్లు లీస్ డుప్లే, ఫాఫ్ డుప్లెసిస్ హాఫ్ సెంచరీలతో రెచ్చిపోయారు. డుప్లె 43 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68 రన్స్ చేయగా.. డుప్లెసిస్ 34 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 55 పరుగులు రాబట్టాడు. ఫిబ్రవరి 8న జోబర్గ్ సూపర్ కింగ్స్ క్వాలిఫియర్-2లో డర్బన్ సూపర్ జెయింట్స్‌తో పోటీ పడబోతుంది.

క్రికెట్ మ్యాచ్‌లో అపశ్రుతి..

బంతి తగిలి ఆటగాడికి ధారలా కారిన రక్తం

జెంటిల్మెన్ గేమ్ గా చెప్పుకునే క్రికెట్ లో అప్పుడప్పుడూ కొన్ని ప్రమాదాలు జరుగుతుంటాయి. ఒక్కోసారి ఈ ప్రమాదాల తీవ్రత మరీ ఎక్కువగా ఉంటుంది. ఆటగాళ్ల ప్రాణాల మీదకు తీసుకొస్తుంది. ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిల్ హ్యూస్ మరణం ఇప్పటికీ క్రికెట్ అభిమానులను వెంటాడుతోంది. తాజాగా అలాంటిదే మరొక ఘటన చోటు చేసుకుంది. ఆస్ట్రేలియాలో జరుగు తున్న దేశవాళీ క్రికెట్‌లో ఒక క్రికెటర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఫీల్డింగ్ లో పొరపాటుగా బంతి ముఖానికి తగడడంతో గ్రౌండ్ లోనే రక్తపు వాంతులు చేసుకుంటూ కూలబడిపోయాడు. ప్రస్తుతం ఇందు కు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరలవుతు న్నాయి. మార్ష్ కప్‌లో సౌత్ ఆస్ట్రేలియా, విక్టోరియా మధ్య మ్యాచ్ జరిగింది. ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో, దక్షిణ ఆస్ట్రేలియా మొదట బ్యాటింగ్ చేసింది, ఆ తర్వాత లక్ష్యాన్ని ఛేదించే విక్టోరియా ఇన్నింగ్స్ సాగుతున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. 25 ఓవర్ లో రెండో బంతికి విక్టోరియన్ బ్యాటర్ థామస్ రోజర్స్ షాట్ ఆడాడు. బంతి బుల్లెట్ వేగంతో గాల్లోకి లేచింది. సౌత్ ఆస్ట్రేలియా ఫీల్డర్ హెన్రీ హంట్ క్యాచ్ ను అందుకునేందుకు రెడీ అయ్యాడు. అయితే పట్టు తప్పడంతో బంతి నేరుగా ముఖానికి తగిలింది. దీంతో అతని ముఖం పగిలిపోయింది. రక్తం కూడా ధారలా కారింది. తలను పట్టుకుని అలాగే నేలపై కూలబడిపోయా డు. దీంతో జట్టు ఫిజియో, డాక్టర్లు వెంటనే గ్రౌండ్ లోకి పరిగెత్తు కుంటూ వచ్చారు. ప్రాథమిక చికిత్స చేశారు. అయితే పరిస్థితి విషమంగా ఉండడతో వెంటనే గ్రౌండ్ నుంచి బయటకు తీసుకెళ్లారు. హెన్రీని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారని తెలుస్తోంది. బంతి గట్టిగా తగడంతో ముఖం, ముక్కుకు తీవ్ర గాయాలయ్యాయని అందుకే రక్తం ధారలా కారిపోయిందని ఫిజియో అంటున్నారు. సంఘటన జరిగినప్పుడు, విక్టోరియా బ్యాటర్ థామస్ రోజర్స్ 63 పరుగులతో ఆడుతున్నాడు. అయితే ఈ ప్రమాదం తర్వాత బ్యాటింగ్ పై దృష్టి కోల్పోయాడు రోజర్స్. కేవలం 4 పరుగులు జోడించి అవుటయ్యాడు. ఇక మ్యాచ్ ఫలితాల విషయానికి వస్తే విక్టోరియా 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. సౌత్ ఆస్ట్రేలియా నిర్దేశించిన 232 పరుగుల లక్ష్యాన్ని 35 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది.

బరోడా స్టేడియంలో ఇషాన్ కసరత్తు

టీమిండియా యంగ్ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ఫ్యాన్స్‌కు శుభవార్త.. దాదాపు మూడు నెలలుగా ఆటకు దూరమైన ఈ డాషింగ్ ఓపెనర్ మళ్లీ గ్రౌండ్ లోకి దిగాడు. మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టిన అతడు వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ మొదలు పెట్టాడు. వరల్డ్ కప్ తర్వాత దేశవాళీ క్రికెట్ తో పాటు ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమైన ఇషాన్ బరోడా స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తున్నాడు. అక్కడి కిరణ్ మోరే అకాడమీలో ప్రాక్టీస్ చేస్తున్నాడు.ఇక, టీమిండియా ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యాలతో కలిసి ఇషాన్ కిషన్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. కొన్నిరోజులు విశ్రాంతి తీసుకున్న అతడు ఆటపై దృష్టి పెడుతున్నాడు అనే ఈ విషయాన్ని తాజాగా మాజీ క్రికెటర్ కిరణ్‌మోరె తెలిపారు. అయితే.. ఇషాన్ మళ్లీ అంతర్జాతీయ క్రికెట్ ఎప్పుడు ఆడుతాడు? అనేది మాత్రం ఇప్పటి వరకు తెలియరాలేదు. ఇక, ఐపీఎల్‌లో ధనాధన్ ఇన్నింగ్స్‌ల ఆడిన ఇషాన్.. టీమిండియా ఓపెనర్‌గానూ గుర్తింపు తెచ్చుకున్నాడు. వెస్టిండీస్ పర్యటనలో వరుసగా నాలుగు హాఫ్ సెంచరీలతో రాణించాడు. కానీ, వరల్డ్ కప్ 2023 స్క్వాడ్‌లో ఈయంగ్ ప్లేయర్ కు అవకాశం దక్కినా.. శుభ్‌మన్ గిల్ ఎంట్రీ ఇవ్వడంతో బెంచ్‌కే ఫిక్స్ అయ్యాడు. ఆ తర్వాత సౌతాఫ్రికా టూర్ కు ఎంపికైనా సిరీస్ మధ్యలోనే స్వదేశం వచ్చేశాడు. అయితే, ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ స్క్వాడ్‌కు సెలెక్టర్లు ఇషాన్ కిషన్ ను పట్టించుకోలేదు.. దీంతో ధ్యానం చేస్తున్న వీడియోను ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్ చేసి సరిపెట్టుకున్నాడు. దాంతో అతడు మళ్లీ జట్టులోకి ఎప్పుడు వస్తాడు? అని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయంపై టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్ స్పందిస్తూ.. ఇషాన్ ఎప్పుడు వచ్చినా జట్టులోకి తీసుకుంటాం.. కాకపోతే అతడు కొన్ని ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉందన్నారు. వచ్చే నెలలో ఐపీఎల్ 17వ సీజన్ ఉన్నందున ఆ లోపు ఇషాన్ కమ్ బ్యాక్ చేస్తాడని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

మరోసారి పాకిస్తాన్ జట్టు పగ్గాలు

బాబర్ ఆజంకే

పాక్ క్రికెట్ బోర్డు కొత్త చైర్మెన్‌గా మొహ్సిన్ నఖ్వీ ఎంపికయ్యారు. గత నెలలో పీసీబీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకొవడంతో జకా అష్రఫ్ స్థానాన్ని మొహ్సిన్ నఖ్వీ భర్తీ చేశాడు. అతడు మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతాడు. అయితే పీసీబీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన నఖ్వీ.. ఓ సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నాట్లు టాక్. మరోసారి పాకిస్తాన్ జట్టు పగ్గాలని తిరిగి బాబర్ ఆజంకు అప్పజెప్పాలని నఖ్వీ చూస్తున్నట్లు సమాచారం. కాగా, వన్డే వరల్డ్‌కప్-2023లో ఘోర ప్రదర్శనకు నైతిక బాధ్యత వహిస్తూ బాబర్ ఆజం అన్ని ఫార్మాట్లలో కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పాడు. ఈ క్రమంలో అప్పటి పీసీబీ ప్రెసిడెంట్ జకా అష్రఫ్.. పాక్ టెస్టు కెప్టెన్‌గా షాన్ మసూద్, టీ20 కెప్టెన్‌గా షాహీన్ అఫ్రిదికి బాధ్యతలు అప్పగించాడు. అయితే, కెప్టెన్సీలో మార్పులు చోటు చేసుకున్నాక పాకిస్తాన్ టీమ్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. కొత్త కెప్టెన్‌లతో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలకు వెళ్లిన పాక్.. అక్కడ ఘోర ప్రదర్శన కనబరిచింది. మసూద్ నాయకత్వంలో పాక్.. ఆస్ట్రేలియా చేతిలో వైట్‌వాష్(3 టెస్టులు) కాగా, అఫ్రిది కెప్టెన్సీలో న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 1-4 తేడాతో చేజార్చుకుంది. దీంతో పాక్ క్రికెట్‌ను తిరిగి గాడిలో పెట్టేందుకు జట్టు సారథ్య బాధ్యతలను మళ్లీ బాబర్ ఆజంకే అప్పజెప్పాలని నఖ్వీ ఆలోచిస్తున్నట్లు పాక్ క్రికెట్ వర్గాలు తెలియజేస్తున్నాయి. ఫిబ్రవరి 17 నుంచి జరగనున్న పాకిస్తాన్ సూపర్ లీగ్ స్టార్ట్ కానుంది. ఈ లీగ్ తర్వాత పాకిస్థాన్ జట్టు స్వదేశంలో ఇంగ్లండ్‌తో నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడబోతుంది. ఈ సిరీస్ నుంచే తిరిగి పాకిస్తాన్ జట్టుకు కెప్టెన్‌గా బాబర్ బాధ్యతలు చేపడతాడని పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి.

ఎవరు బెస్ట్ అనే చర్చకు మహ్మద్ షమీ ఫుల్ స్టాప్ పెట్టాడు

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఎవరు బెస్ట్ ఈ ప్రశ్న తరచుగా వినిపిస్తుంది. ఈ ప్రశ్నకు కొందరు కింగ్ కోహ్లీ అని, మరికొందరు హిట్ మ్యాన్ అని సమాధానమిసస్తారు. అయితే ఇదే ప్రశ్నను టీమ్ ఇండియా పేసర్ మహమ్మ ద్ షమీని అడగ్గా తెలివైన సమాధానం చెప్పాడు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మహమ్మద్ షమీకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ. వీరిలో అత్యుత్తమ బ్యాట్స్‌మెన్ ఎవరు అని ప్రశ్నించారు. ఇద్దరినీ దగ్గరుండి చూసిన షమీకి ఒకరిని ఎంచుకోవడం కష్టమైంది. అందుకే తెలివిగా సమాధానాలు ఇస్తూ ఇద్దరినీ మెచ్చుకున్నాడు షమీ. ఈ ప్రశ్నకు షమీ సమాధానమిస్తూ, విరాట్ కోహ్లీ ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్. ఇప్పటికే ఎన్నో రికార్డులను బద్దలు కొట్టాడు. అందుకే నేను విరాట్ కోహ్లీని ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్ అని పిలుస్తాను' అని షమీ బదులిచ్చాడు. అదే సమయంలో రోహిత్ శర్మ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్. కాబట్టి నా అభిప్రాయం ప్రకారం, విరాట్ కోహ్లీ ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్, రోహిత్ శర్మ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్ ' అని మహ్మద్ షమీ సమాధానమిచ్చాడు. తన తెలివైన సమాధానంతో కింగ్ కోహ్లీ, హిట్‌మ్యాన్‌లలో ఎవరు బెస్ట్ అనే చర్చకు మహ్మద్ షమీ ఫుల్ స్టాప్ పెట్టాడు. ఇప్పుడు షమీ తెలివైన సమాధానానికి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అభిమానుల నుండి కూడా భారీ ప్రశంసలు లభిస్తున్నాయి. చీలమండ గాయం కారణంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌కు మహ్మద్ షమీ దూరమయ్యాడు. వన్డే ప్రపంచకప్ సందర్భంగా షమీ కాలికి గాయమైంది. అయితే ప్రపంచకప్‌లో పెయిన్‌కిల్లర్స్‌తో బరిలోకి దిగాడు. ఇప్పుడు పాదాల నొప్పుల సమస్య తీవ్రంగా ఉండడంతో చికిత్స తీసుకుంటున్నాడు. దీంతో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి రెండు టెస్టు మ్యాచ్‌లకు మహ్మద్ షమీ అందుబాటులో లేడు. అతను పూర్తిగా కోలుకోకపోవడంతో మూడో టెస్టు మ్యాచ్‌లో ఆడడం అనుమానమే. కాబట్టి షమీ పునరాగమనం కోసం మరికొద్ది రోజులు వేచి చూడక తప్పదు. ఇదిలా ఉంటే షమీ జీవితం ఆధారంగా ఓ రాబోతోందనే వినిపిస్తున్నాయి. అయితే ఆ పాత్రలో ఎవరు నటిస్తారనేది మాత్రం ఈ స్టార్ పేసర్ వెల్లడించలేదు.

ఇండియన్ వెల్స్ మాస్టర్స్‌లో నాదల్, జకోవిచ్..

స్టార్ టెన్నిస్ ఆటగాళ్లు నొవాక్ జకోవిచ్, రఫెల్ నాదల్‌లు మెగా టోర్నీకి సిద్ధమవుతున్నారు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో టైటిల్ పోరుకు ముందే ఇంటిదారి పట్టిన ఈ ఇద్దరూ ఇండియన్ వెల్స్ మాస్టర్స్ టోర్నమెంట్‌లో బరిలోకి దిగనున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్ విజేత జన్నిక్ సిన్నర్, యువకెరటం కార్లోస్ అల్కరాజ్‌లు వీళ్లకు గట్టి పోటీ ఇచ్చేందుకు రెడీ అవుతున్నాడు. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా ఓపెన్ చాంపియన్ అరినా సబలెంక, ఇగా స్వియటెక్‌లు ఫేవరెట్లుగా పోటీ పడనున్నారు. ఇండియన్ వెల్స్ టోర్నీ మార్చి 3 నుంచి 17వ తేదీ వరకు క్యాలిఫోర్నియాలో జరుగనుంది.

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అదరగొడతాడనుకున్న నాదల్ గాయం కారణంగా మధ్యలోనే టోర్నీ నుంచి వైదొలిగాడు. ప్రస్తుతం స్వదేశంలో కోలుకుంటున్న అతడు మళ్లీ రాకెట్ పట్టనున్నాడు. దోహాలో ఫిబ్రవరి 19న జరిగే ఏటీపీ 250 టోర్నీలో నాదల్ ఆడనున్నాడు.

జన్నిక్ సిన్నర్, జకోవిచ్

మరోవైపు ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ చేతిలో సెమీఫైనల్లో కంగుతిన్న జకో విజయంతో టోర్నీని ఆరంభించాలనే కసితో ఉన్నాడు. ఇండియన్ వెల్స్‌లో

జకోవిచ్‌కు మంచి రికార్డు ఉంది. అతడు ఆరుసార్లు చాంపియన్‌గా నిలిచాడు. అయితే.. సిన్నర్, అల్కరాజ్‌లు బరిలోకి దిగుతుండడంతో ఈసారి టైటిల్ ఎవరు కొల్లగొడతారు? అనేది ఆసక్తికరంగా మారింది.

అఖండ-2 నిర్మాతగా అల్లు ?

'అఖండ' విజయం తర్వాత ఈ సినిమాకు బోయపాటి సీక్వెల్ ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే 'అఖండ 2' సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఇంతకీ ఆ వార్త ఏంటి అంటే.. బోయపాటి త్వరలోనే బాలకృష్ణతో 'అఖండ 2' ప్లాన్ చేస్తున్నట్లు ఈ సినిమాకు అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరించనున్నట్లు తెలుస్తుంది. ఈ ఏడాది చివర్లో జరగనున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికల రాజకీయ ప్రచారానికి విరామం తీసుకోను న్నారు బాలకృష్ణ. ఇక ఎన్నికల అనంతరం బాలయ్య 'అఖండ 2' షూటింగ్‌ను ప్రారంభిం చనున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. టాలీవుడ్ మాస్ కమర్షియల్ మాస్ బ్లాక్‌బస్టర్స్ దర్శకుడు బోయపాటి శ్రీను, అగ్ర నిర్మాత ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్‌లు త్వరలో ఓ సినిమాకు చేతులు కలపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇంతకుముందు సరైనోడు సినిమా రాగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా అల్లు అర్జున్‌కు మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇక 2016 తర్వాత అల్లు అరవింద్, బోయపాటి చేతులు కలుపుతుండ డంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొ న్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మొదట అల్లు అర్జున్‌తో ఈ సినిమా ఉండబో తుందని అందరూ అందరూ అనుకున్నారు. కానీ అనుహ్యంగా ఈ ప్రాజెక్ట్‌లోకి బాలకృష్ణ వచ్చి చేరాడు.

ఖర్చితత్వం పాటిస్తున్న నిర్మాతలు

- ఖర్చులు తడిసిమోపెడయితే సినిమాలకు ఫుల్‌స్టాప్

అక్కడ ఉన్నది స్టార్ హీరో అయినా.. మీడియం రేంజ్ హీరో అయినా.. ఎవరైనా కూడా తమకు వర్కౌట్ కాదు అంటే నిర్మొహమాటంగా సినిమాలను ఆపేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి ట్రెండ్ తెలుగు ఇండస్ట్రీలో ఎక్కువగా కనిపిస్తోంది. సాయి ధరమ్ తేజ్, సంపత్ నంది కాంబినేషన్‌లో రావాల్సిన గాంజా శంకర్ సినిమాను ఆదిలోనే ఆపేశారు సితార ఎంటర్‌టైన్మెంట్స్. దీనికి కారణం ఆ సినిమా బ్జడెట్ ఇష్యూస్ అని తెలుస్తోంది. సాయి ధరమ్ తేజ్ ఈ సినిమా కోసం దాదాపు 15 కోట్ల రెమ్యూనరేషన్ అడిగినట్టు తెలుస్తుంది. అలాగే ఫైనల్ బ్జడెట్ పేపర్ మీదే 60 కోట్ల వరకు పెరగడంతో.. నిర్మాతలు ముందుగానే జాగ్రత్త పడి ఆపేసినట్టు తెలుస్తోంది. లాంటి విషయమే గోపీచంద్ మలినేని, రవితేజ సినిమాకు కూడా జరిగింది. 3 హిట్స్ ఇచ్చిన కాంబినేషన్ అయినా కూడా బ్జడెట్ వర్కవుట్ కాకపోవడంతో.. ఈ సినిమాను పూజా కార్యక్రమాలతోనే ఆపేశారు మైత్రి మూవీ మేకర్స్. ఇదే సినిమాను అజిత్ హీరోగా ప్లాన్ చేస్తున్నాడు గోపీచంద్. ఇక నాని, తమిళ దర్శకుడు శిబి చక్రవర్తి కాంబినేషన్ లో రావాల్సిన సినిమాను కూడా నిర్మాత శ్రీనివాసా చిట్టూరి బ్జడెట్ కారణంగానే ఆపేశాడు. ఈ సినిమాకు 100 కోట్లు అవుతుందని దర్శకుడు చెప్పడంతో.. నాని మీద అది వర్కౌట్ అవ్వదని వెనక్కి తగ్గాడు నిర్మాత. కేవలం ఇవి మాత్రమే కాదు.. ఇంకా చాలా సినిమాలు బయటికి రాకుండా ఆగిపోవడానికి కారణం బడ్జెట్ మాత్రమే. విజువల్ వండర్స్ అయితే ఎన్ని వందల కోట్లు పెట్టడానికైనా నిర్మాతలు రెడీగా ఉంటారు. కానీ రొటీన్ కమర్షియల్ సినిమాల కోసం కూడా 60 నుంచి 100 కోట్లు పెట్టాలి అంటే రిస్క్ తో కూడుకున్న వ్యవహారమే. అందుకే నిర్మొహమాటంగా ఆ సినిమాలను ఆపేస్తున్నారు. ఇది కూడా ఒకందుకు మంచిదే అంటున్నారు విశ్లేషకులు. దీని వల్ల దర్శకులు ఒకటికి పది సార్లు ఆలోచించుకుని బ్జడెట్ లెక్కలు చెప్తారు.

మార్పు తీసుకొచ్చే నాయకుడికి మద్దతు

విజయ్ పొలిటికల్ ఎంట్రీపై ఉపాసన

తన పనులు, కుటుంబ బాధ్యతలతో బిజీగా ఉండే మెగా కోడలు ఉపాసన సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటారు. తన యాక్టివిటీస్‌ను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాలతోపాటు రాజకీయం గురించి కూడా మాట్లాడారు. తాను మాత్రం రాజకీయాల్లోకి రానని స్పష్టం చేశారు. మార్పు తీసుకువచ్చే నాయకుడికి మద్దతు ఇస్తానని పేర్కొన్నారు. తమిళనాడులో విజయ్ రాజకీయ రంగ ప్రవేశంపై ఆమె స్పందించారు. 'సినీ పరిశ్రమకు చెందిన చాలా మంది రాజకీయాల్లో రాణించారు. ముఖ్యమంత్రులుగా సేవలందించారు. విజయ్ నటుడిగా ఎంతో మంది హృదయాలను గెలుచుకున్నారు. ఆయనకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ. ఇప్పుడు ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారంటే అది గొప్ప విషయం. సమాజంలో మార్పు రావాలని కోరుకునే లీడర్ ఎవరైనా సపోర్ట్ చేయాలనేది నా అభిప్రాయం. ఒకవేళ అలాంటి వాళ్లకు సపోర్ట్ చేయకపోయినా.. వెనక్కి మాత్రం లాగకూడదు. విజయ్ గొప్ప రాజకీయనాయకుడు అవుతారని భావిస్తున్నానని అన్నారు. అయితే ఇప్పటి దాకా ఉపాసన తన చిన్న మావయ్య పవన్ కల్యాణ్, జనసేన పార్టీ గురించి ఎక్కడా మాట్లాడలేదు. కానీ ఇప్పుడు విజయ్ రాజకీయరంగ ప్రవేశం గురించి మాట్లాడటం ఆసక్తి రేకెత్తిస్తోంది. ఆమె మాటల్ని దాన్ని బట్టి చూస్తే పవన్ కళ్యాణ్ కు కూడా సపోర్ట్‌గా నిలిచే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. సినిమాల గురించి చెబుతూ 'నేను తెలుగు, తమిళ సినిమాలను సబ్ టైటిల్స్‌తో చూస్తాను. ఈ మధ్య అలా చాలా చిత్రాలను చూసి ఎంజాయ్ చేశా. ఈ ఏడాది రానున్న 'గేమ్ ఛేంజర్', 'ఇండియన్ 2' కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. 'గేమ్ ఛేంజర్' షూటింగ్ సమయంలోనే మాకు పాప పుట్టింది. అందుకే ఆ చిత్రం మాకు ప్రత్యేకం. చరణ్ నటించిన 'ఆర్ఆర్ఆర్'కు ఆస్కార్ వచ్చిన తర్వాత గేమ్ ఛేంజర్ షూటింగ్‌కి వెళితే.. అక్కడ అందరూ నాటునాటు స్టెప్ వేసి అలరించారు. అది చూసి చాలా ఆనందమేసిందని తెలిపారు. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా కథానాయిక.

అనసూయ సినిమా అరికి డిమాండ్

సినిమాలో కంటెంట్ ఉంటే చాలు.. అది తక్కువ బడ్జెట్ చిత్రమైనా కూడా దానిని రీమేక్ చేయడానికి ఇతర భాషల స్టార్లు ముందుకు వస్తారు. ప్రస్తుతం అనసూయ లీడ్ రోల్‌లో నటిస్తున్న మూవీకి కూడా అదే పరిస్థితి ఏర్పడింది. యాంకర్ నుండి యాక్టర్‌గా మారిన అనసూయ చేతిలో పలు సినిమాలు ఉండగా.. అందులో 'అరి' కూడా ఒకటి. ఈ సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాకముందే కోలీవుడ్, బాలీవుడ్ నుండి దీని రీమేక్ కోసం పోటీ మొదలయ్యిందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే దీని రీమేక్ రైట్స్ కోసం ఒక బాలీవుడ్ స్టార్ లైన్‌లో ఉండగా.. తాజాగా ఒక కోలీవుడ్ హీరో కూడా ఇందులో యాడ్ అయ్యాడని సమాచారం. డ్రుచులు, అరిషడ్వర్గాలు అనే కొత్త రకం కాన్సెప్ట్‌తో 'అరి' తెరకెక్కింది. ఈ సినిమాలో వినోద్ వర్మ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. మనుషుల్లో ఉండే లోతైన కోరికలను తీర్చే పాత్రలో వినోద్ వర్మ కనిపించనున్నాడు. ఇక కోరికలు తీరాలి అనుకునేవారు ఒక్కొక్కరుగా వచ్చి తనకు చెప్పుకుంటారు. అదే సమయంలో వారందరి చేత నేరాలకు పాల్పడేలా చేస్తాడు వినోద్ వర్మ. ఆ తర్వాత వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు వస్తాయి, ఎలా మలుపులు తిరుగుతాయి అనేది మిగిలిన కథ. అలా కోరిక తీరడం కోసం తన వద్దకు వచ్చే ఒక పాత్రలో అనసూయ భరద్వాజ్ కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్ విడుదల అవ్వగా.. మూవీ రిలీజ్‌కు మాత్రం సమయం పడుతుంది. ఇంతలోనే 'అరి' రీమేక్ గురించి టాలీవుడ్‌లో చర్చలు మొదలయ్యాయి.

అడ్వెంచర్ మూవీ ఊరు పేరు భైరవకోన

యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోనస విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్య థాపర్ , వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కేల్‌లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులలో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం ఫిబ్రవరి16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ వర్ష బొల్లమ్మ' ఊరు పేరు భైరవకోన' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. చిత్రకత చాలా కొత్తగా, అద్భుతంగా అనిపించింది. అసలు ఇలాంటి కథ ఎలా అలోచించగలిగారో అనిపించింది. ఇలాంటి పాత్ర గతంలో ఎప్పుడూ చేయలేదు. చేయగలనా? లేదా? అని ఆలోచించుకోవడానికి కొంత సమయం అడిగాను. తర్వాత ఆనంద్ కంప్లీట్ నేరేషన్ ఇచ్చారు. అది విగానే చాలా ఆనందంగా అనిపించింది. చేయగలననే నమ్మకం కుదిరింది. ఇందులో భూమి అనే పాత్రలో కనిపిస్తాను. భూమి ట్రైబల్ గర్ల్. తన ఊర్లో తనొక్కరే చదువుకున్న అమ్మాయి. చూడటానికి అందంగా అమాయకంగా కనిపిస్తుంది. తప్పని నిలదీసే ధైర్యం వున్న అమ్మాయి. ఆ పాత్ర బలం సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు అర్థమౌతుంది. స్వాతిముత్యం, మిడిల్ క్లాస్ మేలోడీస్ చిత్రాల్లో గర్ల్ నెక్స్ట్ డోర్ పాత్రల్లో కనిపించాను. ఇందులో మాత్రం గర్ల్ నెక్స్ట్ ఫారెస్ట్ పాత్ర అనాలి ట్రైలర్ లో చూస్తే నాకు ఒక యాక్షన్ సీన్ ఉంటుంది. భూమి పాత్రలో చాలా పవర్ వుంది. నేను హిల్ స్టేషన్(కూర్గ్) నుంచి వచ్చాను. పక్రుతి జీవితంలో ఒక భాగం. నిజ జీవితంలో కూడా మేము చెట్లు, నదులు, కొండలు, జంతువులని ఆరాధిస్తాం. ఆ రకంగా భూమి పాత్ర నేను రిలేట్ చేసుకునే విధంగా వుందని వివరించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
09 ఫిబ్రవరి 2024

కేంద్రం తీరుతో ఫెడరలిజం విచ్ఛిన్నం

- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- ఇందిరాపార్క్ వద్ద కేరళ సంఘీభావ ధర్నా

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఫెడరలిజాన్ని విచ్ఛిన్నం చేస్తున్నదని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నదని అన్నారు. ఇది కేరళతోపాటు అన్ని రాష్ట్రాలకూ తీవ్ర నష్టదాయకమని ఆందోళన వ్యక్తం చేశారు. 'కేరళలోని వామపక్ష ప్రభుత్వం పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షను నిరసిస్తూ గురువారం హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద సంఘీభావ ధర్నాను సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నిర్వహించింది. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ కేరళ వామపక్ష ప్రభుత్వం పట్ల ఆర్థికంగానే కాకుండా రాజకీయంగా కేంద్రం వివక్షను చూపుతున్నదని విమర్శించారు. సమాఖ్య వ్యవస్థను దెబ్బతీస్తున్నదని అన్నారు. కేంద్రం వివక్షపై కర్నాటక సీఎం సిద్ధరామయ్య ఢిల్లీలో, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కలకత్తాలో ధర్నా చేశారని చెప్పారు. ఆప్ నిరసన వ్యక్తం చేసిందన్నారు. జీఎస్టీ, సెస్, సర్ చార్జీలను కేంద్రం వసూలు చేస్తున్నదని వివరించారు. కేరళ సీఎం పినరయి విజయన్ కేరళ కోసం కాకుండా దేశం కోసం, ప్రజల కోసం పోరాడుతున్నారని వివరించారు. నిత్యం వాడే సరుకుల మీద సెస్, సర్చార్జీలను విధించి కేంద్రం మోసం చేసిందని విమర్శించారు. అందులో రాష్ట్రాలకు వాటా ఉండబోదని స్పష్టం చేశారు. 2015-16లో ఆరు శాతం సెస్, సర్చార్జీ వసూళ్లుంటే, ఇప్పుడు 12 శాతానికి పెరిగిందన్నారు. జీఎస్టీ వసూళ్లు పెరిగితే రాష్ట్రాలకు ఉపయోగమని చెప్పారు. కానీ సెస్, సర్చార్జీ వసూళ్లు మొత్తం కేంద్రం ఖజానాకే వెళ్తాయన్నారు. వాటిలోనూ రాష్ట్రాలకు వాటా ఇవ్వాలనీ, లేదంటే ఆ వసూళ్లను తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రం అమలు జరిపే పథకాలను 50 శాతం నిధులు రాష్ట్రాలు భరించాలని అన్నారు. ఇలా 59 పథకాలున్నాయని వివరించారు.

2014 తర్వాత తెలంగాణకు కేంద్రం న్యాయం చేసిందా? అన్యాయం చేసిందా? అనే దానిపై సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి జరిగిన వివక్షపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ ప్రమాదం ఉందనీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు నుంచి 14 శాతానికి ఓట్లు పెరిగాయని వివరించారు. ఎన్నికల కోసమైనా బీజేపీ తీరును ఎండగట్టాలన్నారు. రాష్ట్రంలో వివిధ అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటిస్తున్నదనీ, నిధులను ఒక్కేసిన వారందరి వివరాలూ బయటికి రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం ఒక్కేసిందని విమర్శించారు. జమ్మూకాశ్మీరు రాష్ట్ర ప్రతిపత్తి తొలగిస్తూ 370 అధికరణాన్ని రద్దు చేసిందని చెప్పారు. హైదరాబాద్ను కేంద్ర పాలితప్రాంతంగా చేయొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే దేశం ఒకే

ఎన్నికల అంటోందనీ, వార్డు నుంచి పార్లమెంటు వరకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నదని అన్నారు. స్థానిక అంశాలు, పరిస్థితులు కాకుండా మోడీని, జాతీయ పరిస్థితులను చూసి ఓట్లు వేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ పార్టీ ఎంత బలహీనపడితే దేశానికి, సమైక్యతకు అంత ఉపయోగమని అన్నారు. దేశాన్ని, ఫెడరలిజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన మోడీ రాజ్యాంగేతర పనులు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఆర్ఎస్ఎస్, అంబానీ, అదానీ, మోడీ-షా నేతృత్వంలో త్రిబుల్ ఇంజిన్ సర్కారు ఉందన్నారు. మోడీ పెద్ద నటుడనీ, పాపాలన్నీ కడిగేసుకోవడానికి రామభజన చేస్తున్నారని విమర్శించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు, ఎస్ వీరయ్య, జాన్‌వెస్లీ, పాలడుగు భాస్కర్, టి సాగర్, ఎండీ అబ్బాస్, హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం శ్రీనివాస్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కార్యదర్శులు కె భాస్కర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి డాక్టర్ దాస్యం అభినవ్ భాస్కర్

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ఢిల్లీలో కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో జీడబ్ల్యుఎంసీ 60వ డివిజన్ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ జనరంజక పాలనకు ఆకర్షితులై యువ బీజేపీ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ లో ఉన్న నేతలు బీజేపీలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దాస్యం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ యుగపురుషుడు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం పురోగమిస్తోందని , బీజేపీ ప్రభుత్వం ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో మోడీ 3.0 ప్రభుత్వం ఏర్పాటు కోసం బీజేపీ లో ఒక సైనికుడిలా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె అరుణ, జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

హామీని నెరవేర్చిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : అక్కన్నపేట మండలం కపూర్నాయక్ తండాకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని గురువారం నెరవేర్చి తండా వాసుల కల సాకారం చేశారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా కపూర్నాయక్ తండాకు బస్సు సౌకర్యం కల్పించలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సమస్యను పరిష్కరించడం చాలా సంతోషకరమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తండా వాసులంతా కల సాకారం చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసాల ఐలయ్యను కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు బండి కుమార్, బుర్ర ప్రభాకర్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బానోతు భాస్కర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెన్న రాజు, వాసాల లింగయ్య, గుగులోతు రాజు నాయక్, బైరగొని శ్రీనివాస్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, నాయకులు వీరన్న,అనిల్ నాయక్, లింగాల స్వామి, జగ్గారెడ్డి, హాట్యా నాయక్, హర్య నాయక్, వంగపల్లి రాజు, మోహన్ లతో పాటు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం

కొత్తగూడ ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుండి ఆర్మీ లో చేరి దేశ ప్రజలకు రక్షణ కల్పించాలని సదుద్దేశంతో 21 సంవత్సరాలుగా అహర్నిశలు మంచు కొండల్లో దేశం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తన వంతు బాధ్యత వహించిన చలమల్ల రాజారెడ్డి (రాజు)పదవీ విరమణ పొంది తన స్వగ్రామైన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఎదుళ్లపెల్లి గ్రామానికి వస్తున్న క్రమంలో తోటి స్నేహితులు రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది స్థానిక గ్రామ మండల ప్రజలు కలిసి ఘన స్వాగతం పలికారు.

వరంగల్ కార్పొరేషన్ కమిషనర్‌తో దుష్ప్రవర్తన

- చెరువుల పరిరక్షణ కమిటీ సామాజిక కార్యకర్తపై కేసు

వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 08 (జనం సాక్షి) : బల్దియా కమిషనర్ తో దుష్ప్రవర్తన చేసినందుకు చెరువుల పరిరక్షణ కమిటీ సామాజిక కార్యకర్త పెరుమాండ్ల లక్ష్మణ్‌పై కేసు నమోదైంది. పెరుమాండ్ల లక్ష్మణ్ సంస్థ పేరు మీద కాగితంపై సొంతంగా వారే రిజిస్టర్ అయినట్లుగా సృష్టించుకున్నారని, వీరికి అధికారికంగా కలెక్టర్ నుండి గాని రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని ఇతర ఉన్నతాధికారుల నుండి గాని ఏలాంటి అనుమతులు లేవని, సదరు కమిటీ పైన చెలామణి అవుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని రెగ్యులర్ గా వీరి పైన ఫిర్యాదులు వస్తున్నాయని,చెరువుల పరిధి లో గల ఎఫ్ టి ఎల్, (బఫర్ జోన్)లోపల అమాయక ప్రజల తో కొత్తగా ఇల్లు కట్టుంటున్నా యజమానులను బెదిరించి పెద్ద మొత్తం లో డబ్బులు గుంజుతు మోసం చేస్తున్నారని తమ దృష్టికి రాత పూర్వకంగా పిర్యాదులు అందాయని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజవ్వాన్ బాషా తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి)కార్యక్రమంలో భాగంగా నగరం లోని రెండు చెరువుల్లో వ్యర్థాలు తొలగించాలని అధికారులను ఆయన కోరారని, ఆ అంశం పట్టణ ప్రగతి గ్రాంట్ కింద రాష్ట్ర పరిధి లో బిల్లులు పెండింగ్ లో ఉండడం వల్ల కాంట్రాక్టర్ నుండి ఆలస్యం జరుగుతుందని తెలిపామని, ఈ సమస్యకు సత్వర పరిష్కారం చూపడానికి జిల్లా మంత్రులు, అధికారుల దృష్టి కి తీసుకువెళ్లడం వల్ల నిధుల విడుదల సులభం అవుతుందని, తద్వారా వెంటనే పరిష్కారం జరుగుతుందని సూచించామని, అందుకు ప్రతిస్పందన గా వారు మేమెందుకు అడగాలి? మీరెందుకు ఉన్నారు? అంటూ దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం లో భాగం గా ప్రజలు వరుస సంఖ్య ప్రకారం దరఖాస్తులు అందజేస్తుంటే సదరు వ్యక్తులు క్యూను నెట్టుకుంటూ వచ్చి దరఖాస్తు దారులకు ఇబ్బంది కలిగించారని,ఇదే తరహా ప్రవర్తనను గత ప్రజావాణి కార్యక్రమం లో కుడా పునరావృతం చేశారని, ప్రజావాణి కార్యక్రమం అనునది ప్రజలందరికీ సమానమే అని,వ్యక్తిగత విషయాల ప్రస్తావన తెచ్చి ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించడం ఒక అలవాటుగా మారిందని, పెరుమండ్ల లక్ష్మణ్ బల్దియా కమిషనర్‌ను ఏకవచనం తో సంబోధించడం, ప్రభుత్వ విధులను ఆటంక పర్చారని, స్మార్ట్ సిటీ సంబంధ పనుల పై ఫిర్యాదు చేస్తూ అందరి ముందు 4-5 గురు అధికారుల పేర్లను ప్రస్తావిస్తూ వీరందరూ అవినీతి పరులంటు పేర్కొనడమే కాకుండా ఉద్యోగులందరూ అవినీతి పరులని పలుకుతూ ఉద్యోగుల మనోభావాలు దెబ్బతినేలా బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడ్డాడని తెలిపారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో పోలీసులు ఐపిసి 353 ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నెం. 36/2024 నమోదు చేసినట్లు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజవ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు.

ఆటోలో అసెంబ్లీకి..

- ఆటో వారికి అండగా ఉంటాం...
- హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో దారులకు గురించి ఆలోచించకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడంతో కొన్ని లక్షల మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పక అండగా ఉంటుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గురువారం ఆటో దారులకు మద్దతుగా కౌశిక్ రెడ్డి అసెంబ్లీకి ఆటోలో వచ్చిన సందర్భంగా ఆయన అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్లో బుర్ర కరుణాకర్ అనే ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకోవడం హృదయాన్ని కలిచివేసింది అన్నారు. తాను ఆటోలో వస్తున్నప్పుడు ఉచిత ప్రయాణం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్వయంగా డ్రైవర్లే తనతో చెప్పారని అన్నారు. కుటుంబ పోషణ కూడా చాలా ఇబ్బందిగా ఉందని తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఆటో దారులకు మద్దతుగా అసెంబ్లీకి వచ్చిన తర్వాత కూడా ఆటోని అసెంబ్లీకి అనుమతించలేదని, ఆటో వారిపై ప్రభుత్వానికి ఇంత చిన్నచూపు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఆటో డ్రైవర్లు కూడా ఓటు వేస్తేనే ఈ ప్రభుత్వం ఏర్పడింది అనే విషయాన్ని మర్చిపోవద్దని ఆయన అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 21 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యపై దృష్టి పెట్టాలని అన్నారు. ఆటో డ్రైవర్ ఎవరు అధైర్య పడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆటో డ్రైవర్ల సమస్యలపై కూడా తప్పక ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని అన్నారు.

ప్రభుత్వ భూముల్ని కాపాడండి..!

- నెక్నాంపూర్ గ్రామస్తుల డిమాండ్
- సెక్రటేరియట్ కాలనీకిచ్చిన భూములు వక్ఫ్‌బోర్డుకెట్లా ఇచ్చారని ప్రశ్న

రాజేంద్రనగర్ ఫిబ్రవరి 8(జనం సాక్షి) : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్ బఫర్ జోన్ పరిధిలోని ప్రభుత్వ భూములను కబ్జా కోరల నుంచి కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గురువారం అమ్మ నేక్నాపూర్ గ్రామంలో స్థానిక కౌన్సిలర్ పద్మారావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ధనరాజ్, తమోదన్, జయరాజ్ లు గ్రామస్తులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిక్నాంపూర్ గ్రామం సర్వే నెంబరు 31 మొత్తం విస్తీర్ణం 59.14 గుంటల స్థలంలో 2002లో సెక్రటేరియట్ కాలనీకి కేటాయించారని, 2003 లో గ్రామస్తులకు 60 గజాల పట్టాలు 432 పట్టాలు పంపిణీ చేశారు.2006 లో వక్ఫ్ బోర్డు కు ఇచ్చినట్లు రాసుకున్నారని సర్వే నంబర్ లో ని భూమి సెక్రటేరియట్ కాలనీకి కేటాయించినంక వీరికేట్ల కేటాయిస్తారని వారు ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు కు 13.26 ఎకరాల భూమి వీరికి ఎట్లా కేటాయిస్తారని 13.26 ఎకరాల కాకుండా 45 ఎకరాలు కబ్జా చేస్తూ ప్రహరీ నిర్మించారని దాని పక్కనే ఇది సంబంధించిందంటూ బోర్డులు పెట్టడం ఏంటని వారు ప్రశ్నిస్తూ సర్వేనెంబర్ 31 లోని భూమిని చూపిస్తూ సర్వే నెంబర్ 44 లోని భూమిని కబ్జా చేస్తున్నారని దీనిపై రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు , రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని వారు పాతిన బోర్డులను, ప్రహరీ నిర్మాణాలను మీడియాకు చూపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు ప్రతినిధులు మాట్లాడుతూ.. సర్వే నంబర్ 31లో 2006లో అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 13.26 ఎకరాల స్థలంలోనే ప్రహరీ నిర్మించామని వక్ఫ్ బోర్డు ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఎలాంటి కబ్జాలు చేయలేదని మాకు కేటాయించిన భూమిలోనే నకిలీ పత్రాలు సృష్టించి డబల్ టిబుల్ సృష్టించి పట్టాలుగా కొందరు నాయకులు అమ్ముకున్నారన్నారు. మేము ఎవరి భూమిలోకి జరగలేదని మాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రెహమాన్ ఖాన్, సయ్యద్ ఆలం మేహడవి, మ్యూజిక్, అక్తర్ ఖాన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే ఉదారత

- నవజాత శిశువుకు రూ.10 వేల ఆర్థికసాయం

ఖానాపూర్ రూరల్ 8 ఫిబ్రవరి (జనం సాక్షి): ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అంబేద్కర్ నగర్ కు చెందిన నవజాత శిశువు తల్లి మగ్గిడి విజయలక్ష్మి ఎమ్మెల్యే బొజ్జు ను కలిసి శిశువు ఆరోగ్య పరిస్థితి వివరించారు. చికిత్స కోసం డబ్బులు లేవని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు ప్రభుత్వ ఆరోగ్య పథకాలు అందేలా కృషి చేస్తామని అలాగే సొంతంగా ఆర్థిక సహాయం కూడా అందిస్తామన్నారు. అన్న మాట ప్రకారమే గురువారం రూ.పది వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తాను అసెంబ్లీ సమావేశాల కోసం హైదరాబాద్ వెళ్లిన ఎమ్మెల్యే బొజ్జు ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులతో డబ్బులు పంపించి ఆ యువతికి అందజేయలని తెలిపగా నాయకులు ఆమె ఇంటికి వెళ్లి శిశువును పరామర్శించి డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోనికేని దయనంద్,ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా,పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,అమనుల్లా ఖాన్,3వ వార్డు కౌన్సిలర్ జన్నారపు శంకర్,కంటం రవి,డీలర్ రాజేందర్,శేషాద్రి, రాజేశ్వర్,షేఖ్ జహీర్,శంకర్ నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105